ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 88 పేజీలు: 12 వెల: 6.50

కెనడా ఎన్నికల్లో లిబరల్స్‌కే విజయం 9లో

అయోధ్యలో 42 అడుగుల ఎత్తయిన ధ్వజస్తంభం


మంగళవారం బ్యాంకర్ల సమావేశంలో వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రులు, బ్యాంకుల ఉన్నతాధికారులు

## రూ. 6.60 లక్షల కోట్లతో
# రుణ ప్రణాళిక
### ప్రాజెక్టులకు బ్యాంకర్లు అండగా నిలవాలి
### ఎంఎస్ఎంఇలకు చేయూత: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు వచ్చే నాలుగేళ్లలో చేపడుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఓవైపు స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలన్నారు. 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలన్నారు. మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరు శాతం టార్గెట్లు అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినందించారు. సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు.

**ఆర్థిక మద్దతుకే ఎస్ఎల్‌బిసి సమావేశాలు**

ముఖ్యమంత్రిగా తాను ఎప్పుడున్నా తరచూ ఎస్ఎల్‌బిసి సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణమన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

**బ్యాంకుల సహకారంతోనే పురోగతి**

డిమాండ్‌కు తగ్గట్టుగా ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీపీ4 అమలు చేసి అసమానతలు తొలిగించేలా కృషి చేస్తున్నామని >>2



### ఉగ్రవాదులను, పెంచిపోషించేవారిని
# అణిచివేస్తాం
### ఊహకందని రీతిలో జవాబివాల్సిందే!
### భద్రతా కమిటీ సమావేశంలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించివేయాలన్నదే భారత్ సంకల్పమని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. భారత సాయుధ దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఉగ్రదాడిపై ప్రతిస్పందించే విషయంలో అనుసరించాల్సిన పద్ధతులు లక్ష్యాలు, సమయాన్ని నిర్ణయించే విషయంలో సైన్యానికి పూరినత స్వేచ్ఛ ఉందన్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకు >>2

## 'పోలవరం' పనుల్లో
# వేగం పెంచాలి
### మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** జూన్ 2025కి హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. 2026 జూన్‌కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా, చంద్రబాబు లక్ష్యాన్ని మనం అందుకోవాలి అని అన్నారు.. మంగళవారం అమరావతి సచివాలయంలో పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులపై ఆయా ప్రాజెక్టుల సిఇలు, ఎస్ఇలు, ఇఇలు మరియు ఏజెన్సీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్‌ను మంత్రి నిమ్మల నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవలే హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులను ప్రత్యక్షంగా పరిశీలించనప్పుడు పనులు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జరుగడంలేదని అన్నారు. సీజన్ మొదలయ్యే నాటికి హంద్రీనీవా ప్రధాన కాలువ మొదటి దశ పనులు పూర్తవ్వాలని అధికారులు, ఏజెన్సీలకు దిశా నిర్దేశం చేశారు. త్వరలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి, పనులపై సమీక్ష చేస్తారని అందుకు తగ్గట్టుగా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

పోలవరం ఎడమ కాలువ పనులైతే నత్తనడకన సాగుతున్నాయని, అనుకున్న సమయానికి పనులు పూర్తిచేసేలా, మెషినరీ, డంపర్లు, ఎక్స కవేటర్లు, బ్యాచింగ్ ప్లాంట్లు, రోలర్లు ఏర్పాటు చేసుకోవాలని ఏజెన్సీలను ఆదేశించారు. ఇచ్చిన గడువు లోగా పనులు పూర్తికాకపోతే ఏజెన్సీలు, సంబందిత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పోలవరం ప్రాజెక్టును మే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు, ప్యానల్ ఆఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ సందర్శించనుందని, ఈలోగా ఇసిఆర్ఎఫ్ డ్యాంకు సంబంధించిన డిజైన్స్ తీసుకోవాలని పోలవరం సిఇకు సూచించారు మంత్రి నిమ్మల. ముందుగా గ్యాప్1 లో ఇసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ పనులు పూర్తిచేసేలా డిజైన్స్ తీసుకోవాలని, వెంటనే గ్యాప్2 పనులు కూడా మొదలుపెట్టేలా నిపుణుల కమిటీ నుండి అనుమతులు పొందాలని సూచించారు. ప్రస్తుతం గ్యాప్2లో దయాఫ్రంవాల్ నిర్మాణ పనులు చురుకుగానే జరుగుతున్నాయని, ఇప్పటికి రెండు కట్టర్లు, రెండు గ్రాబర్ల సాయంతో 217 మీటర్లు నిర్మాణం పూర్తయిందని, మే మొదటివారంలో మూడో కట్టర్‌తో పనులు మొదలుపెడతామని ప్రాజెక్టుఅధికారులు మంత్రి కితెలిపారు. అదేవిధంగా వర్షాకాలం మొదలయ్యేలోపు ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాంపనులను మే చివరినాటికి పూర్తి చేయాలని అధికారులకు, >>2

# ఎబివికి హైకోర్టులో ఊరట

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరటలభించింది. వైఎస్సార్సీ హయాంలో భద్రతా పరికరాల కొనుగోలు టెండర్లలో అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలతో నమైదైన కేసులో హైకోర్టు తీర్పు వెల్లడించే వరకు విజయవాడ ఎసిబి కోర్టులో విచారణపై స్టే ఇచ్చింది. తనపై కేసును కొట్టివేయాలంటూ వెంకటేశ్వరరావు దాఖలు చేసిన క్వాష్ పిటీషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ సోమవారం ఈ ఉత్తర్వులిచ్చారు. నిఘా విభాగాధిపతిగా పనిచేసిన సమయంలో భద్రతా పరికరాల కొనుగోలు టెండర్ వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో 2021 మార్చిలో ఎసిబి తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు 2022లో హైకోర్టులో వ్యాజ్యం వేసిన విషయం తెలిసిందే. సోమవారం జరిగిన విచారణలో పిటీషనర్ తరపు సీనియర్ న్యాయవాది బి.ఆదినారాయణరావు వాదనలు వినిపించారు. భద్రతా పరికరాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించింది అప్పటి డిజిపి కొనుగోలు కమిటీ,సాంకేతిక కమిటీలను ఏర్పాటు చేసింది కూడ డిజిపియే.ఆయన >>2

# మే 6న ఎపి ఇసెట్
### - విసి సుదర్శన్‌రావు

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఏపి ఇ సెట్ 2025ను మే 6న నిర్వహించనున్నట్లు ఎపి ఇ సెట్ ఛైర్మన్, జెఎన్‌టియుఎ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఎ సమావేశ మందిరంలో మంగళవారం ఎపి ఇసెట్ నిర్వహణపై ఛైర్మన్ సుదర్శన్‌రావు, కన్వీనర్ దుర్గా ప్రసాద్, కో కన్వీనర్ బానుమూర్తి,రిజిస్ట్రార్ కృష్ణయ్య, విఆర్ఓ ఓం ప్రకాష్‌తో కలిసి విలేకర్ల >>2




## ఐపిఎస్ పిఎస్సార్‌కు
# మరో షాక్
### నిధుల దుర్వినియోగంపై కేసు



**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్సార్ ఆంజనేయులుకు మళ్లీ షాక్... పిఎస్సార్‌పై మరో కేసు నమోదు చేశారు పోలీసులు. ఇప్పటికే ముంబయినటి కాదంబరి జత్వాని కేసులో ఈ సీనియర్ ఐఎస్ అధికారి అరెస్ట్ అయిన విషయం విదితమే కాగా ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. అయితే, తాజాగా పిఎస్సార్‌పై మరోకేసు కూడ నమోదైంది. ఎపిపిఎస్సీ గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు,నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేశారు. ఎపిపిఎస్సీ ప్రధాన కార్యదర్శిగా పిఎస్సార్ ఆంజనేయులు పనిచేసిన సమయంలో ఈ అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగిందంటూ ఫిర్యాదులొచ్చాయి. దీంతో >>2



## లక్ష ఎకరాల్లో అరకు
# కాఫీ సాగు
### రూ. 1000 కోట్లతో గిరికోనల్లో రోడ్లు
### 1600 గిరిజన గ్రామాలకు రక్షిత మంచినీరు
### రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**సచివాలయం,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక ఇప్పటివరకు గిరిజన ప్రాంతాల్లో రూ.1300కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకు కాఫీని లక్ష ఎకరాల్లో సాగుచేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతోపాటు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి జరుగుతోందన్నారు. ఇప్పటికే పార్లమెంట్ భవనంలో రాష్ట్ర అసెంబ్లీ భవనంలోను అరకు కాఫీ ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విస్తృత ప్రచారం కావించడం జరిగిందన్నారు.గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలను పూర్తిగా నివారించేందుకు రూ.1000కోట్లతో మారుమూల ప్రాంతాలన్నింటికి మెరుగైన రహదార్లను అందుబాటులోనికి తేనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించడంతోపాటు రూ.156కోట్లతో పలు మౌలికసదుపాయాలను అందుబాటులోనికి తేనున్నట్లు చెప్పారు. గిరిజనప్రాంతాల సమగ్రాభివృద్ధికి దోహదపడే తాగు, సాగునీరు, రహదార్లు, విద్య, >>2


మంగళవారం మంగినపూడి బీచ్‌ను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## పర్యాటక కేంద్రంగా
# మంగినపూడి బీచ్
### -మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఘనమైన బందరు చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించే విధంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఎంతో గొప్పగా నిర్వహిస్తామని,రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగన పూడి బీచ్‌ను అన్ని విధాల అభివృద్ధి పరిచి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. మంగళవారం ఉదయం మంత్రి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మంగినపూడి బీచ్‌ను సందర్శించారు. వచ్చే మే >>2

30-4pg2exHMNWJQE.qxd:30-4pg2exHMNWJQE.qxd 01/01/01 5:39 AM Page 1





# భారత గగనతలంపై పాక్ విమానాలకు నో!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశంపై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇండియాపై పాక్ ఆంక్షలు విధించింది. ఈ క్రమంలో తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలను బ్యాన్ చేసింది. ఇక్రమంలో కేంద్రం కూడా ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. పాక్ ఎయిర్‌లైన్లకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు అని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించారు. ఒకవేళ భారత ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటే అది పాక్ ఎయిర్‌లైన్లపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పాకిస్తాన్ ఫ్లైట్స్ సింగపూర్, థాయ్‌లాండ్, మలేసియా తదితర దేశాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు ఇండియా బ్యాన్ చేస్తే... దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలు మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణ సమయంలో పెరగడంతో పాటు నిర్వహణ వ్యయం కూడా అధికమై మోపెడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాక్ విమానయాన సంస్థలకు ఇది మరింత భారంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, భారతవిమానాలపై తమ గగనతలంలో ప్రవేశించకుండా నిషేధం విధించిన పాక్ ఇప్పటికే భారీగా నష్టపోతున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వల్ల మనకంటే కూడా దాయాది దేశానికే ఎక్కువ ఆర్థిక నష్టమని నిపుణులు అంటున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800కి పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు కొనసాగించేవి. ఇందుకోసం ఓవర్‌ఫ్లైట్ ఫీజు కింద పాక్ రోజుకు 1లక్ష 20వేల డాలర్లు వసూలు చేసేది. ఇప్పుడు ఆ మొత్తాన్ని పాక్ నష్టపోవాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం వల్ల దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలు మళ్లించాలి. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతోపాటునిర్వహణ ఆదనవ్యయంకూడా అవుతుంది. ఇటీవలి ఉద్రిక్తతల్లో పాక్‌గగనతలాన్ని మూసివేసింది. భారత ఎయిర్‌లైన్స్ ప్రత్యామ్నాయ మార్గాల్లో విమాన సర్వీసులు నడుపుతున్నాయి. భారత్‌నుంచి పాక్‌గగనతలం మీదుగా వారానికి 800కిపైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలుసాగించేవి. ఇందుకోసం ఓవర్‌ఫ్లైట్ ఫీజుకింద పాక్ రోజుకు 1.20 లక్షలడాలర్లు వసూలుచేసింది. ఇపుడు పాకిస్తాన్ ఆ మొత్తం నష్టపోతున్నది. పుల్వామా ఉగ్రదాడి తర్వాత పరిణామాల్లోకూడా ఐదునెలలపాటు పాక్ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. అప్పట్లో ఆదేశం 10 కోట్ల డాలర్లుపైగా నష్టపోయింది.

# రుణ ప్రణాళిక

>> తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం**

విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమన్నారు.

**అన్నివర్గాలకు విరివిగా రుణాలు**

ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న సీఎం ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్లు తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

**టార్గెట్లకు మించి క్రెడిట్ ప్లాన్ అమలు**

2024–25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్‌ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి. గడచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యం కాగా, అంతకు మించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

**2025- 2026 క్రెడిట్ ప్లాన్ ఇలా**

2024- 25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు ఉండగా, 202526 ఆర్థిక సంవత్సరానికి 22 శాతం అధికంగా రూ.6,60,000 కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయ రంగం లక్ష్యం రూ.3.06,000 కోట్లు, ఎంఎస్ఎంఇ రూ.1,28,000 కోట్లు ఉంది. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ.4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,02,000 కోట్లు లక్ష్యం నిర్దేశించారు.

**ఎంఎస్ఎంఇలకు ప్రాధాన్యత**

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఎంఎస్ఎంఇ రంగాలకు ఈసారి భారీఎత్తున క్రెడిట్ ప్లాన్ అమలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం రూ.87,000 కోట్ల లక్ష్యానికి గాను... రూ.95,620 కోట్లు ఇచ్చాయి. ఇది లక్ష్యంలో 110 శాతం వృద్ధి. ఇందులో మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.49,552 కోట్లు, స్మాల్ ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు, ఇతర వాటికి రూ.298 కోట్లు అందించాయి.ఇక సమావేశంలో రాష్ట్రంలో వృద్ధి శాతం తగ్గడంపై అధికారులను ఆర్థిక మంత్రి ప్రశ్నించారు. మరోవైపు క్రెడిట్ ప్లాన్ అమలులో ప్రతీ ఏటా వృద్ధి రేటు పడిపోవడంపై బ్యాంకర్లను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. 2021-22 సంవత్సరం లక్ష్యంలో వృద్ధి 133 శాతం, 2022-23లో 163 శాతం, 2023-24లో 138 శాతం ఉండగా... 2024-25లో లక్ష్యంలో వృద్ధి 127 శాతమే ఉండటంపై వివరణ అడిగారు.



మంగళవారం రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పాకా వెంకటసత్యనారాయణ

# రాజ్యసభకు సత్యన్నారాయణ నామినేషన్

**విజయవాడ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ అభ్యర్థిగా కూటమికి చెందిన బిజెపి అభ్యర్థి వెంకట సత్యనారాయణ పాకా నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. మంగళవారం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి ఆయన తమ నామినేషన్ పత్రాన్ని అందజేశారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, శాసనసభ్యులు ధర్మరాజు, కామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు సందర్భంగా బిజెపి అభ్యర్థి వెంకట సత్యనారాయణ సిఎం చంద్రబాబును కలిసి తన కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి ఎంపీగా సత్యనారాయణ పార్లమెంటులో గట్టిగా మన వాణి విన్పించాలని సిఎం చంద్రబాబు ఆయనకు సూచించారు.కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రానికి నిధులు తీసుకుని రావాలన్నారు.

# పోషించేవారిని అణిచివేస్తాం

>> న్నాయి. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దుల్లో నెలకొన్ని పరిస్థితులపై ప్రధానిమోడీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటుచేసారు. సుమారు గంటన్నరపాటు సాగిన ఈ భేటీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవాల్, సిడిఎస్ అనిల్‌చౌహాన్, ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది,నేవి చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి, ఎయిర్‌చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్‌లుపాల్గొన్నారు. సమావేశంలో పాక్‌ను ప్రస్తావించిన మోడీ ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలోకి తొక్కేసానతమని స్పష్టంచేసినట్లు తెలుస్తోంది. వారికి ఊహకందని రీతిలో చర్యలు ఉండాలని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తం అవుతున్నవేళప్రధానిమోడీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోసారి భద్రతా రంగ కేబినెట్‌కమిటీ బుధవారం సమావేశం అవుతోంది. వారంరోజుల వ్యవధిలోనే రెండోసారి కేబినెట్ భేటీ అవుతోంది. తర్వాత మోడీ అధ్యక్షతన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీసమావేశం కానున్నది. వీటిలో సిసిఎస్‌లోని ఐదుగురుసభ్యులతోపాటు రవాణా, ఆరోగ్య, వ్యవసాయ రైల్వేమంత్రులు కూడా ఉన్నారు. కీలకభేటీలుజరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధానిమోడీ సమావేశం ఏర్పాటుచేయడం ఉత్కంఠకు దారితీస్తోంది. 2016లో ఊరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడిభారత సైన్యం మెరుపుదాడులుచేసింది. తర్వాత 2019లో సిఆర్‌పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలోజరిగిన దాడి అనంతరం భారత సైన్యం మెరుపుదాడులుచేసిన సంగతి తెలిసిందే.

**సరిహద్దు ఉద్రిక్తతలపై హోంశాఖ ఉన్నతస్థాయి సమావేశం**

పహల్గాం ఉగ్రవాది దాడి తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో భద్రతపై ఆందోళన పెరిగింది. రోజురోజుకూ ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌లు ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తున్నారు. అంతేకాకుండా కేంద్ర హోంమంత్రిత్వశాఖకూడా మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించారు. బీఎస్ఎఫ్, ఎన్ఎస్‌జీ, అసోం రైఫిల్స్ చీఫ్‌లు, ఎస్ఎస్‌బీ, సీఐఎస్ఎఫ్ సీనియర్ అధికారులు సైతం సమావేశానికి హాజరయ్యారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడి తర్వాత భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌదరి, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ చీఫ్ శ్రీనివాసన్, అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ వికాస్ లఖేరా, ఎస్ఎస్‌బీ అదనపు డైరెక్టర్ జనరల్ అనుపమ నీలేకర్ చంద్ర సమావేశంలో పాల్గొన్నారు. జమ్మూ కశ్మీర్ పోలీసులు దోడా జిల్లాలో 13 ప్రదేశాల్లో దాడులు నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొంటున్న వ్యక్తులపై చర్యలు చేపట్టారు. మరో వైపు శ్రీనగర్‌లో పోలీసులు అనేక ప్రదేశాల్లో ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ (వోబిజ్యూ), నిషేధిత ఉగ్రవాద సంస్థలో పని చేస్తున్న వారి ఇండ్లపై విస్తృత దాడులు నిర్వహించారు. శ్రీనగర్‌లో పోలీసులు ఇప్పటి వరకు 63 మంది వ్యక్తులకు సంబంధించిన ఇండ్లను సోదా చేసినట్లు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. చట్ట ప్రకారం జమ్మూ కశ్మీర్ పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఆయుధాలు, పత్రాలు, డిజిటల్ పరికరాలు మొదలైన వాటిని సేకరించి.. ఏదైనా ఉగ్రవాద కార్యకలాపాలను నిరోధించేందుకు ఆధారాలను సేకరించారు.ఈ నెల 22న మంగళవారం పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. పహల్గాంలోని బైసరన్ లోయలో ఆర్మీ యూనిఫాంలో వచ్చిన ఉగ్రవాదులు మొదట ఎవరి మతం ఏంటో తెలుసుకొని గుర్తింపు కార్డులను పరిశీలించారు. హిందువులను కాల్చి చంపారు. మొత్తం 26 మంది పర్యాటకులు చనిపోగా.. ఇందులో ఇద్దరు విదేశీయులు, మరో ఇద్దరు స్థానిక పౌరులు ఉన్నారు. ఈ దాడికి టీఆర్ఎఫ్ బాధ్యత వహించింది.

# ఎబివికి హైకోర్టులో ఊరట

>> కోరిక మేరకు...ఆయా కమిటీల్లో సీనియర్ అధికారుల పేర్లను మాత్రమే పిటీషనర్ సూచించారు. అధికార హోదాను అడ్డుపెట్టుకొని ఆ కమిటీల నిర్ణయాలను ప్రభావితం చేశారనడానికి ఎలాంటి ఆధారాలు లేవు. భద్రతా పరికరాల కొనుగోలుకు ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. అలాంటప్పుడు అనుచిత లబ్ధి పొందారన్న ప్రశ్నే ఉత్పన్నం కాదు.టెండర్ కార్యకలాపాల సేవలు అందించినందుకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎస్‌టీసీఐఎల్)కు ప్రభుత్వం చెల్లించిన రూ.10 లక్షలను సైతం ఆ సంస్థ వెనక్కి ఇచ్చింది. టెండర్ కోసం ఖర్చు చేసిన ప్రతి పైసాను రాబట్టారు. అంతిమంగా ఆ టెండర్‌ను అప్పటి డిజిపి రద్దు చేశారు.తెలుగు రాష్ట్రాల్లో అనుబంధ సంస్థల్లేవని చెప్పిందిభద్రతా పరికరాల కొనుగోలు టెండర్‌ను దక్కించుకున్న ఇజ్రాయిల్ సంస్థకు పిటీషనర్ కుమారునికి చెందిన ఆకాశం అడ్వాన్స్‌డ్ సిస్టం లిమిటెడ్ సంస్థ అనుబంధంగా పనిచేస్తోందన్న ఎసిబి ఆరోపణల్లో వాస్తవం లేదు. తెలంగాణ,ఏపీల్లో తమకు ఎలాంటి అనుబంధ సంస్థలు లేవని ఇజ్రాయెల్ కంపెనీ స్పష్టత ఇచ్చింది. అలాంటప్పుడు పిటీషనర్ కుమారుడి సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు యత్నించారనే ఆరోపణ సరికాదు. పిటీషనర్ చర్యల వల్ల ప్రభుత్వ ఆస్థికి నష్టం జరగలేదు అలాంటప్పుడు నేరపూర్వక దుష్ప్రవర్తన,ఏసిబీ చట్టం ప్రకారం నమోదు చేసిన సెక్షన్లు చెల్లవు.ఐపీసీ 120బి సెక్షన్ నమోదు చేసింది. ప్రస్తుత కేసు విషయంలో ఎవరితో కలిసి పిటీషనర్ నేరపూర్వక కుట్ర చేశారో ఏసీబీ వెల్లడించలేక పోయింది. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని ఎసిబి నమోదు చేసిన ఎఫ్ఐఆర్,తదనంతరం దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను కొట్టేయండి అని కోరారు.

# వంశీ బెయిల్‌పై ముగిసిన వాదనలు

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** గన్నవరం టిడిపి కార్యాలయంపై మూకదాడి వ్యవహారంలో మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీ,ఆయన అనుచరులు మరికొందరు దాఖలు చేసిన బెయిలు పిటీషన్లపై సోమవారం హైకోర్టులో వాదనలు ముగిసాయి. దీంతో పిటీషన్లపై వచ్చే నెల 2న నిర్ణయం వెల్లడిస్తామని న్యాయస్థానం ప్రకటించింది.

ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు సమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాసిక్యూషన్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నీలోత్పల్ వాదనలు వినిపించారు. కేసుకు సంబంధించి మే 2న ప్రాథమిక ఛార్జిషీటు దాఖలు చేస్తామన్నారు. ఛార్జిషీట్ దాఖలుకు 90 రోజుల గడువు ఉందన్నారు. వంశీ,ఇతర నిందితులు ఫిర్యాదుదారుడిని కిడ్నాప్ చేసి,బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఎస్.శ్రీరాం, న్యాయవాది సత్యశ్రీ వాదనలు వినిపించారు. వంశీని అరెస్ట్ చేసి ఇప్పటికే 60 రోజులు గడిచాయని, పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయలేదని చెప్పారు. బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

# మంగినపూడి బీచ్

>> నెలలో నిర్వహించనున్న బీచ్ ఉత్సవాల నేపథ్యంలో రేఖా చిత్రపటం పరిశీలించి అక్కడ చేపట్టవలసిన పనులు, ఏర్పాట్ల గురించి మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మన రాష్ట్రానికి 980 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఉందని, మంగినపూడి బీచ్ పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారంగా, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా హైదరాబాదుకు మంగినపూడి బీచ్ చాలా దగ్గరలో ఉందన్నారు.బీచ్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామన్నారు. ఇందుకోసం బీచ్‌లో 150 ఎకరాలను గుర్తించామని, మరో 200 నుంచి 300 ఎకరాలుకూడా గుర్తించే పనులు జరుగుతున్నాయని, అక్కడ కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ నిధులతో రిసార్టు, హోటళ్ల కోసం స్థలాలు కూడా కేటాయిస్తామన్నారు. తద్వారా 1000 నుంచి 1500 కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయన్నారు.

తమ ప్రభుత్వం 2018లో మంగినపూడి బీచ్ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించిందని, సాంస్క ృతిక కార్యక్రమాలు క్రీడలు ప్రదర్శనశాలలు బ్రహ్మాండంగా ఏర్పాటు చేశామన్నారు. బీచ్‌కు పూర్వవైభవం తీసుకొచ్చి ఈసారి ఉత్సవాలను అందరినీ ఆకట్టుకునే విధంగా మరింత ఘనంగా నిర్వహించి ప్రజలకు కొత్త అనుభూతిని కల్పిస్తామన్నారు.

ఈసారి ఉత్సవాలలో జాతీయ క్రీడలు కయాకింగ్, బీచ్ కబడి పోటీలు నిర్వహించేందుకు అనుమతి వచ్చిందన్నారు. ఈ వేసవికాలంలో వచ్చే మే నెల 15వ తేదీ నుండి3 రోజుల పాటు విద్యార్థులకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామన్నారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట మెప్మా పిడి సాయిబాబా, రహదారులు భవనాల డి ఈ సంగీత, తహసిల్దారు నాగభూషణం , మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీష్ చంద్రబో స్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

**మచిలీపట్టణం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి అభివృద్ధి చేస్తాం**

మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రినీ అన్ని విధాల అభివృద్ధి చేసి తీర ప్రాంతంలో ప్రముఖ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి( జి జి హెచ్)లో ఏర్పాటుచేసిన క్లినికల్ లెక్చరు గ్యాలరీని మంత్రివర్యులు, ఎపిఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి ఇంజనీరింగ్ విభాగపు ఉద్యోగి తలపురెడ్డి శ్రీనివాసరెడ్డి తన మనవరాలు పుట్టినరోజు సందర్భంగా రోగులకు బల్లలు, స్టేచర్ ట్రాలీలు, మెడిసిన్ ట్రాలీలు మంత్రివర్యులు చేతుల మీదుగా ఆసుపత్రికి అందజేశారు. అనంతరం ఆసుపత్రిలో అతను ఏర్పాటు చేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహం మంత్రి ఆవిష్కరించి, ఉద్యానవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రి సానిటరీ వర్కర్ రవితేజ దాతగా మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా బల్లలు ఆసుపత్రికి అందజేశారు. నైటింగేల్ విగ్రహం, రోగులకు బల్లలు ట్రాలీలు అందజేసిన దాత శ్రీనివాసులు రెడ్డిని ఈ సందర్భంగా మంత్రివర్యులు ఘనంగా సత్కరించారు. తదనంతరం మంత్రి మాట్లాడుతూ వైద్యం అంటేనే సేవ అని ఫ్లోరెన్స్ నైటింగేల్ తన జీవితాన్ని వైద్య సేవలకు అంకితం చేశారని, అనేక మందికి సేవలు చేసి స్ఫూర్తినిచ్చిన మానవతా మూర్తి అని కొనియాడారు. జిల్లా ఆసుపత్రికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని బ్రిటిష్ కాలం నుండి మంచి పేరు పొందిన ఆసుపత్రి అన్నారు. నర్సింగ్ కళాశాల కూడా ఇందులో ఉందని 200 మంది దాకా నర్సింగ్ విద్యార్థులు ఉన్నారని వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నర్సింగ్ కళాశాలకు నిధులు సమకూర్చి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. మొన్న ఆరోగ్య శాఖ కార్యదర్శితో మాట్లాడానని త్వరలో సమావేశం నిర్వహించి పురోగతి సాధిస్తామన్నారు. ఈ జిల్లా ఆస్పత్రి మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉందన్నారు. మరిన్ని నిధులు సమకూర్చి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచి తీర ప్రాంతంలో ప్రముఖ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దామన్నారు. ప్రస్తుతం క్యాజువాలిటీలో కొందరు డాక్టర్ల కొరత ఉందని ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు

ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఆశాలత, నర్సింగ్ సూపరింటెండెంట్ డా. ఆశా సజన, ఆర్ ఎం ఓ డాక్టర్ నిరంజన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రోజా రమణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, కార్పోరేటర్ అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, పలువురు నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేగం పెంచాలి

>> ఏజెన్సీ ప్రతినిధులుకు సూచించారు. ఇంక వెలిగొండ ప్రాజెక్ట్‌లో టన్నెల్2లో బెంచింగ్, లైనింగ్ పనులు ఏప్రియల్ నెలలో నిర్దేశించిన లక్ష్యానికి చేరుకోకపోవడం పై అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.

## వారం - వర్జ్యం

తేది : 30-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
శు.తదియ మ.2.17
రోహిణి సా.4.22
వర్జ్యం రా.9.31-10.59
దు.ఉ.11.40-మ.12.31
శుభసమయం:ఉ.9.05-9.55, సా.4.30-5.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం. వస్తు సేకరణ.

**వృషభం :** ఉద్యోగాలలో ఒడిదుడుకులు ఎదురైన అధిగమిస్తారు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఉద్యోగయత్నాలు నత్తనడకన సాగుతాయి. ప్రయాణాలు.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. సోదరుల కలయిక.

**సింహం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వస్తుసేకరణ.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు, హోదాలు పొందుతారు. వాహనసౌఖ్యం.

**తుల :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. వస్తువులు కొనుగోలు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సన్నిహితుల నుండి సాయం అందుకుంటారు.

**కుంభం:** కుటుంబంలో ఎదురైన సమస్యలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో మరింత అనుకూలత.

**మీనం :** అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు, వస్త్రా లాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మే 6న ఏపి ఇసెట్



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న విసి సుదర్శన్ రావు

>> సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి ఇసెట్-2025 కన్వీనర్ అయిన జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు విలేకర్లతో మాట్లాడుతూ.. ఏపి ఇసెట్‌కి 35,187 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి 11,029 మంది అత్యల్పంగా బయోటెక్నాలజీకి ఒక్కరు, దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. మే 6న రెండు సెషన్స్‌లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ఒక సెషన్‌కు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణకు 110 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 109 కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలతో పాటు 46 పట్టణాల్లోనూ హైదరాబాద్‌లో ఒక కేంద్రంలోనూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపుగా విద్యార్థులు కోరుకున్న కేంద్రాల్లోనే పరీక్ష కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఒకటిన్నర గంట ముందే అనుమతించడం జరుగుతుందని, నిర్దేశిత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాలలోకి అనుమతించే ప్రసక్తి లేదని అభ్యర్థులు ఈ విషయాన్ని స్పష్టంగా గమనించాలని ఆయన సూచించారు. ఎలక్ట్రికల్ ఉపకరణాలను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించే ప్రసక్తి లేదన్నారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్‌తోపాటు బ్లూ ఆర్ బ్లాక్ పెన్నులను, ఐడి కార్డులను తీసుకురావాలని సూచించారు. మే 1 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

# ఐపిఎస్ పిఎస్సార్‌కు మరో షాక్

>> పిఎస్సార్‌పై 409,420 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. ఇప్పటికే పిఎస్సార్‌పై సినీనటి జత్వానీ వేధింపుల కేసు, రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసు నమోదు అయిన విషయం విదితమే. తాజాగా మూడో కేసు ఎపిపిఎస్సీ అక్రమాలపై నమోదు చేశారు పోలీసులు,ఇలా వరుసగా సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్సార్ ఆంజనేయులు కేసులు ఎదుర్కోకావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ముగిసిన పిఎస్ఆర్ ఆంజనేయులు సిఐడి విచారణ**

ముంబయి నటి కాదంబరి జత్వానీ,ఆమె తల్లిదండ్రులను అక్రమంగా నిర్బంధించిన కేసులో అరెస్ట్ అయి రిమాండులో ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు సిఐడి విచారణ ముగిసింది. మంగళవారం సిఐడి అధికారులు మూడో రోజు కస్టడీకి తీసుకున్నారు. అంతకుముందు విజయవాడ జిజిహెచ్‌లో వైద్య పరీక్షలను నిర్వహించారు. సిఐడి ఎఎస్పీ ప్రసాద్ అధ్వర్యంలో ఆంజనేయులును విచారిస్తున్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంల వరకు సుమారు ఆరు గంటలపాటు సిఐడి అధికారులు ఆయనను ప్రశ్నించారు. 80కి పైగా ప్రశ్నలు అడిగారు.వాటిలో ఏ ఒక్కదానికి పిఎస్ఆర్ ఆంజనేయులు సూటిగా సమాధానం చెప్పలేదు. అన్నింటికీ దాటవేత ధోరణిలో తప్పించుకునే రీతిలో జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు వారి వద్ద నున్న ఆధారాలను చూపించి ప్రశ్నించడంతో వాటికి సంబంధం లేని విధంగా సమాధానాలిచ్చారు. సిఐడి అధికారులు మధ్యాహ్నం భోజనం పెట్టినా ఆయన తినలేదు. మీరిచ్చిన ఆహారం తినను.నాకు అవసరంలేదు అని చెప్పారు. విచారణ ముగియడంతో విజయవాడ కోర్టుకు ఆంజనుయులును అధికారులు తరలిస్తున్నారు. ఆంజనేయులును సిఐడి కోర్టులో హాజరుపర్చనున్నారు. కోర్టు ఆదేశాల అనంతరం ఆయన్ను విజయవాడ జిల్లా జైలుకు తరలించి అధికారులకు అప్పగించారు.

# లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు

>> వైద ్య, సౌకర్యాలపై అధికదృష్టి సారించడం జరిగిందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.గత ప్రభుత్వం సకాలంలో యుసిలను కేంద్రానికి పంపక పోవడంతో కేంద్రం నుండి నిధులు మంజూరు కాక ఆయా పనులన్నీ పెండింగ్‌లో ఉండేవని ఈ కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక కేంద్రంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవడం ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులను తెచ్చుకోగలుగుతున్నామన్నారు.ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అరకు, పాడేరులకు రూ.550 కోట్లతో కేం ద్ర నిధులను మంజూరు చేయించారని ఆయా నిధులతో ఆ నియోజకవర్గాల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి జరుగుతోందన్నారు.వివిధ రకాల గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే లక్ష్యంలో భాగంగా ఐటిడిఏల పరిధిలో ఒక్కొక్కటి రూ.కోటి వ్యయంతో సంచార గిరి బజారులను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.అదే విధంగా గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజల వైద్యసేవలకై ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక కంటైయినర్ ఆస్పత్రిని అందుబాటులోనికి తెస్తున్నట్లు చెప్పారు.65రకాల మందులతో కూడిన ఈ కంటైయినర్ ఆస్పత్రుల ద్వారా ఆస్పత్రులు అందుబాటులోని గిరిజన ప్రాంతాల్లో వీటి ద్వారా వైద్యసేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి స్పష్టంచేశారు.

**రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత : మంత్రి సంధ్యారాణి**

రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని గత 10నెలల్లో 1100అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.అదే విధంగా రాష్ట్రంలో 1100 అంగన్వాడీ కేంద్రాల్లో రూ.53కోట్లు విడుదల చేయడమైందని తెలిపారు.422 అంగనా ్వడి కార్యకర్తలు మరియు 1130అంగన్వాడీ ఆయాల పోస్టులు భర్తీ చేయడం జరిగిందన చెప్పారు.అంతేకాక గిరిజన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు గిరిజన గర్భిణీ వసతి గృహాలను కూడా అందుబాటులోనికి తెస్తున్నట్లు తెలిపారు.రూ.10.5కోట్ల వ్యయంతో 35బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఇప్పటికే మదర్ అండ్ చైల్డ్ ఆస్పత్రులను పున:ప్రారంభించడం జరిగిందన్నారు.వేధింపులకు గురయ్యే మహిళలకు పూర్తిగా అండగా నిలిచేందుకు జిల్లాకు ఒకటి వంతున 26వన్‌స్టాప్ సెంటర్లను అందుబాటులోనికి తెచ్చామని మంత్రి సంధ్యారాణి వివరించారు.

30-04Pg3exHMNWJQEPKV.qxd:30-04Pg3exHMNWJQEPKV.qxd 01/01/01 5:53 AM Page 1



# ప్రభుత్వ భూములా? ప్రైవేట్ ఎస్టేట్‌లా?

## ఆకేపాడులో వందల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా



**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ఒక పేదవాడు ఒక ఎకరా ప్రభుత్వ భూమి కావాలంటే నేతలు చుట్టూ తిరగాలి. ప్రభుత్వం అసైన్మెంట్ సమావేశం నిర్వహించినప్పుడు నేతలు ఎస్ అంటేనే అసైన్మెంట్లు భూమి కేటాయిస్తారు. ఆ భూమికి అధికారుల పట్టా ఇవ్వాలంటే గ్రామ సభలు పెట్టాలి. నిజమైన లబ్ధిదారుడా కాదా నిర్ధారించాలి. ముందు నేతకు నచ్చాలి.ఆ తర్వాతే అధికారులు పట్టాయిస్తారు. ఇదంతా ప్రభుత్వం పంపిణీ చేసే అసైన్మెంట్ ప్రక్రియ. అయితే ఈ చట్టం పేదలకు మాత్రమే. పెద్దలకు వర్తించదు. ముఖ్యంగా అధికారంలో ఉన్న నాయకులకు ఏమాత్రం పనిచేయదు. అధికారుల దృష్టిలో నేతలు రాజ్యాంగ ఇతర శక్తులు .వారి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వము ఉన్న ఆన్లైన్ చేస్తారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమించి కంచేవేసి సాగు చేసుకున్నా వారికి రక్షణ కల్పిస్తారు. ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకుపోరు. ఇంకా రెవిన్యూ చట్టంలోని లోసుగులను చెవిలో చెప్పి అక్రమాలను సక్రమంగా చేసుకునేందుకు మార్గాలు చెబుతారు. ఇవన్నీ అక్షర సత్యాలు. ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆకిపాడు సోదరులు కబ్జా చేశారని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఫిర్యాదు చేశారు. సీఎం ప్రజా దర్బార్ లో వందల ఎకరాల భూకబ్జాపై వివరాలను అందజేశారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ విచారణ ఆదేశించారు. ఆకేపాడు ప్రాంతంలో వందల ఎకరాల భూకబ్జాపై సీఎం విచారణకు ఫిర్యాదు చేసిన, కలెక్టర్కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఖివార్తఖి భూకబ్జాపై క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. రికార్డులను శోధించింది .రెవిన్యూ అధికారులు నేతల ఆదేశాలకు అనుగుణంగా ఆన్లైన్ చేశారు. ప్రభుత్వ భూములు ఆన్లైన్ చేయడంలో చేతివాటం ప్రదర్శించారు. డబుల్ ఎంట్రీలు నమోదు చేశారు. ఒక భూమిని రెండుసార్లు అడంగల్ లో చేర్చి నేతలకు జీ హుజూర్ అన్నారు. అసైన్మెంట్ చట్టం ప్రకారం ప్రభుత్వ భూములు ఒక కుటుంబంలో ఒకే వ్యక్తికే దక్కే అవకాశం ఉంది.అయితే ఒక కుటుంబంలోని ప్రతి కుటుంబ సభ్యునికి ఎకరాల కొద్దీ భూములు దక్కి ఉన్నాయి. రెవిన్యూ రికార్డుల్లో కుప్పలు తెప్పలుగా కుటుంబంలో 100 ఎకరాలు కూడా కనిపిస్తున్నాయి. కనీసం 100 ఎకరాలు ప్రభుత్వ భూములు డబుల్ ఎంట్రీ కనిపించడం వెనుక పెద్ద కుట్రనే అని తెలుస్తోంది. సహకార సంఘాల రుణాల కోసం ఈ విధంగా డబుల్ ఎంట్రీలు వేశారా లేక ఎందుకు అనే విషయం అంతుచిక్కడం లేదు.

రాజంపేట మండలంలోని ఆకేపాడు, మందపల్లి శ్రీరంగరాజపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో కనీసం 500 ఎకరాల భూములు ప్రత్యక్షం కబ్జా జరిగినట్లు తెలుస్తోంది. ఏకంగా ఖికొండలకే ఖిఆకేపాడు సోదరులు కంచె వేశారు. రాయచోటి రోడ్డు నుంచి ఆకేపాడుకు వెళ్లే దారిలో తమ్ముడు కుడివైపు ఆక్రమిస్తే అన్న ఎడమవైపు అటవీ స్థలాన్ని కొండలను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారు. అన్నమయ్య ప్రధాన కాలువ సమీపంలో రాజులయ్య కొండ చుట్టూ రాజంపేట నియోజకవర్గ ముఖ్యనేత కనీసం వంద ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించే కంచే వేశారు. సీఎంకు, అన్నమయ్య జిల్లా కలెక్టర్కు ఈ భూమి ఆక్రమణలపై గూగుల్ మ్యాప్ లతో సహా ఫోటోలను ఫిర్యాదుకు జత చేశారు. కొంతవరకు బినామీ పేర్లతో కూడా భూములు కాజేశారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే గుర్రాల కొండలో 50 ఎకరాల భూమి కబ్జా చేసి ముఖ్యనేతకు వరుసకు సోదరుడు ఎస్టేట్ కడుతున్నారు. అదేవిధంగా ఆయనే బోదా గుట్టలో అన్నమయ్య ప్రాజెక్టు ప్రధాన కాలువ, గాలేరు నగరి ప్రధాన కాలువ సమీపంలో 100 ఎకరాలు ప్రభుత్వ ఆక్రమించినట్లు సమాచారం. అంతేకాదు శ్రీరంగరాజపురం 30 ఎకరాలు ఈ అక్రమార్కుడే కబ్జా చేశాడు. ఇవ్వమని రెండు దశాబ్దాల క్రితం రాజంపేట మండలం ధనాసుపల్లె దళితవాడ పేదలకు కేటాయించారు. అయితే వారు అక్కడి నుంచి దీంతో ఆ భూమి ఆక్రమించి అరటి తోటలు , టేకు తోటలు సాగు చేస్తున్నాడు. సమీపంలోని అటవీ భూమి కూడా ఆక్రమించి ఉన్నట్లు సమాచారం. ఇక ముఖ్య నేత సోదరుడు గుర్రాల కొండ సమీపంలో 50 ఎకరాలు ఆక్రమించి ఫామ్ హౌస్ నిర్మించినట్లు తెలుస్తోంది. చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమించి నిమ్మ , చీనీ తోటలు సమీపంలోని కొండ కింది భాగం వరకు సాగు చేసి ఫెన్సింగ్ వేశారు. ఇకపోతే శ్రీరంగరాజు పురం, ఆకేపాడు చెరువులు 100 ఎకరాల పైబడి కబ్జా చేసి పంటలు సాగు చేస్తున్నా అటువైపు వెళ్లే అధికారులు లేరు. ముఖ్యమంత్రికి ఒంటిమిట్టకు వచ్చిన సందర్భం గా ప్రజా దర్బార్లో ఫిర్యాదు చేసినా విచారణకు రెవిన్యూ అధికారులు వెళ్లేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నా రంటే ఆ అక్రమా ర్కులను చూసి ఎంత భయపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

# పక్కా ప్రణాళికతో ప్రాథమిక విద్య అభివృద్ధికి చర్యలు

## - రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు




బదిలీల చట్టంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు

**చిత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధి చెందితేనే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ బలోపేతం అవుతుందని, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళిక రచించి అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం బదిలీల చట్టంపై జరిగిన అవగాహన సదస్సులో రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ప్రాథమిక పాఠశాల వ్యవస్థను ఫౌండేషన్ పాఠశాల, బేసిక్ ప్రాథమిక పాఠశాల, మోడల్ ప్రాథమిక పాఠశాలగా మార్పు చేసిందన్నారు. ఫౌండేషన్ పాఠశాలలో ఒక రకంగా, బేసిక్ ప్రాథమిక పాఠశాలలో వేరువేరుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకే కేటాయించడం పద్ధతికాదన్నారు. ఫౌండేషన్ పాఠశాలలో సైతం 1ః2గా సెకండరీ గ్రేడ్ టీచర్లను విభజించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో మిగులు ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియంను అమలు చేయడం ద్వారా సర్దుబాటు చేయాలని కోరారు. అలాగే అదనంగా ఉన్నత పాఠశాలలో డిసెండింగ్ ఆర్డర్‌లోనైనా సబ్జెక్టు టీచర్‌ని అలాట్ చేయాలన్నారు. అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో సంబంధం లేకుండా ఐదు మంది ఉపాధ్యాయులు, ఐదు తరగతి గదులు, ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బదిలీల చట్టం తీసుకురావడం యుటిఎఫ్ స్వాగతిస్తోందని, ఈ చట్టంతో బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా జరిగే అవకాశం వుంటుందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బదిలీలు, పదోన్నతులు, రేషనలైజేషన్ పారదర్శకంగా జరిగేలా యుటిఎఫ్ కృషి చేస్తోందని, ఏ ఒక్క ఉపాధ్యాయుడికి అన్యాయం జరుగకుండా పిల్లలకు నాణ్యమైన విద్య అందించే విధంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి రోజుకొక రకమైన కసరత్తును ప్రభుత్వం చేస్తోందని, దీని ఫలితంగా ఉపాధ్యాయుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నిర్దిష్ట ప్రతిపాదనను ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల ముందు ప్రభుత్వం పెట్టి దాని ఆమోదం అనంతరం అమలుకు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్‌నాయుడు, ఎన్.మణిగండన్‌లు, జిల్లా గౌరవ అధ్యక్షులు పి.సుధాకర్‌రెడ్డి, సహాధ్యక్షులు కె.రెడ్డప్పనాయుడు, ఎస్.రెహానా బేగం, కోశాధికారి ప్రసన్నకుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్పీ భాషా, పిఆర్ మునిరత్నం, జిల్లా కార్యదర్శులు సిపి ప్రకాష్, డి.ఏకాంబరం, బి.ఈశ్వర్ మహేంద్ర, కె.సరిత, పంటపల్లి సురేష్, ఎంపార్థసారధి, కె.గణేష్‌కుమార్, జిల్లా ఆడిట్ కన్వీనర్ పిసి బాబు, సభ్యులు వెంకటేష్, సాధనకుమార్, మోహన్‌రెడ్డి, కన్వీనర్లు వెంకటేశ్వరరెడ్డి, తుంబూరు బాలాజీ, కృష్ణమరాజు, నాయకులు సురేష్‌బాబు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్‌గా వైయస్సార్‌సిపి పని చేయాలి : మాజీ సిఎం వైఎస్ జగన్



వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో జగన్

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్‌గా వైయస్సార్‌సీపీ పని చేయాలని ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం వైయస్ జగన్ నిర్దేశించారు.మంగళవారం తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో జగన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలన్నారు.. క్షేత్రస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రజాసమస్యలపై ఉద్యమించేందుకు సిద్ధంగా ఉండేలా పార్టీని సమాయత్తం చేయాలని ఆయన ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమై, ప్రజల గోడు పట్టించుకోని నిర్లక్ష్యం తాండవిస్తోందని, దీనిపై ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని జగన్‌గారు గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారికి వైయస్ఆర్‌సీపీ అండగా ఉండాలనే కోణంలో పలు అంశాలు నిర్దేశించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ, కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయడంతో పాటు, పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గ సమన్వయకర్త నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు పూర్తి సమన్వయంతో పని చేయాలని కోరారు రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. బాధితులకు అన్యాయం జరుగుతున్న ప్రతిచోటా వైయస్ఆర్‌సీపీ ఉండాలని వైయస్ జగన్ సూచించారు. ప్రజలకు కూటమి పార్టీలు 143 వాగ్దానాలను ఇచ్చాయి. సూపర్ సిక్స్ కాస్తా గాలికి వదిలేశారు. గత వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు, ప్రజల జీవన ప్రమాణాల్లో తీసుకువచ్చిన మార్పులను మరోసారి గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు వాగ్దానాల అమలు అనేది ఎక్కడా లేదు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు జరుగుతోంది. సంక్షేమ పథకాలు పేదలకు చేరువ కావడం లేదు. విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పేదలు తమ పిల్లలను చదివించుకోలేక, బడికి పంపాల్సిన పిల్లలను కూలికి పంపుతున్నారు. ఇటువంటి స్థితిలో వైయస్సార్‌సీపీ వారికి అండగా నిలబడుతుంది. రైతులను పట్టించుకునే తీరికే కూటమి ప్రభుత్వానికి లేదు. మన ప్రభుత్వ హయాంలో రైతేరాజుగా ప్రాధాన్యత ఇచ్చాం. రైతుభరోసా ద్వారా రైతులకు అండగా నిలిచాం. విత్తనం నంచి విక్రయం వరకు ఆర్బీకేల ద్వారా ఆనాడు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఆదుకుంది.

# శ్రీశైలం డ్యాం భద్రతపై డ్యామ్ సేఫ్టీ బృందం పరిశీలన

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్29,ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాలకు త్రాగు,సాగునీటికి భహుళార్ధ సాధక ప్రాజెక్టుగా పేరుగాంచిన శ్రీశైలం జలాశయంను మంగళవారంనాడు నేషనల్ డ్యాం సేఫ్టి ఆధారిటి బృందం క్షేత్రస్థాయిలో పరిశిలించారు.వీరికి శ్రీశైలం డ్యాం చీఫ్ఇంజనీరు కబీర్‌బాషా ఘనస్వాగతం పలికారు.జలశయం స్థితిగతులపై ఎన్.డి.ఎస్.ఏ చైర్మన్ అనిల్ జైన్(న్యూఢిల్లి)డ్యాం వ్యూ పాయింటు వద్ద డ్యాం ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి,అధికారులతో సమావేశం అయి వివరాలను అడిగితెలుసుకున్నారు.2009 వ ఏడాదిలో జలాశయంకు సామర్థ్యంకు మించి అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిన సందర్భంగా డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లకు ముందు ఉన్న ప్లంజుపూల్ వద్ద 100 అడుగుల మేర గోయ్యి పడడంతో జలాశయాలకు సంబందించి 2014వ సంవత్సరంలో సి.డబ్ల్యుసి నిపుణులు,పలు బృందాలు సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది.అదే విధంగా 2019వ సంవత్సరంలో గోవా ఎన్ఓసి(నేషనల్ ఇనిస్టిట్ ఆఫ్ ఓషనోగ్రఫీ నిపుణుల బృందం ప్లంజుపూల్ లోతుపై ఆండర్ వాటర్ సర్వే కూడా నిర్వహించడం జరిగింది.ఈక్రమంలోనే ప్లంజుపూల్ దగ్గర ఏర్పడ గోయ్యి వల్ల డ్యాం భద్రతకు ఇబ్బందులు ఏర్పాడుతునా న్నయని నిపుణుల బృందాలు ప్రభుత్వాలకు నివేదికలు ఇవ్వడం కూడా జరిగింది.ఈ నేపథ్యాంలోనే నీటిపారుదలశాఖ అధికారులతో కలసి బృందం డ్యాం ముందుబాగాన ప్లంజుపూల్ వద్ద ఏర్పడిన గుంతను పరిశీలించారు.ప్రతి ఏడాది డ్యాం గేట్లను తేరిచి దిగువకు నీటిని వదులుతుండడంతో గోయ్యి మరింత పెరుగుతుంది.



డ్యాం స్థితిగతులను పరిశీలించిన ఎన్.డి.ఎస్.ఎ బృందం

## అమరావతిలో ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పూర్తి మంత్రి నారాయణ

**విజయవాడ ఏప్రిల్29 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను రేపటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు అని నారాయణ తెలిపారు.

## కానిస్టేబుల్ నుంచి ఐపిఎస్ వరకు ఉదయ్ ప్రయాణం స్ఫూర్తిదాయకం

### - సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

**విజయవాడ ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు. కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా ఉదయ్ ఎదిగారని లోకేశ్ కొనియాడారు. ఆయన ప్రయాణంలో ధైర్యసాహసాలు, త్యాగం, అవిశ్రాంత సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఉల్లపాలేనికి చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో 350వ ర్యాంక్ సాధించారు.



## కాణిపాకం సన్నిధిలో శ్రీలంక మాజీ ప్రధాని

**కాణిపాకం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: శ్రీలంక** దేశ మాజీ ప్రధాని మహీందా రాజపక్సే మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## నేటి నుండి రామానుజుల అవతార మహోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నేటి నుండి మేనెల 2వతేదీ వరకు భగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరగనున్నాయి. తిరుపతి అన్నమాచార్యకళామందిరంలో మూడురోజులపాటు సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8.30గంటల వరకు భగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సు ,సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేటి సాయంత్రం 5.30గంటలకు పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి మంగళశాసనాలతో రామానుజాచార్యుల అవతారోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాధన్ రామానుజాచార్ల వైభవంపై అనుగ్రహభాషణం చేస్తారు. భక్తిసంగీత కార్యక్రమాలు ఉంటాయి.

## మే 2నుండి మొగలిచెర్ల దత్తాత్రేయ ఆరాధన మహోత్సవాలు



**తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో కొలువైన దత్తాత్రేయస్వామి ఆరాధన మహోత్సవాలు మూడురోజులు వేడుకగా జరగనున్నాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు.ఈ ఆరాధన మహోత్సవాల్లో మేనెల 2వతేదీ శుక్రవారం సాయంత్రం గ్రామోత్సవం, 3వతేదీ శనివారం కలశోత్సవం, స్వామివారి అభిషేకాలు, 4న ఆదివారం దత్తదీక్షాపరులచే పండరీ భజనలు, దత్త ఆరాధన ఉంటుందన్నారు.ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాటుచేయబడుతుందని తెలిపారు. భక్తులు దత్తాత్రేయస్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆరాధన మహోత్సవాలకు సంబంధించి 9908973699,9182882632నంబర్‌లకు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

## అందరికీ శుభాలు కలగాలి - మాజీక్రికెటర్ శ్రీశాంత్



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు మాజీక్రికెటర్ శ్రీశాంత్ తెలిపారు. తిరుమలలో స్వామివారి దర్శనం బాగా జరిగిందని, ఆనందంగా ఉదన్నారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో వెంకన్న ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో అధునాతన క్లీనింగ్ యంత్రం




**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల ఆలయం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడమేగాక ఈగలు,దోమలు కూడా వాలకుండా టిటిడి జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే ఈ జర్మన్ టెక్నాలజీ యంత్రంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేలభాగంపై పనిచేస్తూ శుభ్రత పాటిస్తోంది. ఇందులో 150లీటర్ల సామర్థ్యం నీటిని నిల్వచేసుకుని ముందుగా నీటిని వెదజల్లి ఆ తరువాత చిన్నపాటి ఇసుకరేణువులు ఉన్నా, గులకరాళ్ళు వంటి ధుమ్ము ఉన్నా పూర్తిగా శుభ్రం చేస్తుంది. వేసవికాలంలో భక్తులకు పూర్తి ఆరోగ్యపరిరక్షణకు కూడా టిటిడి చర్యలు తీసుకుంది. ఈ అధునాతన యంత్రం విరాళంగా అందించారని, దీని పనితీరు బావుందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. మంగళవారం ఉదయం ఆలయం ముందు ప్రయోగాత్మకంగా పనితీరును పరిశీలించారు. ఇప్పటికే తిరుమలలో ధుమ్ము, మట్టి, చెత్త తొలగించే యంత్రాలు ఉన్నా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇదీ తయారైందని తెలిపారు.

## ఎస్వీగోశాలకు కూలర్ బహూకరణ



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని టిటిడి ఎస్వీగోశాలలో గోమాతలకు వేడినుండి ఉపశమనం కోసం కూలర్ విరాళంగా అందించాడు. టిటిడి బోర్డు సభ్యుడు రంగశ్రీ మంగళవారం మధ్యాహ్నం తిరుపతి జనసేననేత ,ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ తోకలసి జంబోకూలర్ అందజేశారు. ఇప్పటికే కిరన్‌రాయల్ రెండు కూలర్లు అందించారు. కూలర్లు వల్ల గోమాతలకు మరింత చల్లదనం చేకూరుతుంది.

## శ్రీవారి దర్శనంలో సినీనటి ఆషికరంగనాథన్



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వంభరచిత్రంలో నటిస్తున్నానని, ఈ చిత్రం ప్రేక్షకులకు నచ్చేలా షూటింగ్ జరుగుతోందని సినీనటి ఆషికరంగనాథన్ తెలిపారు. తిరుమలలో దేవుని అన్నప్రసాదాలు నాణ్యత, రుచిగా బావున్నాయన్నారు. సినీనటి ఆషిక మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దేవుని దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు బావున్నాయన్నారు.

# సిఐడీలో హోంగార్డు పోస్టుల భర్తీ

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర సిఐడీ విభాగంలో 28 హోంగార్డుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఆసక్తి కల్గిన అభ్యర్థులు మే 1 నుండి 15 లోగా ధరకఖాస్తు చేసుకోవాలని సిఐడి విభాగాధిపతి రవిశంకర్ అయ్యన్నార్ చెప్పారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,క్రైం ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట ,ఆంధ్రప్రదేశ్,ఏపీ పోలీసు హెడ్ క్వార్టర్స్,మంగళగిరి-522503 చిరునామాకు నేరుగా లేదా రిజిష్టర్ పోస్టులో ధరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. పూర్తి వివరాలకు 9440700860 నంబర్‌ను సంప్రదించాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతలు ఇలా ఉన్నాయి ఏపీకి చెందిన వారై ఉండాలి వయోపరిమితి: 18-50 ఏళ్ళ మధ్య(2025 మే 1 నాటికి) ఉండాలి ఎత్తు:పురుష/లు(160 సెం.మీ,మహిళలు150 సెం.మీ.(ఎస్టీ మహిళా అభ్యర్థులకు 5 సెం.మీల మినహాయింపు),కనీస విద్యార్హత ఇంటర్మీడియెట్.బిటెక్,ఎంసిఎ,బిసిఎ,బిఎస్సీ కంప్యూటర్స్ చదివిన వారికి ప్రాధాన్యం ఉంటుంది.ఎంపిక ప్రక్రియలో కంప్యూటర్ నైపుణ్యాలు,డ్రైవింగ్ లైసెన్సు కల్గి ఉండాలి.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
**'E' Procurement Notice No. E6-105802/2025, Dt.29-04-2025**

Construction Strom Water Drain in Iron Yard 43rd Division (Total 1 Work)-Est. Amount Rs.700.00 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**

Further details and any corrigendum can be seen @ **www.tender.apeprocurement.gov.in.**

**Sd/- For COMMISSIONER**

వార్త

ఆత్మ విశ్వాసం లేకపోవడమే
మన అపజయాలెన్నింటికో ప్రధాన కారణం.

-సి.బావే


# ప్రభుత్వ విద్యకు తగ్గుతున్న ఆదరణ!

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి, ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపార రూపం దాల్చింది. విద్యనేకాదు విద్యార్థుల తోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్మకానికి పెట్టే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరించిపోతున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యంగల అధికార గణం ఉన్నా పరిస్థితిరానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. గతంలో ప్రభుత్వరంగంలో పటిష్టంగానే బడులునడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, కొందరు అధికారుల స్వలాభాపేక్ష, అవినీతి, వీటన్నింటిమించి న రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు నానాటికీ దిగ జారిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనంకూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందని నమ్మకంతో ఆ వైపు మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేనివారు, మరో దారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యా వ్యాపారం విస్తరిస్తున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్న ఉదయిస్తున్నది. గత దశాబ్దం కాలంగా యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నది. తెలంగాణలోప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలలో గత పదేళ్లలో ముప్పైరెండు శాతం దాదాపు మూడోవంతు తగ్గిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 2014-15 విద్యాసంవత్సరంలో 24లక్షల 85వేల మంది పిల్లలు ప్రభుత్వబడుల్లో చదువుతుండగా ఈ విద్యాసంవత్సరం (2024-25)లో వారి సంఖ్య పదహారు లక్షల ఎనభైఆరువేలకు పడిపోయింది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాకరంగా చేపట్టినగురుకులాల్లో కూడా ఈ పదేళ్లల్లో విద్యార్థుల సంఖ్యను పరిశీలిస్తే తగ్గుముఖం పట్టినట్లే కన్పిస్తున్నది. ప్రధానంగా కరోనా రక్కసి విజృంభణ సమయంలో విద్యారంగంపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. చదువుకు స్వస్తి చెప్పిన విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉన్నారు.వారిని తిరిగి బడిబాట పట్టించడంలో పాలకులు విఫలమయ్యారనే చెప్పొచ్చు.అందుకు తల్లిదండ్రుల సహకారం కూడా లేకపోవడం కారణం. ఇక అన్ని రకాల ప్రభుత్వవిద్యాసంస్థల్లో పిల్లల సంఖ్య పరిగణనలోకి తీసుకున్నా ఈ పదేళ్లకాలంలోనాలుగులక్షల ముప్పై ఏడువేల మంది తగ్గారని విద్యాశాఖ గణాంకాలు వెల్లడి స్తున్నాయి. ఇక ప్రైవేట్‌పాఠశాలల్లో ఈ పదేళ్లకాలంలో ముప్పైఒక లక్ష పదిహేడువేల మందినుండి ప్రస్తుతం ముప్పైఆరులక్షల డెబ్బైమూడువేల మందికి పెరిగింది. ప్రతి యేడాది ప్రభుత్వ స్కూళ్లకంటే ప్రైవేట్ స్కూళ్లల్లో విద్యార్థుల సంఖ్య ఊహించని విధంగా పెరిగిపోతున్నది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? ఎందుకు ఈపరిస్థితి దాపురిస్తున్నది? కారకులెవరో? కారణాలు ఏమిటి? అని అటు అధికార వర్గాలకు కానీ,పాలకులకు కానీ తెలియందికాదు. దీనిపై చర్చోపచర్చలు కూడా జరుపుతున్నారు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు కారణాలవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రభుత్వాల బడిబాటఅంటూ పాఠశాలల్లో చేర్పించడం, ఎన్నో ప్రోత్సా హకాలుప్రకటించే ప్రయత్నాలు చేస్తున్నారు. మరోకపక్క మధ్యాహ్నభోజనం పథకం, ఉచిత పుస్తకాలు,అన్నీ సమకూరుస్తున్నా ప్రైవేట్ విద్యాసంస్థలు డిమాండ్ చేసే ఫీజులు చెల్లించి రకరకాలుగా డ్రస్సులు, బూట్ల పేరుతో వసూలుచేస్తున్నా అటువైపే మొగ్గుచూపుతున్నారు.ఇక విద్యాబోధన విషయంలో ప్రైవేట్‌రంగంలో కంటే ప్రభుత్వరంగంలో అర్హులైన,అనుభవం కలిగిన బోధనా సిబ్బందిఉంది. అయినా ఆబాట పట్టడం లేదు.అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తుంది.పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్ల వంటి వసతులు లేకపోవడంతో బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. స్వాతంత్ర్యంవచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికేకాదు మానవజాతి అభ్యున్నతికి విద్యపునాది అనేది నిర్వివాదాంశం.ఆరేళ్లనుంచి పద్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచితవిద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే ఆనాడే ప్రజలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్,ఎపెప్,సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లరూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు.కానీ లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు.ఇప్పటికైనా బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యాసంస్థలు ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు.విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీతధోరణలు చోటు చేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి.విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదంమోపాలి. అలాగే ప్రభుత్వరంగంలో విద్యాప్ర మాణాలు పెంచేందుకు అవసరమైన అన్నిచర్యలు చేపట్టాలి.

పనులను చేయడంలో రహస్యం ఒకటుంది. అదేమిటంటే ఆ పనుల్ని వాయిదా వేయడం కాదు. వెంటనే చేయడం.


ఆడమ్ స్మిత్

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్ వైల్డ్

# అవినీతిని పెకలిస్తేనే అభివృద్ధి!

*నిజానికి పరిపాలనా నిపుణుల అభిప్రాయం ప్రకారం బ్యూరోక్రసీలో అవినీతి పైనుండి క్రిందకు ప్రవహిస్తుంది. కాని పైస్థాయిలో భారీ అవినీతి ఆచూకీ కూడా కనపడడం లేదంటే ఆ స్థాయిలో అవినీతి జరగడం లేదా? జరిగినా అది అవినీతి నిరోధకశాఖవలకు చిక్కడంలేదా? అనే సందేహం సామాన్య ప్రజలను సైతం వేధిస్తోంది. ప్రజల సొమ్ముతో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ జీతభత్యాలు తీసుకుంటున్న అన్నిస్థాయిల ఉద్యోగులు వారి వారి ఉద్యోగ సంబంధిత మార్గదర్శకాలను త్రికరణ శుద్ధిగా నిర్వర్తిస్తూ అవినీతికీ, ఆర్థిక ప్రలోభాలకు పాల్పడడం ఓపాపంగా, చట్ట రీత్యా శిక్షార్హమైన నేరంగా భావిస్తూ నీతిగా, నిజాయితీతో తమతమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించినప్పుడే అవినీతి అంతం కాకున్నా కొంత మేరకైనా నియంత్రించబడుతుంది.*


డాక్టర్ నీలం సంపత్

ప్రపంచంలో ఎక్కడైనా కోరికల పుట్ట లాంటి మానవుల కోరికలను తీర్చేశక్తి నిస్సందేహంగా ఆర్థిక వనరులదే. ఐతే వాటి నిర్వహణ అవినీతి విష కౌగిలిలో చిక్కి మానవ జీవనం విధ్వంసానికి కారణమవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అవినీతి ఏదో ఒక దేశానికో, పాలనా విధానానికో పరిమితమైనది కాదు. రాచరిక,నియంతృత్వ పాలనలోనే కాదు ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ, చివరకు కమ్యూనిస్టు, సోషలిస్ట్ పాలనలోనూ దాని మనుగడ ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఉన్నతాధికారులతో సహా అనేకమంది ప్రపంచ చిత్ర పటంలో అవినీతికి పాల్పడి ఆయా దేశాల్లో ప్రజా జీవనాన్ని విధ్వంసానికి గురిచేసి జైలు పాలైన సంఘటనలు కోకొల్లలు.ఐనా అవినీతిని అరికట్టలేకపోతుండడం దురదృష్టకరమే. ఒక వ్యక్తి లేదా ఒక సమూహం వ్యక్తిగత లాభంకోసం అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా నగదు లేదా వస్తు లేదా ఇతర ఆస్తుల రూపంలో లబ్ధిని పొందడం. అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం నిజాయితీ లేని క్రిమినల్ నేరమేనని చెప్పక తప్పదు. ప్రపంచ స్థాయిలో అవినీతి స్థాయిని లెక్కించే కరప్షన్ పర్ సెప్షన్ ఇండెక్స్ 2024 ప్రకారం అవినీతి అతి తక్కువగా వున్న దేశాలలో డెన్మార్క్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, లుగ్జెమ్ బర్గ్, నార్వే, స్విట్జర్ లాండ్, స్వీడన్‌లు కొనసాగుతుండగా అత్యంత అవినీతికర దేశాల్లో దక్షిణ సూడాన్, సోమాలియా, వెనిజులాలున్నాయి. ఇక మన దేశం విషయానికి వచ్చినప్పుడు 180 దేశాల జాబితాలో మనదేశం 96వ స్థానంలోవుండడం బాధాకరం. మిలటరీ పాలనలోకొనసాగుతున్న పాకిస్థాన్ 91వ స్థానంతో మనకంటే మెరుగైన స్థితిలో వుండడం గమనార్హం. కమ్యూనిస్ట్ చైనా 43వ ర్యాంక్‌తో మరింత తక్కువ అవినీతికర దేశంగా కొనసాగుతోంది. మన దేశంలో వివిధరాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో అవినీతిని పరిశీలించినప్పుడు బీహార్, యు.పి, రాజస్థాన్, యం.పిల తర్వాత ఐదో స్థానం తెలంగాణ రాష్ట్రానిదే కావడం అత్యంత దురదృష్టకరంగా అభివర్ణించక తప్పదు. మరోవైపు కేరళ, గోవా, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు తక్కువ అవినీతికరమైనవిగా గుర్తించబడినవి. ప్రపంచంలో రెండవ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన భారత దేశంలో 1948లో జీప్‌స్కామ్, 1951లో సైకిల్ స్కామ్,1981 లో సిమెంట్ స్కామ్,బీహార్‌లో పశువుల దాణా స్కామ్, 1987 లో బోఫోర్స్ స్కామ్, 2012 లో యు.పి.లో జరిగిన యన్.ఆర్.హెచ్. యమ్ స్కామ్,ఆదర్శ హౌజింగ్ సొసైటీ స్కామ్, రఫేల్ యుద్ధ విమానాల స్కామ్, 2జి స్కామ్‌లే కాకుండ ఇంకా విచారణ దశలో వున్న అనేక స్కాములలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిన నేపథ్యంలో భవిష్యత్‌లో అలాంటి అవినీతి జరగకుండ నిరోధించడం కోసం సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సి.బి.ఐ లాంటి ప్రతిష్టాత్మక నేర విచారణ, పరిశోధనా సంస్థల ఏర్పాటుతో పాటు,ఐ.పి.సి, అవినీతి నిరోధక చట్టం, మనీ లాండరింగ్ చట్టం,లోక్‌పాల్ ఏర్పాటు, లోకాయుక్త చట్టం, బి.యన్.యస్ ,విజిల్ బ్లోయర్ ప్రొటెక్షన్ చట్టం లాంటి అనేక చట్టాలను జారీచేసినా అవినీతిని అరికట్టలేకపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. తొలిసారి అవినీతిని అసహ్యించుకున్న వారే దానిని ఒకసారి దాని రుచి మరిగిన తర్వాత ఆలింగనం చేసుకుంటారని చెప్పడానికి దేశంలో అవినీతి నిరోధక ఉద్యమాన్ని ముందుండి నడిపించిన సామాజిక కార్యకర్తలు కొంత మంది రాజకీయ నాయకులుగా మారి అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన వైనాన్ని ఉదాహరణగా చెప్పక తప్పదు.ఐతే రాబోయే కాలంలో ఆ ఆరోపణలు ఏ



మేరకు నిజమౌతాయో వేచి చూడకతప్పదు.గతంలో దక్షిణ భారతంలో ఓ ప్రాంతీయపార్టీని అధికారానికి దూరం చేసిన 2జి స్కామ్ అసలు స్కామేకాదని దర్యాప్తులో తేలిన వైనం బహిరంగ రహస్యమే.ఆచరణలో అధికశాతం అవినీతి ప్రభుత్వ పథకాలు,భారీ నీటి పారుదల ప్రాజెక్టులు, వేల లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో జరుగుతున్న నేపథ్యంలో అన్నిరకాల అవినీతులకు రాజకీయ అవినీతే మూలంగా భావించక తప్పదనేది పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. నిజానికి అవినీతికి కారణాలలో ముఖ్యమైనవి ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన విధానాలలో పారదర్శకత లోపించడం, ప్రజల భాగస్వామ్యం లేకపోవడం,ఆయా శాఖల అధికారులకు అకౌంటెబిలిటీ ఫిక్స్ చేయకపోవడం,చట్టాలను అమలు పరిచే సంస్థలైన రెవిన్యూ,విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక శాఖ, పోలీసుశాఖలు ఆశించిన స్థాయిలో అవినీతి నిరోధక చర్యలను తీసుకోలేకపోవడం,బ్యూరోక్రటిక్ రెడ్ టేపీజమ్, అన్నింటికీ మించి రాజకీయ జోక్యాలేనని చెప్పక తప్పదు. నిజానికి అన్ని బడాస్కాములు కేంద్రంలో,రాష్ట్రంలో అధికారపార్టీ నేతలూ,వారి కుటుంబ సభ్యులే కేంద్ర బిందువుగా కార్యనిర్వాహక వ్యవస్థ తోడ్పాటుతోనే జరిగినట్లు ఆయా అవినీతి కేసులను ఎంక్వైరీ చేసిన విచారణ సంస్థల నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి.గతేడాది రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ వెల్లడి చేసిన సమాచారం ప్రకారం రెవెన్యూశాఖ అగ్రభాగాన వుంది. రెవెన్యూశాఖలో భారీ అవినీతికి కారణం భూముల విలువ కోట్లకు పెరగడంతో పాటు,భూమి పై హక్కులను బదిలీ చేయడానికి సంబంధించిన విధానాలలో లోపాలేననే సత్యాన్నిజీర్ణించుకోకతప్పదు. ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న పట్టణీకరణ, చట్ట విరుద్ధమైన లేఔట్లు, లోపభూయిష్టమైన గృహ నిర్మాణ అనుమతులు అవినీతిని పెంచి పోషిస్తున్నాయేమోననే భావనతో పాటు హైదరాబాద్ మహానగరం చుట్టూ ఆవరించివున్న ఔటర్ రింగ్ రోడ్‌ను ఆనుకొని అఖిల భారత సర్వీసుల అధికారుల్లో కొంతమంది అధికార దుర్వినియోగంతో వందల ఎకరాల భూముల్ని ఆక్రమించుకొని ఫాంహౌస్‌లూ, విల్లాలు నిర్మించుకున్నారనే ఆరోపణల పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనికి కొనసాగింపు గా నిన్నటి రోజున ఓ ముప్పై మంది ఐ.ఏ.యస్ ఐ.పి.యస్ అధికారులు యాజమాన్యపు హక్కులను కలిగివున్న భూదాన్ భూములను నిషేధిత భూముల జాబితాలో చేర్చాల్సిందేననే రాష్ట్ర హైకోర్ట్‌ఉత్తర్వులు తాత్కాలికంగా సదరు అధికారుల ప్రతిష్టకు ఎంతో కొంత నష్టాన్ని కలిగించేవేనని చెప్పక తప్పదు. ఆ తర్వాత అవినీతి విలయతాండవం చేస్తున్నశాఖల్లో రవాణాశాఖ, పోలీసుశాఖలుపోటీ పడుతున్నాయని చెప్పడానికి సదరు శాఖలకు సంబంధించిన ఉద్యోగులు,అధికారులు అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కుకుంటున్న వైనాన్ని తెలియజేస్తున్న పత్రికా కథనాలే సాక్ష్యంగా భావించక తప్పదు. ఐతే అవినీతి కూపాలుగా మారిన ప్రతి ప్రభుత్వశాఖలో ఉద్యోగులపై ఏ.సి.బి ట్రాప్‌లతోపాటు ఆదాయాన్ని మించి ఆస్తులను కలిగివున్న కేసులను సైతం నమోదు చేస్తున్నవైనాన్ని గమనించినప్పుడుమెజారిటీ సందర్భాల్లో క్రింది స్థాయి ఉద్యోగులే బలి పశువులుగా మారుతున్న వైనాన్ని బట్టి పైస్థాయి అధికారులు ఏవో అదృశ్యశక్తుల ఆశీస్సులతోనే ఏ.సి.బి దాడులను తప్పించుకోగలుగుతున్నారంటూ బాధిత ఉద్యోగులు తమ ఉక్రోషాన్ని వెళ్ళగక్కుతున్నారు.వారి ఆవేదనలో ఎంతోకొంత నిజముందనే భావనను సపోర్ట్ చేసేవిధంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో జిల్లా ఆపైస్థాయి అధికారులపై ఏ అవినీతి కేసులు నమోదు కావడం లేదు.భారీ అవినీతి ఆరోపణలతో విచారణ కొనసాగుతున్న కాళేశ్వరంప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతలనునిర్వహించిన ఇసి అధికారి ఆదాయాన్ని మించినఆస్తులను కలిగివున్నాడనే ఆరోపణతో ఆయన ఆస్తులపై జరుగుతున్న దాడుల్లో పెద్ద మొత్తంలో అక్రమ ఆస్తులు వెల్లడౌతున్న వార్తా కథనాలు విస్తుగొలుపుతున్నాయి.నిజానికి పరిపాలనా నిపుణుల అభిప్రాయం ప్రకారం బ్యూరోక్రసీలో అవినీతి పైనుండి క్రిందకు ప్రవహిస్తుంది. కాని పైస్థాయిలో భారీఅవినీతి ఆచూకీకూడా కనపడడం లేదంటే ఆ స్థాయిలో అవినీతి జరగడం లేదా ? జరిగినా అది అవినీతి నిరోధకశాఖవలకు చిక్కడంలేదా?అనే సందేహం సామాన్య ప్రజలను సైతం వేధిస్తోంది. ప్రజల సొమ్ముతో వివిధ ప్రభుత్వశాఖలలో పనిచేస్తూ జీతభత్యాలు తీసుకుంటున్న అన్నిస్థాయిల ఉద్యోగులు వారి వారి ఉద్యోగ సంబంధిత మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా నిర్వర్తిస్తూ అవినీతికీ,ఆర్థిక ప్రలోభాలకు పాల్పడడం ఓపాపంగా,చట్ట రీత్యా శిక్షార్హమైన నేరంగా భావిస్తూ నీతిగా,నిజాయితీతో తమతమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించినప్పుడే అవినీతి అంతం కాకున్నా కొంత మేరకైనా నియంత్రించబడుతుంది. ●

# అట్టడుగు వర్గాల ఆయుష్మాన్ భవ

డా : బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం' ప్రవేశపెట్టడంతో పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సకాలంలో వైద్య ఆరోగ్య పరిరక్షణ చర్యలకు నడుం బిగించినట్లు అయింది. ఏప్రిల్ 2018లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం నేడులక్షల భారతీయ అట్టడుగువర్గాలకు ఆరోగ్యాన్ని అందుబాటు ఖర్చుతో అందించే వరంగా మారింది. ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్ తీసుకున్న ఏకైక పేదల పక్షపాత పథకంగా గత ఏడు ఏళ్లుగా కొనసాగుతున్నది. కేంద్ర రాష్ట్ర రాజకీయాలకు అతీతంగా సమ్మిళిత వైద్య ఆరోగ్య సంరక్షణ" ధ్యేయంగా కొనసాగుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం అన్నిరాష్ట్రాలకు విస్తరించవలసిన అవసరం ఉందని తెలుసుకోవాలి. అందరికీ అందుబాటులో వైద్య ఆరోగ్యం అనే నినాదంతో ప్రారంభమైన ఆయుష్మాన్ భారత్ పథకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, అట్టుడుకుతున్న వర్గాలకు ఆ పథకం ఆరోగ్య గొడుగు పట్టడం, ఆయుష్మాన్ కార్డులను కుటుంబాలకు అందజేయడం లాంటి లక్ష్యాలను అమలు చేయడానికి ప్రతి ఏటా 30 ఏప్రిల్ రోజున ఆయుష్మాన్ భారత్ దినోత్సవం" పాటించడంతో పాటు రెండు వారాల పాటు ఆయుష్మాన్ ఆనవాయితీగా మారింది. 2025 ఆయుష్మాన్ భారత్ దినోత్సవ ఇతివృత్తంగాఅందరికీ ఆరోగ్య సురక్ష అట్టడుగు వర్గాల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం" అనే అంశాన్ని తీసుకుని ముందుకు సాగుతున్నారు. ఆయుష్మాన్‌భారత్




పథకం పరిధిలోకి అందరినీ చేర్చడానికి విస్తృతమైన ప్రయత్నాలు లేదా ప్రచారాలు నిర్వహించడం జరుగుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువనఉన్న అభాగ్యులను ఈ పథకంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలుతీసుకుంటూ,ప్రజలకు పథకానికి మధ్య దూరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తో, ఆరోగ్యం ఓ కనీస మానవ హక్కుఅని, అదివిలాసం (లగ్జరీ) కాదని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించడం,పేద కుటుంబాలకు ఆయుష్మాన్ కార్డులు జారీచేయడం, వైద్యఖర్చులను భారీగా తగ్గించడం, గ్రామీణ వైద్యసిబ్బందిని ప్రోత్సహించడం, పేదల నమ్మకాన్ని గెలుచుకోవడం, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించడం, కొనసాగడం సంతోష దాయకం. భారత అట్టడుగు వర్గాల్లో 55కోట్ల లబ్ధిదారులను ఈపథకం కిందకు తీసుకొచ్చి వారి వైద్యఖర్చులను భారీగా తగ్గించడం జరుగుతోంది. దేశవ్యాప్తంగా 5లక్షల కుటుంబాలు,40కోట్ల ఆయుష్మాన్ కార్డులు అందజేసి 31,846 ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కీళ్ల మార్పిడి, బైపాస్ సర్జరీ లాంటి వైద్య చికిత్సలు కూడా ఈ పథకం కిందకు చేర్చబడ్డాయి. ఆయుష్మాన్ భారత్ దివస్‌లో భాగంగా గ్రామీణ స్థాయి వరకు వైద్య శిబిరాలు, ఆరోగ్య విద్య సెమినార్లు, పౌర సమాజానికి చేరువలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్య భారత మే సంపన్న భారతం అనే నినాదాన్ని నిజం చేయడానికి దోహదపడుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య ఆసరా కావాలని కోరుకుందాం, రేపటి వైద్య ఆరోగ్య సంరక్షణకు నేడే ఆయుష్మాన్ కార్డులు తీసుకుందాం. ●

# ప్రజావాక్కు



## ఏటీఎం సరే! రైళ్లలో బోగీలు పెంచండి

గత పది సంవత్సరాలలో రైల్వే శాఖ ఎన్నో మార్పులు చేసుకుంటూ అన్నివ్యవస్థల వలే పెరుగుతున్న ఆధునికతను తమ శాఖలో అమలు పరచుకుంటూనే వస్తుంది. ఇటీవల రైలులో ఏటీఎం సేవలను రైల్వేశాఖ ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకురావడం చాలా హర్షించదగ్గ విషయం. అయ్యితే రైళ్లలో ఎక్కువగా ప్రయాణించే పేద వాళ్ల కోసం రైల్వే శాఖ ఆలోచించడం లేదు. ప్రతీ ట్రైన్‌కి ఏసీ, స్లీపర్‌క్లాస్ బోగీలను పెంచుతున్నారే కానీ మధ్య తరగతివారు,పేదలు ఎక్కువగా ప్రయాణించేసెకండ్ క్లాస్ జనరల్ బోగీలను తగ్గిస్తున్నారు. ముందు రైల్వేశాఖ వీటిని పెంచడంపై దృష్టిపెట్టండి. అలాగే సీనియర్ సిటిజన్స్ టికెట్స్ రాయితీకూడా వెంటనే పునరుద్ధరించాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సమాన హక్కులు కల్పించాలి

మావోయిస్టులు ఏమంటున్నారోవిందాం ఎందుకంటే వాళ్ల పౌర సమాజంతో విస్తృతసంబంధాలను ఏర్పచుకుంటున్నారు కదా. గిరిజనుల కోసమే రాజ్యాంగంలో చేర్చిన షెడ్యూల్ 5లో రాజ్యంగం గిరిజనులు కోసం ఏమి హామీ పడిందోప్రభుత్వాలు మరొకసారి అవలోకనంచేస్తే బాగుంటుందేమో.మరి అలా రాజ్యాంగాన్ని రాజ్యాంగ సూత్రాలను మరొకసారి అవలోకనం చేస్తే బాగుంటుందేమో. ప్రత్యేక తెలంగాణఉద్యమం సమయంలో మావోయిస్టులు తెలంగాణకు మద్దతు ఇస్తూ చర్చలు హైద్రాబాద్ లోను వరంగల్ లోను, విశాఖపట్టణంలోను, చర్చలు జరగాలి అని కోరుకున్నారు. అందులో వరంగల్‌లో జరగబోయే చర్చలలో ప్రత్యేక తెలంగాణ అంశం ప్రధానంగా ఉండాలి

-భారత అవినాష్, జనగామ

## ధర్మం తప్పుతున్న మానవ సంబంధాలు

మానవ సంబంధాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. సంసార బంధాలు కూడా ధర్మం తప్పుతున్నాయి. భార్యా భర్తలు వివాహేతర కారణాల వల్ల ఒకరి నోకరిని అనేక పద్ధతుల ద్వారా హతమార్చడం, అలాగే ఆస్తి తగాదాలతో కొడుకులు, తండ్రులు, తల్లులు కూడా హత్యలకు పాల్పడడం, వావివరుసలకు విలువ ఇవ్వకుండా మాన భంగాలకు మరగడం, ఇటువంటి వార్తలు నిత్యం దర్శనమిస్తున్నాయి. వారికి చావే శరణ్యమవుతోంది.

-కె.రామయ్య, నల్గొండ

## పాక్‌ను ఒంటరి చేయాలి

పెహల్గాంలో విహార యాత్రికులను ఉగ్రవాదాలు ఊచకోత జరిగిన వెంటనే ఈమారణకాండకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోడీ ప్రజలకు హామీ యివ్వడం జరిగింది.ఉగ్రవాదులవల్ల భర్తలనుకోల్పోయిన వారికి న్యాయం జరగడం అనేది కల్ల.న్యాయ మంటే భర్తలు పనరుజ్జీవులు కావాలి, సావిత్రికి సత్యవంతుడులాగా.ఉగ్రవాదులను మట్టుబెడితే వీరికి న్యాయం జరగడమేమిటి?ప్రతికార చర్యలు ఆ వేడి మీదే తీసుకోవాలి. ఆలస్యమయితే పరిస్థితులు అనుకున్నట్టుగా అనుకూలించవు. సింధునదీ జలాలను ఆపితే భారత్‌లో రక్తం ప్రవహింప చేస్తామని మన శతృవులు హెచ్చరికలు చేస్తున్నారు. భారత్ మీద 130యుద్ధ శకటాలను పాకిస్థాన్ గురిపెట్టి ఉంచిందనివార్తలోచ్చాయి.పాక్‌ను ఒంటరిచేసేప్రయత్నం చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మానవత్వానికి మాయని మచ్చ

ఇటీవల జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం అనంతనాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలోని బైసరన్ పచ్చిక మైదానంలో జరిగిన ఉగ్రదాడి భారతదేశాన్ని కలవరపెట్టింది.ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే ఉగ్రవాద సంస్థ, పాకిస్తాన్‌కు అనుబంధంగా పనిచేస్తూ, ఈదాడికి బాధ్యత వహించింది. ఈ దాడిలో కనీసం 28 మంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారు. 2019లో జరిగిన పుల్వామా దాడి తర్వాత ఈప్రాంతంలో జరిగిన అత్యంత ప్రాణాంతకమైన దాడిగా ఇది భావించబడుతోంది. ఈదాడిలో హిందూ పర్యాటకులనే లక్ష్యంగాచేసుకోవడం,మతపరమైన ద్వేషాన్ని ప్రతిబింబిస్తుంది. పహల్గామ్, 'మినీ స్విట్జర్లాండ్'గా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం, సహజ సౌందర్యంతో పర్యాటకులను ఆకర్షిస్తుంది.

-తోట యోగేందర్, నల్లగొండ జిల్లా

## రైతు సేవలో వ్యవసాయ మార్కెట్ యార్డు!

ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవ్యవసాయ మార్కెట్ యార్డులకు పాలకవర్గాల నియామకాలు చేపట్టి మార్కెట్ యార్డులకు పునరుత్తేజంకలిగిస్తున్నారు.రాష్ట్రజనాభాలో 70శాతం ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం.రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధరలు రాక, తూకాల్లో మోసాలు,దళారులకు అయినకాడికి అమ్ముకునే దుస్థితి నెలకొంది. ఇప్పుడు ఈ నియామకాలు కేవలం అలంకారప్రాయమైన రాజకీయ పదవులుగా భావించక, రైతులకు సేవచేయడానికి వచ్చినఒక సదవకాశంగా నూతనంగా నియమితులైనవారు చిత్తశుద్ధితోఅంకితభావంతో పని చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థిక సృజనాత్మకతకు వెలుగుబాట

డి జె మోహన రావు

ఒకప్పుడు ఆర్థిక వ్యవస్థ సేవల, సాంకేతిక రంగాల చట్రంలో తిరిగేది. కానీ ఇప్పుడు కాలం మారింది. 21వ శతాబ్దంలో మానవ మేధస్సు, కల్పనాశక్తి, ప్రతిభతో నడిచే సృజనాత్మక ఆర్థికవ్యవస్థ శక్తిమంతమైన ఉనికిని చాటుతోంది. ఇది కేవలం డబ్బు సంపాదించే మార్గం కాదు. ఆలోచనల ద్వారా విలువను పెంచే నూతన దృక్పథం. సృజనాత్మకత, తెలివితేటలే ఇక్కడ ప్రధాన పెట్టుబడులు. ఈవ్యవస్థ ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుంది.లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తుంది. ప్రపంచవేదికపై దేశ ప్రతిష్టను పెంచుతుంది. అపార సాంస్కృతిక సంపద, భిన్నత్వం, యువత కలిగిన భారతదేశానికి ఇది గొప్ప అవకాశం. సృజనాత్మకత కేవలం కళకాదు, ఆర్థికశక్తి. వ్యక్తిగత సృజనాత్మకత, నైపుణ్యాలు, ప్రతిభ ఆధారంగా ఎదిగే వివిధ పరిశ్రమల కలయిక ఇది. మేధో సంపత్తిని ఉపయోగించి ఆర్థిక విలువను సృష్టిస్తుంది. 2001లో జాన్ హాకిన్స్ రచించిన 'ది క్రియేటివ్ ఎకానమీ' ఈ భావనకు ప్రాచుర్యం కల్పించింది. పరిశోధన, అభివృద్ధి, సాంస్కృతిక వస్తువులు, సేవలు, కళలు దీని పునాది. మన హస్తకళలు, పెయింటింగ్‌లు, శిల్పాలు, మ్యూజియంలు, చారిత్రక ప్రదేశాలు, సంగీతం, నృత్యం, నాటకాలు, మీడియా ప్రచురణలు మన ఆలోచనలను లోకానికి చాటుతాయి. చలనచిత్రాలు, యానిమేషన్, డిజిటల్ కంటెంట్ నేటి తరం ప్రపంచం. ఆర్కిటెక్చర్, డిజైన్, ఫ్యాషన్, ప్రకటనలు, మార్కెట్ రిసెర్చ్, కంప్యూటర్ గేమ్స్, సాఫ్ట్‌వేర్ డిజైన్ వంటి రంగాలు సృజనాత్మకతకు పట్టం కడతాయి. డిజిటల్ విప్లవం, ఇంటర్నెట్ విస్తరణతో ఈ ఉత్పత్తులు,సేవలు ప్రపంచవ్యాప్తంగా వేగంగా చేరుతున్నాయి. యుఎన్సిటిఎడి 2024 నివేదిక ప్రకారం 2022లో సృజనాత్మక సేవల ప్రపంచ వాణిజ్యం 1.4 ట్రిలియన్ డాలర్లకు చేరింది (2017 నుండి 29శాతం వృద్ధి). సృజనాత్మక వస్తువుల ఎగుమతులు 19శాతం పెరిగి 713 బిలియన్ డాలర్లకు చేరాయి. మొత్తంగా, ఈ ఆర్థికవ్యవస్థ సంవత్సరానికి 2 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తోంది, 50మిలియన్ల ఉద్యోగాలకు మద్దతునిస్తోంది. సాఫ్ట్‌వేర్ సేవలు, పరిశోధనాభివృద్ధి, ప్రకటనలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. డిజిటలైజేషన్ ఈ రంగానికి ఊతమిచ్చింది. అభివృద్ధి చెందిన,చెందుతున్న దేశాలు అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాయి. ఈ ధోరణి రాబోయే సంవత్సరాల్లో మరింత బలపడుతుందని అంచనా వేస్తున్నారు. అపార సాంస్కృతిక వారసత్వం, విభిన్న కళారూపాలు, నైపుణ్యం కలిగిన హస్తకళాకారులు, అతిపెద్ద యువ జనాభా



మన బలం. మన సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం దీని విలువ 30 బిలియన్ డాలరు. జిడి పికి 2.5శాతం తోడ్పడుతుంది. 8శాతం శ్రామిక శక్తికి ఉపాధినిస్తుంది. ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ వంటి రంగాలు వేగంగా ఎదుగుతున్నాయి. గౌహతి, కొచ్చి వంటి నగరాలు సృజనాత్మక కేంద్రాలుగా మారుతున్నాయి. ఇది పట్టణాలు, గ్రామాల్లోని కళాకారులకు ఉపాధినిస్తుంది,యువతకు, మహిళలకు అవకాశాలు కల్పిస్తుంది. పర్యాటకాన్నిప్రోత్సహిస్తుంది. మన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఉంది. ఎగుమతులు పెంచవచ్చు. మన చలనచిత్రపరిశ్రమ, సంగీత రంగం, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి అనేక రంగాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి.అయితే, ఈ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. అసంఘటిత రంగం, సరైన ప్రోత్సాహం లేకపోవడం, జాతీయ విధానం కొరవడటం, పెట్టుబడి లభ్యత తక్కువగా ఉండటం, బలహీనమైన మేధోసంపత్తి హక్కుల పరిరక్షణ, డిజిటల్ నైపుణ్యాల కొరత, సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం ప్రధాన సమస్యలు. సమగ్ర గణాంకాల కొరత విధానాల రూపకల్పనకు ఆటంకం కలిగిస్తోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి మరింతలోతైన దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. చిన్నతరహా కళాకారులకు, హస్తకళాకారులకు సరైన శిక్షణ, ఆర్థికసహాయం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి. మేధో సంపత్తి హక్కుల పరిరక్షణకు కఠినమైన చట్టాలు రూపొందించాలి. వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటును పెంచాలి. డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించాలి. ఈసవాళ్లను అధి గమించడానికి సమగ్ర జాతీయ విధానం రూపొందించాలి. ప్రత్యేక నిధులు కేటాయించాలి. పెట్టుబడులను ఆకర్షించాలి. కఠినమైన చట్టాల ద్వారా పైరసీని అరికట్టాలి. సృజనకారులకు వారి హక్కులపై అవగాహనకల్పించాలి. సృజనాత్మక కేంద్రాలు ఏర్పాటు చేయాలి.డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలి. ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ మార్కెట్ ప్లేస్‌లను ప్రోత్సహించాలి, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుసంధానం చేయాలి. సమగ్రడేటా సేకరణవ్యవస్థ ఏర్పాటుచేయడం చాలాముఖ్యం. పరిశోధన అభివృద్ధికి ప్రోత్సాహకాలు అందించాలి. విద్యా వ్యవస్థలో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వ,ప్రైవేట్‌రంగాల మధ్య బలమైన భాగ స్వామ్యం ఏర్పడాలి.భవిష్యత్తులో సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ మరింత కీలకంకానుంది.డిజిటలైజేషన్, కృత్రిమమేధస్సు వంటిసాంకేతికతలు సృజనాత్మక ప్రక్రియలనుమారుస్తాయి.భారత దేశం తన సాంస్కృతిక శక్తిని,యువత ప్రతిభను ఉపయో గించి ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు. ఇది సామాజిక సమ్మిళితత్వానికి,ప్రాంతీయాభివృద్ధికి తోడ్పడుతుంది. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈరంగం కీలకపాత్ర పోషిస్తుంది. సరైన విధానాలు, ప్రోత్సాహంతో భారతదేశం సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో ప్రపంచనాయకత్వంవహించే అవకాశం ఉంది. ●

## మత్స్యకారుల సంక్షేమమే టిడిపి ధ్యేయం.

**- మత్స్యకార భరోసా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్.**

**కొత్తపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**





మత్స్యకారుల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం చేయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం సాయంత్రం పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చేపల వేట నిషేధ కాలంలో నిషేధబృతి కార్యక్రమానికి దామచర్ల జనార్ధన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మత్స్యకారులు తమ యొక్క సమస్యలను జాగ్రత్తగా ఆయన దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ప్రభు ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో గతంలో బియ్యం ఇచ్చే వాళ్ళని తర్వాత 4000, 10000, 20 వేలు కు అంచె లంచెలు గా పెంచిన ఘనత టిడిపి దే నని అన్నారు. మత్స్యకారులందరూ టిడిపి పార్టీకి అనుకూలంగా ఉంటారని అందుకని మత్స్యకార గ్రామాలంటే నా కిష్టమని ఆయన తెలియజేశారు. మత్స్యకార గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వలలు బోట్లు ఇంజన్ డీజిల్ తదితర వంటివి సబ్సిడీపై ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20059 కోట్ల ఖర్చుతో 179 వేల కుటుంబాలకు అందించిన ఘనత టిడిపి అన్నారు. కొత్తపట్నం లో1469 కుటుంబాలకు మత్స్కర భరోసా ఇచ్చామని అందులో 49 మందికి మాత్రమే అనేక లోపల వల్ల అందలేదని తెలియజేశారు. పల్లెపాలెంలో రెండు కోట్లతో సీసీ రోడ్లు ఆర్వో ప్లాంట్ డ్రైనేజీ సమస్య పరిష్కారం చేస్తావని అలాగే ఓవర్ హెడ్ ట్యాంక్, ఒంగోలు నుండి కొత్తపట్నం బీచ్ వరకు డబల్ రోడ్డు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. పల్లెపాలెం లో హై స్కూల్ నిర్మాణానికి కృషి జరుగుతుందని తెలిపారు. ఇంటి పట్టాల విషయంపై తప్పకుండా పట్టాలు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉన్న యువత కు ఉద్యోగులు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జె డి సి హెచ్ శ్రీనివాసరావు, ఎఫ్డిఓ సుభాని, పార్టీ మండల అధ్యక్షులు ద్వారపాకుల శ్రీను, ప్రభు ప్రకాష్, నాయుడు శ్రీనివాసరావు, పిన్ని దేవప్రసాద్ , ఉప సర్పంచ్ నాయుడు వెంకటేశ్వర్లు, మూడు గ్రామాల కాపులు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తానీ పౌరులకు వీసాలు రదు : కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



పాకిస్తానీ పౌరులకు భారత ప్రభుత్వం జారీ చేసిన అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 2025 ఏప్రిల్ 27 నుంచి రద్దు కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఒక ప్రకటనలో తెలిపారు. పాకిస్తానీ పౌరులకు భారత ప్రభుత్వం జారీ చేసిన వీసాలపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మెడికల్ వీసాలు, లాంగ్ టర్మ్ వీసాలు, దౌత్య, అధికారిక వీసాలు వినహా అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 27 ఏప్రిల్ 2025 నుంచి రద్దు కావడం జరిగిందని, ఈ సందర్భంగా భారత ప్రభుత్వం పాకిస్తానీ పౌరులకు వీసా సేలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. పాకిస్తానీ పౌరులకు జారీ చేయబడిన మెడికల్ వీసా 29 ఏప్రిల్ 2025 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయన్నారు. పాకిస్తానీ పౌరులకు జారీ చేయబడిన దీర్ఘకాలిక వీసాలు, దౌత్య, అధికారిక వీసాలకు వర్తించదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు.

## మున్సిపల్ కమిషనర్ రామకృష్ణకు ఘన సత్కారం

**చీమకుర్తి,ప్రభాతవార్త**





చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణని లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. మంగళవారం కమిషనర్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ జోహార్, బద్రి నారాయణ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడుకొండలు, పోకర్నాలక్ష్మీనారాయణ, షేక్ ఖాదర్ భాషా, ఆలపాటి. నరసింహారావు, ముత్యాల ప్రసాద్, శివారెడ్డి, మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు, మిగతా లైన్స్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మున్సిపాలిటీకి కంప్యూటర్ బహుకరించారు.

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఏపిఇజెయు నిరసనప్రదర్శన

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఏపిఇజెయు మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నగరంలోని ఎంసీఏ భవన్ వద్ద నుంచి చర్చి సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి అమర వీరులకు నివాళులర్పించారు.. ఉగ్రవాదులు నశించాలి, భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదలు చేశారు. ఈ సందర్భంగా ఏపిఇజెయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, యంసిఏ అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అమరులైన జవాన్ల ఆత్మ శాంతి కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు ఉరితీయాలని, పాకిస్తాన్‌కి వెళ్లే సింధు జలాలను బందు చేయాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆత్మశాంతి కలగాలని, అలాగే గాయపడిన భారతీయులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్, ఉపాధ్యక్షులు శైలజ, ఉమాయన్ భాష, యసిఏ సెక్రటరీ రాజశేఖర్, జాయింట్ సెక్రెటరీ ప్రతాప్ రెడ్డి, కోరుకొండ సుబ్బారావు, యసిఏ గౌరవ అధ్యక్షులు ఇత్తేకర్ భాష, అశోక్, తిరుమలశెట్టి శ్రీను, రాయపాటి జగదీష్, చిక్కాల కిరణ్, కిషోర్, శివ, రాజు,బెల్లం అనిల్ బాబు, రవితేజ,ఆచారి, శేషు, రాఘవ, మారుతీ, కళాంజలి సుబ్బారావు, భైరపునేని శ్రీనివాసరావు, అన్వర్ భాష, పసుపులేటి సాయి, కాళేష వల్లి, కిషోర్, మారుతి, శివ, ఎం.వి శ్రీనివాసులు, బాబు, పలువురు జర్నలిస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య కోసం ప్రైవేటు పాఠశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**- మండల విద్యాశాఖ అధికారి వెంకారెడ్డి**

**సంతనూతలపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



విద్యా హక్కు చట్టం అనుసరించి ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న బలహీన వర్గాల పిల్లలకు అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఉచితంగా 1వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సంతనూతలపాడు మండల విద్యాశాఖ అధికారి డి.వెంకారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేదరికం చదువుకు ఆటకం కాకూడదన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని అనుసరించి ఇందుకోసం కనీసం 25 శాతం సీట్లుబలహీన వర్గాల పిల్లల కోసం కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న పాఠశాలలో 1వ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అంధులు, హెచ్ఐవీ బాధితులు, ఆర్థికంగా వెనుకబడిన బీసీ, ఎస్టీ, ఎస్సీ, ఓసీ, మైనార్టీ వర్గాలు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వారైతే రూ.1,20,000 వార్షిక ఆదాయం మించకూడదని, పట్టణ ప్రాంతంలో రూ.1,44,000లు కలిగి ఉండాలని తెలిపారు. సీబీఎస్ఈ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలంటే 2 ఏప్రిల్ 2019 నుండి 31 మార్చి 2020 మధ్య జన్మించి ఉండాలని, ఐదు సంవత్సరాలు నిండి ఉండాలని సూచించారు. స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న పాఠశాలలో దరఖాస్తు కోసం 2 ఏప్రిల్ 2019 నుంచి 31 మే 2020 మధ్య జన్మించి ఐదు సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. తల్లిదండ్రులు తగిన ఆధారాలను సీఎస్ఈఏపీజీవోవీఇన్ వెబ్ సైట్ ద్వారా సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవ ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. మే 2 నుంచి మే 19 మధ్య ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## మంత్రి గొట్టిపాటిని కలిసిన ఉపాధ్యాయ సంఘనేతలు

**ఒంగోలు,ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా 1998 ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని కలసి ఉపాధ్యాయ సమస్యలును తెలియచేయటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మే 8వ తేదీన జరిగే కేబినెట్ సమావేశం సందర్భంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని చెప్పారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు, కొండా వెంకట శివప్రసాద్, సర్వేశ్వరరావు, ప్రభాకర్, రమణారెడ్డి పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాల కల్పనతో ఫ్లోరిడ్ సమస్యకు పరిష్కారం

**- రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్**

**ఒంగోలు, ప్రభాతవార్త**




జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఫ్లోరిడ్ సమస్యకు చరమగీతం పడితేనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రలో ప్రకాశం జిల్లా భాగస్వామ్యం కాగలదని రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ తాగు నీరు, ఫ్లోరైడ్ సమస్య, యర్రగొండపాలెం ఏస్పిరేషన్ బ్లాక్‌లో కేంద్ర పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో సమీక్షించడం జరిగింద న్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు అమలుపైన ప్రకా శం జిల్లాలో డిసెంబర్ 2024న నా మొదటి జిల్లా సమీక్ష అధికారి కంగా నిర్వహించి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 22 జిల్లాలు పూర్తి చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో ఒక వైపు తాగునీరు, సాగునీరు ఇబ్బందులుంటే, పశ్చిమ ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపారు. జిల్లాలో 729 పంచాయతీలలోని 1769 గ్రామాల్లో 1009 గ్రామాలు ఫ్లోరైడ్ సమస్యతో ఉన్నాయని, ప్రస్తుతం ఫ్లోరైడ్ సమస్యను ఎదుర్కోవడానికి మొత్తం 27 గ్రామాల్లో సురక్షిత తాగునీటి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. కనిగిరి పరిధిలో అతి ఎక్కువగా 339, దర్శి పరిధిలో 120, మార్కాపురం పరిధిలో 113 గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉంది. నీటిలో పీపీఎం 1.5 లోపు ఉండాలి, కనిగిరి పట్టణంలో అత్యధికంగా 1.98 నుండి 3.19 ఉందని, కొండపి పరిధిలోని మర్రిపూడి మండలం పరిధిలోని నర్సాపురం, కొత్తూరులో 8,9గా, కనిగిరిలోని రేగుమానిపల్లిలో 7గా ఉండగా, యర్రగొండపాలెంలో 52, కొండపిలో ఎస్ఎన్‌పాడు 25, ఒంగోలులో 1 గ్రామాలలో ఫ్లోరైడ్ సమస్య ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ4 విధానం ద్వారా డయాలసిస్ సెంటర్‌ను, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు ద్వారా జిల్లాలో కిడ్నీ బాధితులను ఆదుకోవడానికి సీఎస్ఆర్ నిధులను రాబట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రోజు మన జిల్లాకు తాగునీరు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలలో సహాయం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానసిక పుత్రిక పీ4 స్ఫూర్తితో కొన్ని ప్రఖ్యాత కేంద్ర ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార, సేవా సంస్థలను తీసుకురావడం జరిగింది. జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఫ్లోరైడ్ సమస్యకు చరమగీతం పడితేనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రలో ప్రకాశం జిల్లా భాగస్వామ్యం కాగలదు. 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతాలకు అదనపు గ్రాంట్ ఇవ్వాల్సిన అవసరం తెలియజేశామన్నారు. కనిగిరి నియోజకవర్గంలో 1.70 నుండి 6.40 మధ్య పీపీఎంతో ఫ్లోరైడ్ సమస్య వల్ల అత్యధిక కిడ్నీ వ్యాధులు వస్తున్నాయి. కనిగిరి నియోజకవర్గంలో, కొండపిలోని మర్రిపూడి మండలంలో పూర్తి స్థాయిలో సురక్షిత తాగునీరు అందించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కనిగిరిలో ఒక డయాలసిస్ సెంటర్‌లో నెలకు 120 మందికి సేవలు అందిస్తున్నారు. ఇంకా ఎన్ని అవసరమో ప్రణాళిక సిద్ధం చేయమని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒంగోలు నగరానికి 4 ఎంఎల్డి, మార్కాపురం 3.43, చీమకుర్తి 0.34 ఎంఎల్డి తాగునీరు కొరతను అధిగమించే ప్రణాళి కలు అధికారులు సిద్ధం చేశారు. 2025-26 వేసవిలో తాగునీటి ఎద్దడి ఎదుర్కోవడానికి తక్షణ అవసరాల కోసం ఒంగోలు పట్టణానికి 4.4 కోట్లు, జిల్లాలోని మిగతా మున్సిపాలిటీలకు కలిపి 13.92 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. యర్రగొండపాలెంను నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏస్పిరేషన్ బ్లాక్‌గా గుర్తించి 6 ముఖ్యమైన సూచీలలో ప్రగతికి మార్గ నిర్దేశం చేసిందని, యర్రగొండపాలెంలో ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలలో గర్భిణీ స్త్రీల రక్షణ కోసం రిజిస్ట్రేషన్ 91 శాతం జనా భాలో మధుమేహం, బీపీ పరీక్షలు 81 శాతం గర్భిణీ మహిళల కోసం పోషక బలవర్ధక ఆహారం 100 శాతం వ్యవసాయ సాయిల్ హెల్త్ శాంపిల్ సేకరణ అనంతరం కార్డుల జారీ 45 శాతం, సామాజిక అభివృద్ధిలో భాగంగా స్వయం సేవ బృందాలకు రివా ల్వింగ్ ఫండ్ 60 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని అధికా రులు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు ద్వారా ఏస్పి రేషన్ బ్లాక్ పనితీరును నీతి అయోగ్ పర్యవేక్షిస్తుందన్నారు. రాష్ట్రంలో 51 మండలాలకు కరువు మండలాలుగా గుర్తించి నోటిఫికేషన్ ఇవ్వగా, అందులో 37 మండలాల్లో తీవ్ర కరువు ఏర్పడితే అందులో ప్రకాశం జిల్లాలో 11 ఉన్నాయి. రాష్ట్రంలో మిగిలిన 14 కరువు ఛాయలున్న మండలాలో ప్రకాశం జిల్లాలో 6 ఉన్నాయి. జిల్లాలో పుల్లలచెరువు, దొనకొండ, కురిచేడు, మర్రిపూడి, కంభం, తర్లుపాడు, పెద్దారవీడు, సంతనూతలపాడు, ఒంగోలు, వెలిగండ్ల, బేస్తవారిపేటలలో అతి తీవ్ర కరువు ఉంది. జిల్లాలో కొనకనమిట్ల, మార్కాపురం, చీమకుర్తి, సీఎస్‌పురం, పామూరు, రాచర్ల మండలాల్లో కరువు ఛాయలు ఉన్నాయి. భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా భూగర్భ జలాలు చాలా లోతులో తక్కువగా ఉన్నాయి. పశ్చిమ ప్రకాశంలో భూగర్భ జలాల పైన తాగు, సాగునీరు ఆధారపడి ఉన్నందున 12 మండలాల్లో 93 గ్రామాల్లో భూగర్భ జలాలు భాగా అడుగంటి పోయాయి. దోర్నాల వద్ద 63.50 మీటర్ల క్రింద భూగర్భ జలాలు ఉన్నాయి. తాగునీరు కోసం భూగర్భ జలాల పైన ఆధారపడటం సురక్షితం కాదు. జలజీ వన్ మిషన్ ద్వారా దీర్ఘకాలిక వనరుల లభ్యత ఆధారంగా ప్రతి గృహానికి సురక్షిత తాగునీరు కుళాయి ద్వారా సరఫరా చేయడానికి వెలిగొండ పూర్తి చేయాల్సిన అవసరంను గుర్తించడం జరిగింది. వెలిగొండ పూర్తితో పశ్చిమ ప్రకాశం జిల్లా కరువుతో పాటు ఫ్లోరైడ్ సమస్య, కిడ్నీ వ్యాధులు భాదితుల సమస్యను పరిష్కరించడానికి అవకాశం కలుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో మే 2వ తేదీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధాని నరేంద్ర మోడీ అమరావతిలో 1 లక్ష కోట్ల రూపాయల రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజలు భారీగా తరలి వచ్చి స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. మన జిల్లాకు తాగునీరు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలలో సహాయం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానసిక పుత్రిక పీ 4 స్ఫూర్తితో కొన్ని ప్రఖ్యాత కేంద్ర ప్రభుత్వ,ప్రైవేటు వ్యాపార, సేవా సంస్థలను తీసుకు రావడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఫ్లోరైడ్ సమస్యకు చరమగీతం పడితేనే వికసిత భారత్, స్వర్ణాంధ్రలో ప్రకాశం జిల్లా భాగస్వామ్యం కాగలదు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వెంకటేశ్వరరావు సమావేశంలో వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్..రేషన్‌షాపులను తనిఖీ చేసిన జేసి ఆర్.గోపాలకృష్ణ





**యర్రగొండపాలెం,ఏప్రిల్29,ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాకృష్ణ రైస్‌మిల్,రేషన్‌షాపులపై అకస్మికంగా తనిఖీ నిర్వాహించారు.య ర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డులో ఉన్న శ్రీలక్ష్మి వాసవి రైస్‌మిల్,పెద్దమసీదు వద్ద ఉన్న 6వ నంబర్ రేషన్ షాపులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటిలతో ఆయన తీనిఖీలు నిర్వాహించారు.రైస్ మిల్‌లో అమ్మకానికి సిద్దంగా ఉన్న బియ్యం బస్తాలను,రైస్‌ను ఆయన పరిశీలించారు.రైస్ మిల్ యజమాని వబ్బిశెట్టి శ్రీనివాసరావును పిలిచి వడ్లు ఎక్కడి నుంచి తీసుకొని వచ్చి బియ్యం మరపడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు.అక్కడే ఉన్న రైస్‌ను ఆయన పరిశీలించారు.అక్కడ నుండి పెద్దమసీదు వద్ద ఉన్న 6వ నంబర్ రేషన్ షాపును జేసీ తనిఖీ చేశారు.రేషన్ షాపులో సరుకు సక్రమంగా ఉండటంతో కార్డుదారులకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాయని ఆయన సూచించారు.కార్డుదారుల నుండి సమస్యలు వస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.జాయింట్ కల్టెర్ వెంట యర్రగొండపాలెం ఇన్‌చార్జి తహశీల్దార్ చంద్రశేఖర్,ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాధాకృష్ణ రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## 22 లక్షల భారీ వార్షిక వేతనంతో పేస్ విద్యార్థినికి ఉద్యోగం

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఫైనల్ ఇయర్ చదువుతున్న పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్యశ్రీ బెంగళూరుకు చెందిన ప్రముఖ ఈ కామర్స్ సంస్థ మీషో కంపెనీలో సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీరుగా 22 లక్షల భారీ వార్షిక వేతనంతో ఎంపిక అవటం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో అద్దంకి గ్రామానికి చెందిన ఈ పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్యశ్రీ 22 లక్షల భారీ వార్షిక వేతనంతో మా కళాశాల నుండి ఎంపిక అవ్వటం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు అలాగే ఇంత భారీ వార్షిక వేతనంతో కంపెనీలో సెలెక్ట్ అవటానికి కళాశాల ఇస్తున నాణ్యమైన ట్రైనింగ్ మరియు ఇతర నైపుణ్య అభివృద్ధి కోర్సులు వలన ఇది సాధ్యపడిందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ ఇంత భారీ వార్షిక వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మా కళాశాల ఎల్లప్పుడు ముందంజులో ఉంటుందని తెలియజేశారు. అలాగే కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అక్కేష్ మాట్లాడుతూ ఇంత భారీ వార్షిక వేతనంతో ఎన్ఐటి ఐఐటి విద్యార్థులకు డీటుగా మా కళాశాల విద్యార్థిని సెలెక్ట్ అవటం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్యశ్రీ తల్లిదండ్రులు మాట్లాడుతూ మా అమ్మాయి పేస్ కళాశాలలో చదవబట్టి ఉద్యోగం తెచ్చుకుందని అలాగే ఈ ఉద్యోగానికి కావలసిన నాణ్యమైన చదువును మరియు ట్రైనింగ్ ని అందించినందుకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్‌కి, అధ్యాపకులకి మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ డిపార్ట్మెంట్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మిషన్ డైరెక్టర్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సి వి సుబ్బారావు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్ గిరిబాబు, అధ్యాపకులు పాల్గొని పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్యశ్రీను అభినందించారు. చివరిగా ఎంపికైన విద్యార్థిని మాట్లాడుతూ మా కళాశాల వారు మొదటి సంవత్సరం నుంచి ఇస్తున్న ఈ నాణ్యమైన ట్రైనింగ్ వలన నేను ఈ ఉద్యోగాన్ని సాధించడం జరిగిందని అలాగే నాకు ఈ ఉద్యోగ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బాగాధిపతి విభాగధిపతి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కే రూప అక్కేష్‌కి, ట్రైనింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసుకుంది

## తెల్లకార్డు లెక్క తేల్చండి..!

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఏపీలో ఒక అంచనా ప్రకారం 1.50కోట్ల కుటుం బాలు తెల్లకార్డు దారులుగా ఉన్నారని అంటున్నారు. అయి తే అందులో బోగస్ ఉన్నారన్న ప్రచారం చాలానే ఉంది. అర్హత లేకపోయినా చాలా మంది గత ప్రభుత్వ హయాంలో తెల్లకార్డులను అందుకున్నారని అంటున్నారు. ఇక తెల్లకార్డు అంటే ప్రతి సంక్షేమ పథకానికి అవసరంగా ఉంది. అదే కొలమానంగా తీసుకుని పథకాలను అందిస్తున్నారు. ఏపీలో ప్రతి దానికి తెల్లకార్డు అత్యంత ముఖ్యంగా మారిన నేపథ్యంలో అనర్హులను ఏరివేయకపోతే అర్హులకు ఇబ్బంది అవుతుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో తెల్లకార్డు దారులను లెక్కతేల్చేందుకు ప్రభుత్వం ఈకేవైసీ ముందుకు తెచ్చింది. ఈకేవైసీ చేయించుకున్న వారికే తెల్లరేషన్ కార్డు నిలుస్తుంది. దానికి చివరి గడువు మార్చి 31తో ముగిసేలా మొదట ప్రకటించారు. అయితే ఇంకా చాలా మంది ఈకేవైసీ చేయించుకోవడం లేదని గడువు పొడిగించాలన్న వినతుల మీద ఏప్రిల్ 30వరకు దానిని పొడిగించారు. నేటితో గడువు ముగుస్తుంది. ఇదిలా ఉంటే ఈకేవైసీ చేయించుకున్న వారికే ఇకమీదట తెల్లకార్డు దక్కనుంది. అయితే అందులో కూడా ఒక లెక్క ఉందని అంటున్నారు. ఈకేవైసీ వివరాలు అన్ని అడుగుతున్నారు. ఆధార్ కార్డుతో లోకల్ అడ్రస్‌తో కూడిన వివరాలు తీసుకుంటున్నారు. దాంతో ఆధార్‌తో బ్యాంకు ఖాతాల వివరాలతో పాటు ఆస్తిపాస్తుల వివరాలు, అన్ని తెలుస్తాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు దారుల కోసం విధించిన నిబంధనలకు కరెక్టుగా ఉన్న వారే కార్డు హోల్డర్లు అవుతారు. అల కాని వారు రేషన్ కార్డులు కోల్పోతారని అంటున్నారు. ఇక ఈకేవైసీలో లోకల్‌గా ఉన్న వారికే అవకాశం అని చెప్పారు. లోకల్ చిరునామాతో ఉన్న వారే కార్డు పొందుతారు. వేరే చోట ఉంటూ ఏపీలో కార్డును అందు కున్న వారు లబ్ధిపొందుతున్న వారు కార్డులు తొలగించ బడతాయి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేసినా, లేక లబ్ధిపొం దినా కూడా వారికి ఈ కార్డు దక్కదు. కారు ఉన్నా, 300 యూనిట్లకుమించి విద్యుత్ వాడకం ఉన్నా, ఇతర మార్గాల ద్వారా ఆదాయ అర్జన ఉన్నా, అన్ని లెక్క చూసి మరి కార్డు కోత పెడతారు. ఇలా రూల్స్ ఉన్నాయి. అందుకే తెల్లరేషన్ కార్డు దారుల గుండెల్లో గుబులు రేకెత్తుతుంది. అసలైన పేదలకు అన్యాయం జరగదు అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎవరైనా అర్హత ఉండి కార్డు లేకపోతే పెట్టుకునే వీలు కల్పిస్తా మని అంటున్నారు. ఇక స్మార్ట్ కార్డు తరహాలో కొత్తగా రేషన్ కార్డులను తయారు చేసి జూన్ నుంచి పంపిణీ చేస్తారని అంటు న్నారు. వాటి వల్ల బహుళ ప్రయోజనాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మొత్తం మీద ఈకేవైసీ ముగిసిన తరువాత తెల్లరేషన్ కార్డు దారులు ఏపీలో ఎంత మంది అన్నది తేలుతుంది. నకిలీ బోగస్ ఇక కనిపించదని అంటున్నారు. అనర్హులకు పథకాలు ఇవ్వడం వల్ల ఖజానా భారం తప్ప ఏమి ఉండదని అంటున్నారు. మొత్తం మీద తెల్లకార్డు దారులమని, బోగస్‌తో చెలాయించుకునే వారే ఈ ఈకేవైసీ దెబ్బతో తెల్లముఖం వేయాల్సిందేనని అంటున్నారు.


## రోటరీ ఆధ్వర్యంలో వీల్ చైర్స్ పంపిణీ



**అద్దంకి , ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ జుబ్లీహిల్స్ హైదరాబాద్ నార్త్, షార్ ప్రాజెక్ట్స్, పిడుగురాళ్ల లైమ్ సిటీ రోటరీ క్లబ్ వారి ఆర్థిక సౌజన్యంతో ఆరుగురు వికలాంగులకు ప్రతిభావంతులకు 60వేల రూపాయలు విలువ చేసే ఆరు వీల్ చైర్స్‌ని వారి ఇళ్ళ వద్దనే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ వీల్ చైర్స్ ఎంతో ఉపయోగం అని అవి అందించిన జుబ్లీ హిల్స్ రోటరీ ప్రెసిడెంట్ బాలకోటిరెడ్డికి, మరియు స్థానికంగా సహకరించిన గోగుల కోటేశ్వరరావుకి రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ 3150 గవర్నర్ డాక్టర్ కె.శరత్ చౌదరి, జుబ్లీహిల్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బాలకోటిరెడ్డి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ విష్ణుబాబు, రోటరీ క్లబ్ సింగరకొండ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ మందూరి మురళీ సుధాకరరావు, ఎజె షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీ కృష్ణ, డాక్టర్ యు. దేవపాలన, విద్యాన్ జ్యోతి చంద్రమౌళి, అఖారి హరి ప్రసాద్, అద్దంకి లేవి ప్రసాద్, అన్నంగి సుబ్బారావు, పివిఎల్వి నరసింహారావు, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## రాతి ముఖమండప నిర్మాణానికి విరాళం



**అద్దంకి , ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి రాతిముఖమండప నిర్మాణానికి ఊటుకూరి నాగిశెట్టి వారి జ్ఞాపకార్థం కుమారుడు ఊటుకూరి కృష్ణ సుభాన్, వారిసతీమణి, ఆలయ ఎసి తిమ్మనాయుడుకు రు. 2,30,000/-లు చెక్కును అందజేశారు.

## సింగరకొండ కుంభాభిషేకం ఆహ్వానపత్రికలు పంపిణీ



**అద్దంకి , ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి సన్నిధిలో మే 14 నుండి 19వరకు కుంభాభిషేకం జరగనున్నది. ఈ నేపధ్యం లో విరాళదాతలు, దాతలకు,భక్తులకు ఆహ్వాన పత్రికలనుపంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆమేరకు ఆహ్వాన పత్రికలకు సంబంధించి ఆయా చిరునామాలవారికి పోస్టుద్వారా పంపించే దుకుసంబంధిత కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న మంత్రి గొట్టిపాటి



**అద్దంకి , ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం అద్దంకిలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపనలో పాల్గొననున్నారు. ఉదయం 10గంటలకు అగ్నిమాపక కార్యాలయ శంఖుస్థాపన సింగరకొండ రోడ్డులో నిర్వహించనున్నారు. 10.30గంటలకు ఎన్ఎస్పి కార్యాలయ ఆవరణలో విద్యుత్ సబ్‌స్టేషన్, నిర్మాణ కొరకు శంఖుస్థాపన నిర్వహించనున్నారు. ఉదయం 11గంటలకు ఎన్ఎస్పి కార్యాలయ ఆవరణలో మే 2న అమరావతి పునర్‌నిర్మాణ ప్రారంభ వేడుకను పురస్కరించుకొని, అద్దంకి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతారు. అనంతరం 11.30గంటలకు అదే ఆవరణలో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు.

### వడగాల్పులు, ఎండల తీవ్రత పట్ల అంగన్వాడీలు అప్రమత్తంగా ఉండాలి

- ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధామాధవి

- సంతమాగులూరు ప్రాజెక్ట్ తనిఖీ - సిబ్బందికి పలు సూచనలు



**సంతమాగులూరు ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

మాతా శిశు ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేసే అంగన్వాడీ కేంద్రాల్లో మేనెలలో వీచే వడగాల్పులు, ఎండల తీవ్రతల పట్ల అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ఐసీడీఎస్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి అన్నారు. సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో మంగళవారం జరుగుతున్న ప్రాజెక్ట్ స్థాయి సమావేశాన్ని రాధా మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా కేంద్రాలలో తాగునీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు తప్పకుండా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ప్రతి శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలన్నారు. పోషణ లోపం ఉన్న పిల్లలను ప్రత్యేకంగా పౌష్టికాహారం అందించి ఎప్పటికప్పుడు వారి ఎదుగుదలను పరిశీలించాలన్నారు. చిన్నారులకు సాంద్రాయ ఆహారపు అలవాట్లు నేర్పుతూనే విద్యగా ఆరోగ్యంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఇన్‌చార్జి సీడీపీఓ సుష్మారాణి, సూపర్ వైజర్లు మీరాబీ, ప్రమీల, సలోమి, విజయ, నిర్మల ప్రాజెక్ట్ పరిధిలోని సంతమాగులూరు , బల్లికురవ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

### డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

- డ్రగ్స్ నియంత్రణలో ప్రజల్లో చైతన్యం నింపాలి




**ఒంగోలు - ప్రభాతవార్త**

డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో భాగంగా విశ్వ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు భాగస్వాములు కావాలని, అందుకోసం ప్రతి ఒక్క విద్యార్థి శక్తి సామర్థ్యాలను వినియోగించి కృషి చేయాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ రావు అన్నారు. ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరుల సూచనల మేరకు మంగళవారం ఉదయం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన డ్రగ్స్ నియంత్రణ అవగాహనా ర్యాలీలో ఆయన ప్రధాన ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్షప్రీతం దేవ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్‌రావు మాట్లాడుతూ సమాజాన్ని అంటురోగం మాదిరిగా పట్టి పీడిస్తున్న మద్యం మహమ్మారి, డ్రగ్స్ వినియోగం, గంజాయి, సిగిరెట్ వినియోగం వలన కలిగే అనర్థాలను యువతీ యువకులైన విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని, అదే సమయంలో వాటిని వినియోగించడం వల్ల కుటుంబ ఆర్థిక వ్యవస్థపై ఎటువంటి ప్రభావం చూపుతుందో కూడా తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఇందులో భాగంగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న మత్తు పానీయాలు, డ్రగ్స్ వినియోగం వంటి వాటిని సమాజానికి దూరం చేసేందుకు నాంది పలకాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి ముందుగా తమ స్వగ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని, యువత, సమాజంలో సభ్యులైన ప్రతి ఒక్కరూ మత్తు పానీయాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ నినాదాలు చేశారు. యూనివర్శిటీ కళాశాల నుంచి జాతీయ రహదారి వరకు ర్యాలీని చేపట్టి ఈ కార్యక్రమంలో ప్రధాన భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ఏ.కే.యూ బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతి అందరిది

- ప్రధానిమోదీ పర్యటన విజయవంతం చేద్దాం - రాజధాని పున:నిర్మాణంతో అభివృద్ధికి ఊపిరి

- వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ రాజన్




**మార్టూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మనందరిదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవ పత్రీక ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు పడనున్నాయని ఆంధ్రప్రదేశ్ వన్యకుల క్షత్రియ చైర్మన్, పర్చూరు నియోజకవర్గ పరిశీలకులు రాజన్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాజధాని అభివృద్ధి పునర్నిర్మాణ శంకుస్థాపన నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన విజయవంతం కోసం పర్చూరు నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పరిశీలకులు రాజన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం అమరావతి అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక రచించారని గుర్తు చేశారు. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో తెలుగు వారంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. కనివిని ఎరుగని రీతిలో రాజధాని నిర్మాణం జరుగుతుందని, పునర్నిర్మాణ శంకుస్థాపన క్యాక్రమాలు ప్రజలంతా ప్రజాప్రతిన స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సభకు తరలివచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకి విచ్చేయుచున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఇంటికొకరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల కల అమరావతి రాజధాని అన్నారు. ప్రజల కలను ముఖ్యమంత్రిగా పని చేసిన ఓ సైకో అడ్డుకున్నాడని ధ్వజమెత్తారు. అమరావతి రైతుల త్యాగఫలం ప్రజల పోరాట ఫలం అమరావతి రాజధాని మనకు దక్కిందన్నారు. డబల్ ఇంజన్ సర్కారులో ప్రధానమంత్రి మోడీ అమరావతి రాజధాని నిర్మాణం కోసం సహకారమందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి రావడం అంటే రాష్ట్ర ప్రజలకు ఒక పండుగ లాంటిదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న నరేంద్ర మోడీకి స్వాగతం పలకడం ప్రజల కర్తవ్యంగా భావించి స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, తిరుమల శెట్టి శ్రీహరి, పొద వీరయ్య చౌదరి, నల్లపునేని రంగయ్య, తాటి నాగేశ్వరరావు, నాయకులు కామేపల్లి హరిబాబు, సుందర్‌రావు, రజాక్, జనార్ధన్, సురేష్, సురేంద్రబాబు, సీతయ్య, తారక రామారావు, నాగేశ్వరరావు, బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ప్రతీక, ఆత్మగౌరవం అమరావతి

- చరిత్రలో నిలిచేలా ప్రధానికి స్వాగతం - రాజధాని కోసం ఇంటికొకరు కదలిరండి

- తాటికొండ సభలో ఎమ్మెల్యే ఏలూరి




**మార్టూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

అమరావతి ఆంధ్రుల ఆత్మ గౌరవం.. ఆత్మగౌరవ ప్రతీకాని అమరావతి కోసం మీరు చేసిన త్యాగం వృధా కాలేదని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధాని మోడీ పర్యటన విజయవంతం కోసం అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం సందర్భంగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులుగా ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్రమోడీకి అఖండ స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ మహా యజ్ఞానికి ఇంటికి ఒకరు చొప్పున కదిలి వచ్చి ప్రధానికి జేజేలు పలకాలన్నారు. రాష్ట్ర అభివృద్దిని అడ్డుకోవడానికి మళ్లీ దొంగలు ముష్కరులు సైకోలు ప్రయత్నిస్తున్నారని వారికి బుద్ధి చెప్పే విధంగా ప్రధానమంత్రి మోదీ కి స్వాగతం పలకాలన్నారు. గత ఐదేళ్లలో జగన్ అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఆపివేసి రాష్ట్ర అభివృద్ధి అడ్డుకున్నాడని ధ్వజమెత్తారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి పయనిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీకి పలికి స్వాగతం దేశ చరిత్రలో నిలిచేలా ఉండాలన్నారు. ప్రపంచం మొత్తం అమరావతి వైపు చూసేలా చంద్రన్న అమరావతిని రూపుదిద్దనున్నారని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.

## పలు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన

### ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ హేమ సృజన





**సంతనూతలపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో గల పలు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం నాడు జిల్లాఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ హేమసృజన పరిశీలించారు. పేర్నమిట్టలోని 1,2,5,6 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు స్థానిక శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ హేమ సృజన క్షుణ్ణంగా పరిశీలించారు.పౌష్టికాహారం,స్టాకును, భోజనాన్ని జిల్లా పీడీ సృజన పరిశీలన చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి నడుం బిగించాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడారు. చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలని ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల అభ్యున్నతకు కార్యకర్తలకు ఆమె సూచనలు ఇచ్చారు. ఐసీడీఎస్ సీడీపీఓ ఫణిరాజ్ కుమారి, జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ వెంట పాల్గొన్నారు. కేంద్రాల పట్ల జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ హేమ సృజన సంతృప్తి వ్యక్తం చేశారు.


# విద్యార్థులకు ఆటపాటలతో విద్య




**సంతనూతలపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు సంతనూతలపాడు గ్రంథాలయం శాఖ అధికారి కే.సత్యనారాయణ పేర్కొన్నారు. సంతనూతలపాడులోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు రెండో రోజు జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూన్ 6వ తేదీ వరకు విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరం ద్వారా విద్యార్థులను అన్ని రంగాల్లో చైతన్యపరచనున్నట్లు గ్రంథపాలకులు సత్యనారాయణ పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వేసవి ఉచిత విజ్ఞాన శిబిరానికి పంపించి వారిని మరింతంగా చైతన్య పరచాలని గ్రంథపాలకులు సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అంధకారంలో సంతనూతలపాడు అంకమ్మ నగర్





**సంతనూతలపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని అంకమ్మన ఆలయం వెనుకవైపున గల తూర్పు బజార్ అంధకారంగా నెలకొంది. గత మూడు సంవత్సరాల క్రితం విద్యుత్ స్తంభాలు వేశారు. నేటి వరకు విద్యుత్ లైన్లు, విద్యుత్ దీపాలను ఆయా శాఖల వారు వేసిన దాఖలాలు లేవు. ఈ ప్రాంతంలో కాలనీ వాసులు రాత్రి వేళల్లో చీకట్లో మగ్గుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ముఖ్యంగా గొర్రెలుపెంపకపు దారులు అధికంగా ఈ ప్రాంతంలో నివాసముంటున్నారు. సంబంధిత విద్యుత్‌శాఖ వారు ఇకనైనా స్పందించి తమ ఇక్కట్లను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## ఓఎన్జీసీ ఆధ్వర్యంలో భూముల డ్రిల్లింగ్



**బల్లికురవ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

సహజసంపద అన్వేషణలో భాగంగా ఓఎన్‌జీసీ మంగళవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో భూములకు డ్రిల్లింగ్ చేసింది. బాపట్ల జిల్లా పరిధిలో 50 వేల ఎకరాల విస్తీర్ణంలో సహజ వాయువుల అన్వేషణలో భాగంగా ఈ డ్రిల్లింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఓఎన్జీసీ అధికారుల బృందం తెలియజేస్తుంది.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు సద్వినియోగం చేసుకోండి

- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్



**దర్శి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ఏపీ ఎస్‌సీసీఎఫ్‌సీ తాడేపల్లి అమరావతి ఎస్సీ కార్యచరణ ప్రణాళిక 2025- 26 ఆర్థిక సంవత్సరం గాను షెడ్యూల్ కులాల వారికి రుణాలు మంజూరు కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని ప్రకాశం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం దర్శి ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 21 సంవత్సరం నుండి 50 సంవత్సరాల లోపు అర్హత కలిగిన ఎస్సీ కులాలకు చెందిన అభ్యర్థులు దర్గా చేసుకొనుటకు 145 నుండి 13 5 25 వరకు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అనుమతి ఇచ్చి ఉన్నామని, కామన్ దరఖాస్తు చేసుకొనుటకు 14 4 25 నుండి 13 5 25 అనుమతి ఇచ్చి ఉన్నారు. కావున ఆన్‌లైన్ పోర్టల్ నందు పేర్కొన్న మీద పతకములను దరఖాస్తు వచ్చే కులముల వారు చేసుకోవాలని ఆయన అన్నారు. దీనికి సంబంధించి కుల సర్టిఫికేట్ ఆదాయ సర్టిఫికేట్ ఆధార్ కార్డు సంబంధిత సర్టిఫికేట్లు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు




**ముండ్లమూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముండ్లమూరు మండల కమిటీ సమావేశం ఎస్‌కే మీరావలి అధ్యక్షతన వేంపాడు గ్రామంలో జరిగింది. ఈ సమావేశంలో మండల రైతాంగం పరిస్థితి పంటల పరిస్థితిని చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పంటా ఏడుకొండలు మాట్లాడుతూ మండలంలో ప్రధానమైన పంటలుగా వరి, మిర్చి, పొగాకు మొక్కజొన్న బొప్పాయి ప్రధాన పంటలుగా ఉన్నాయన్నారు. రైతులు కష్టపడి పంటలు పండించి ఇంటికి వచ్చే సరికి మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక నష్టాల్లోకి నెట్టబడుతున్నారు. అందులో పొగాకు పంటను ప్రైవేటు కంపెనీలు జీపీఐ, ఐటీసీ రకరకాల కంపెనీ వాళ్లు ఊరు తిరిగి మీరు మీరు పొగాకు వేయండి మేము 1618 వేలకు తగ్గకుండా కొంటామని పొగాకు పంటను రైతులు చేత వేయించి పంట వచ్చిన తర్వాత రకరకాల కారణాలు చెబుతూ పంట కొనుగోలు జరపటం లేదన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు పాల్గొని మాట్లాడుతూ జిల్లా మొత్తంగా అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ పరిస్థితులకు కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని అన్నారు. ప్రభుత్వాలు వ్యవసాయాన్ని గాలికి వదిలేసి కార్పొరేట్ దళారులకు అప్పగించారన్నారు. దళారులు వాళ్లకు ఇష్టం వచ్చినట్లు ధరలు నిర్ణయించుకుని రైతులని నష్టాలు పాలు చేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వాలు జోక్యం చేసుకుని స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి రైతుల దగ్గర నుంచి కొనాలని డిమాండ్ చేశారు. రైతులకు కేరళ తరహాలో రుణ విమోచన చట్టం చేయాలని ఒక్క సారి రైతుల రుణాలు మాఫీ చేయాలని అన్నారు. మిర్చికి క్వింటాకు రూ.25వేలు రేటు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. పొగాకు లోడును కేజీ 250 తగ్గకుండా కొనాలన్నారు. ప్రభుత్వమే అన్ని రకాల పంటలకు ఇన్సూరెన్స్ చేయాలని అలానే రైతులకు రూ.20వేలు పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సంఘటిత పరచేస్తామన్నారు. ఈ సమావేశంలో గంగినేని సత్యనారాయణ, గాలి వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి, అన్నపరెడ్డి, ఆదినారాయణరెడ్డి, బి.ఏడుకొండలు పాల్గొన్నారు.

### తాతపూడి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి





**ముండ్లమూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ముండ్లమూరులో తాతపూడి దేవదానం కుమార్తె నందిని వివాహం సందర్భంగా నూతన వధువుని ఆశీర్వదించిన దర్శి ఎమ్మెల్యే వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రత్నరాజు, వైసీపీ మండల కన్వీనర్ చింతా శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్‌సుంకరబ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ బంకారమణమ్మ,నాగిరెడ్డి, సర్పంచ్ వేముల శ్రీనివాసరావు, సర్పంచ్ కందిమల్ల గీతాంజలి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గొంది అప్పిరెడ్డి, వైసీపీ యువ నాయకులు పాలడుగు చిరంజీవి, పాలెపోగు డగ్లస్, తాతపూడి శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిరోధించాలి

## - సీడీపీఓ భారతి



**ముండ్లమూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయం నందు కిశోరి వికాసం కార్యక్రమం గురించి మంగళవారం ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మే 2 వ తేదీ నుండి జూన్ 10వరకు అన్ని గ్రామపంచాయతీలలోఈకార్యక్రమం తప్పనిసరి గా చేయాలి. బాల్య వివాహాలను నిరోధించుట, విద్యను కొనసాగించుట, రక్షణ, భద్రత, హైజీన్ వాతావరణంలో అభివృద్ధి మొదలగు విషయాల గురించి 15 నుండి 18 సంవత్సరాల వయసు వారికి ఈ విషయాన్ని గురించి తెలియపరచాలి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.జనార్ధన్, ఎంఈఓ, మెడికల్ ఆఫీసర్ ఎం.జాస్మిన్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్,మహిళా పోలీసు,ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో వీల్‌చైర్స్ పంపిణీ

**మార్టూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో నాగరాజుపల్లి రోడ్డులో ఉన్న శ్రీసాయి మల్లిఖార్జున అపార్టుమెంట్ వద్ద విభిన్న ప్రతిభా వంతులైన మంచా శ్రేయరాయల్, తానికొండ ఇసాకు అను ఇద్దరు పిల్లలకు వీల్ చైర్‌లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వీల్ చైర్‌లను రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లి హిల్స్, రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల వారి ఎస్‌హెచ్‌ఏఆర్ ప్రాజెక్టు ద్వారా ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒక్కటి రూ.5వేలు ఖరీదు గల 4 చక్రాల వాహనాలు రోటరీ గవర్నర్ శరత్ చౌదరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.కోటేశ్వరరావు, కార్యదర్శి ఎం.సాంబశివరావు, కోశాధికారి గరిమిడి శ్రీనివాసరావు, జేవీ మోహన్‌రావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# కిశోర బాలికలకు వేసవి తరగతులు



**తాళ్లూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
గ్రామాలలో 11 ఏళ్ల నుంచి 18 ఏళ్ల లోపు ఉన్న కిశోర బాలికలకు వేసవి తరగతులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్ భారతి తెలిపారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో కిశోర వికాసం కింద వేసవిలో ప్రత్యేక తరగతులు నిర్వహణపై సూపర్‌వైజర్ జ్యోతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో బాలికలను గ్రూపులు గా విభజించి వారికి తరగతుల నిర్వహణతో పాటు బాల్య వివాహాల వలన కలుగు నష్టాల గురించి వివరించా లన్నారు. మే 2వ తేదీ నుండి జూన్ 15వరకు ఈ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సచివాలయ మహిళ పోలీసు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఈ టీంలో ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రిసోర్స్ పర్సన్ వీరాంజనేయులు, ఎంఈటీ సుబ్బయ్య, ఏపీఎం దేవరాజు, హెల్త్ సూపర్ వైజర్ కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ ఫ్యాక్టరీలో చోరీ

**మద్దిపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో గ్రానైట్ పరిశ్రమలో చోరీ జరిగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మద్దిపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుళ్ళాపల్లి పారిశ్రామికవాడలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మండవ హరికి చెందిన వినీల గ్రానైట్ పరిశ్రమలో సోమవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. ఈ సంఘటనలో దుండగులు ఫ్యాక్టరీ తాళాలు పగలగొట్టి బీరువాలో ఉంచిన 7 వేల రూపాయలు, క్రాంప్టన్ కంపెనీకి చెందిన రెండు మోటార్లు ఇతర సామాగ్రిని దొంగిలించారని వీటి విలువ సుమారుగా 50 వేల రూపాయలు ఉంటుందని మద్దిపాడు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశం

**దొనకొండ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త**
గుంటూరు జిల్లాలోని చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో కింద పొందుపరిచిన కోర్సుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజికంగా వెనుకబడిన విద్యార్థులకు అత్యధిక ఫీజు రాయితీతో అడ్మిషన్లు అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

# పెట్రోల్ బంకును తనిఖీ చేసిన తహశీల్దార్



**కురిచేడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కురిచేడు నందు దర్శి రోడ్డులో గల భారత్ పెట్రోల్ బంకును కురిచేడు తహశీల్దార్ రజని కుమారి మంగళవారం నాడు తనిఖీ చేశారు. పెట్రోల్, డీజిల్ నాణ్యతను పరిమాణాన్ని అడిగి తెలుసుకున్నారు. బంకు నిర్వాహకులో వినియోగదారులకు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో పరిశీలించారు. మరుగుదొడ్డి సౌకర్యాన్ని కల్పించాలని, వేసవి కాలం దృష్ట్యా మంచి నీటి సరఫరా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు. ఆమె వెంట ఆర్ఐ నాగరాజు, వీఆర్వో కే.నాగరాజు ఉన్నారు.

## క్వార్ట్జ్ మైనింగ్ ప్రాంతం పరిశీలించిన మైనింగ్, రెవెన్యూ అధికారులు



**కురిచేడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
మండలంలోని పడమరవీరాయపాలెం పంచాయతీ పరిధిలో గల సర్వే నెంబరు 8లో జరుగుతున్న క్వార్ట్జ్ మైనింగ్ ప్రాంతాన్ని మంగళవారం నాడు కురిచేడు తహశీల్దార్ రజనికుమారి, మైనింగ్, జియాలజీ అధికారులు పరిశీలించారు. ఈ తవ్వకాలపై విచారణ నిమిత్తం వీరు పరిశీలించినట్లు తెలిపారు.

# పెట్రోల్ బంకు తనిఖీ చేసిన తహశీల్దార్, అధికారులు



**కొనకనమిట్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
స్థానిక వెలుగొండ స్వామి హెచ్‌పీ పెట్రోలు బంకును తహశీల్దార్ ఏ.సురేష్ కనిగిరి అగ్నిమాపక కేంద్ర అధికారి రామకృష్ణాతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అధికార బృందం ఈ తనిఖీ నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలు ఆర్పే అగ్నిమాపక యంత్ర పరికం ఉందా లేదా గాలి పట్టే యంత్రం పని చేస్తుందా లేదా మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉందా లేదా ఆరా తీశారు. మేనేజర్ రవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెట్రోల్ బంకులో పని చేసే లేబర్ వివరాలు, రెన్యువల్ చేశారా లేదా తదితర వాటిపై నిశితంగా పరిశీలించారు. వాహన చోదకులకు ఉచితంగా గాలిపట్టాలని, ప్రథమ చికిత్స కిట్ కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పెట్రోల్, డీజిల్ ధరల పట్టిక, స్టాకు వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మాధవరెడ్డి, వీఆర్వోలు శ్రీనివాసరెడ్డిలు, జానయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో సినిమా హాల్, వాటర్ ప్లాంట్, గ్యాస్ ఏజెన్సీలు తనిఖీ

- తనిఖీలో పాల్గొన్న జేసీ పలువురు అధికారులు



**కొనకనమిట్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
పొదిలి పట్టణంలోని సినిమా హాళ్లు, వాటర్ ప్లాంట్, గ్యాస్ ఏజెన్సీలను ఆకస్మికంగా జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాల్ కృష్ణ మంగళవారం స్థానిక అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. పలు ప్రాంతాలను తనిఖీ చేశారు. పట్టణంలోని శ్రీరాఘవేంద్ర ఏసీ, హరికేష్ణ థియేటర్లను, రాఘవేంద్ర వాటర్ ప్లాంట్, స్థానిక గ్యాస్ ఏజన్సీని తనిఖీ చేశారు. సినిమా హాల్‌లో ప్రేక్షకులకు సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ధరల నియంత్రణ సౌకర్యాల కల్పన గురించి విచారించారు. గ్యాస్ ఏజన్సీ నిర్వహణపై ఆరా తీశారు. మండలంలోని చితగుంపల్లి గ్రామంలో రీ సర్వే సరిహద్దులను జేసీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆవుల సురేష్, కమీషనర్ నారాయణరెడ్డి, డీటీ షాజిదా, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. సంయుక్త కలెక్టర్ వచ్చిన సమాచారం ఇవ్వకపోవటం వలన తనిఖీలో ఏమి లోపాలు ఉన్నాయో వెల్లడి కాలేదు. ప్రజలకు, ప్రభుత్వానికి సంబంధించిన విషయాలు ముఖ్యంగా ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.

# వేసవి కాలంలో జాగ్రత్తలు పాటించండి



**టంగుటూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం వెలగపూడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి ప్రతి మస్టర్ ను చెక్ చేయడం జరిగింది. గత వారం వచ్చిన రోజు వారంలో 234 రూపాయలు వస్తే ఇంకా మిగిలిన రూ.70లు కొరకు ఇంకొక గంట పని చేసే తప్పకుండా రూ.300లు తీసుకోవచ్చని తెలిపారు. ఇన్సూరెన్స్ పథకాలు అయినా పీఎం సురక్ష భీమా యోజన సంవత్సరానికి 20 రూపాయలు పీఎం జీవన జ్యోతి యోజన రూ.436 లు గురించి వివరించినట్లు ఏపీవో తెలిపారు.

# రెండో రోజు కొనసాగిన వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు



**టంగుటూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
టంగుటూరు శాఖా గ్రంధాలయంలో మంగళవారం రెండో రోజు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంధపాలకుడు గుమ్మడి వర్ధన్ రాజు అధ్యక్షత వహించారు. విద్యార్థులకు తెలుగు రీడింగ్ 5 నిమిషాల పాటు తప్పులు రాకుండా స్పీడుగా చదివే కార్యక్రమం, తరువాత స్పోకెన్ ఇంగ్లీషన, తరగతి కథలు చెప్పించడం చదివించడం జరిగింది. జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన తరగతులకు గ్రామస్తులు తమ పిల్లలను గ్రంధాలయానికి ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు పంపించాలని తెలిపారు.

# ప్రారంభమైన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

**కొనకనమిట్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
మండలంలోని పెద్దారికట్లలో కొలువైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి, పార్వతీ సమేత రాజనగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయాలను సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు. ప్రత్యేకంగా షామియానాలు ఏర్పాటు చేశారు. మే 1తేదీన రుద్ర మండపం, 2న హనుమంత సేవ, 3న చెన్నకేశవస్వామి కళ్యాణం, 4న గరుడ సేవ, 5న గజోత్సవం, 6న శివపార్వతుల కళ్యాణం, 7న నందిసేవ, 8న రథోత్సవం, 9న వసంతోత్సవం, 10న ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు. అన్నసంతర్పణ చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ అదనపులోడు దరావతుకు 50 శాతం రాయితీ

**మద్దిపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
అవసరానికి మించి అదనంగా విద్యుత్ వినియోగించుకునే వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త పద్దతి తీసుకొచ్చింది. ధరావతుపై 50 శాతం రాయితీ కల్పిస్తూ ఏపీఆర్సీ సూచనల మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పద్దతిలో భాగంగా పెరిగిన విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ మండల కేంద్రాల్లో కనీసం రెండు కిలోవాట్లు పట్టణ పరిధిలో మూడు కిలో వాట్స్ దరఖాస్తు చేసుకునేలా ప్రజలు ముందుకు రావాలని మద్దిపాడు విద్యుత్ శాఖ మండల ఏఈ చెన్నారెడ్డి మంగళవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వినియోగించుకునే విద్యుత్ అధిక లోడ్ చూపుతూ కనెక్షన్లు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్ అధికారులు దాడుల సమయంలో అదనపు లోడు గుర్తించి కేసులు నమోదు చేస్తారని తెలిపారు. లోడు తగ్గట్టుగా సామర్థ్యం పెంపుకు చర్యలు తీసుకుంటారన్నారు. సెక్యూరిటీ డిపాజిట్లు డవలప్‌మెంట్ ఛార్జీల కోసం సాధనంగా 50 శాతం రాయితీ కల్పిస్తారని తెలిపారు. మద్దిపాడు మండలం వినియోగదారులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏఈ చెన్నారెడ్డి కోరారు.

# ఆసరా నందు విద్యార్థులకు

## ఉచిత వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం

**మద్దిపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి పంచాయతీ మారెళ్ళ గుంటపాలెం గ్రామ శివారులోని సరోజ్ సేవా ఫౌండేషన్ ఆసరా కేంద్రం నందు ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహించినట్లు ఆసరా సహాయ కార్యదర్శి ఎంసీ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఆసరా ఆధ్వర్యంలో మే ఒకటో తేదీన ఉదయం 9.30గంటలకు ఇంగ్లీషన లెక్కలలో 9,10 తరగతుల విద్యార్థులకు ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆసరా అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, ప్రజా నాట్య మండలి గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ఈ కోచింగ్‌కార్యక్రమం ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ ఉచిత వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమం ప్రారంభానికి విద్యార్థులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా హాజరు కాగలరని, శిక్షణా తరగతుల కాలం చివర వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆసరా సహాయ కార్యదర్శి ఎంసీ వెంకటేశ్వర్లు తెలిపారు.

# నేడు వెల్లంపల్లికి మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి రాక

**మద్దిపాడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
వెల్లంపల్లి వేలం కేంద్రానికి మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వెల్లంపల్లి వేలం కేంద్రం కొనుగోలును పరిశీలించనున్నట్లు మాజీ మంత్రి మేరుగ నాగార్జున మంగళవారం తెలిపారు. రైతుల గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ప్రభుత్వం మెడలు వంచి రైతులను ఆదుకునే విధంగా పోరాటం చేయనున్నట్లు తెలిపారు. వెల్లంపల్లి వేలం కేంద్రంకి రైతులు, రైతు ప్రతినిధులు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, వైసీపీ కార్యకర్తలు విరివిగా పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు .

# ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి



**చిన్నగంజాం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని చిన్నగంజాం జడ్పీటీసీ అసోది భాగ్యలక్ష్మీ అన్నారు. మంగళవారం తన స్వగృహంలో చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా ఫలితాలలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థినులు చిరంజీవి మాచవరపు సాహితీ 584, బాల జ్ఞానేశ్వరి 582, బోనాసి సమీరా 572 మార్కులు సాధించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మండలంలోని మొదటి ద్వితీయ స్థానాలు సాధించినందుకు వారికి చిరు సత్కారమ చేసి ముగ్గురు విద్యార్థినులను సత్కరించి నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అసోది బ్రహ్మారెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మండల స్థాయిలో ప్రధమ ద్వితీయ స్థానాల్లో నిలవడం చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గర్వకారణమని వారిని ఆశీర్వదించారు. తాను కూడా ఆ పాఠశాల విద్యార్థినీ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్యూషన్ సెంటర్ కరస్పాండెంట్ మహేశ్వరి, రామచంద్రనగర్, ఉపాధ్యాయుడు వై.రామాంజనేయులు, హేమంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం



**చీరాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
బీసీలు, యాదవుల జీవితాలలో వెలుగులు నింపే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గోళ్ళ నరసింహా యాదవ్ అన్నారు. చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు పని చేస్తున్నారని, చీరాల నియోజకవర్గం నందు బీసీ కులాలు యాదవుల అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో సువర్ణాధ్యాయానికి అమరావతి వేదిక కానుంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణ పనులు పున:ప్రారంభం కానున్నాయి. నా రాష్ట్రం అంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి నినాదంతో ప్రతి కుటుంబం నుంచి ఒకరు మోడీ సభకు విచ్చేసి అమరావతి రాజధాని పునర్నిర్మాణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుబడ్జెట్లో బీసీలకు 876 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయమన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఏబీసీడీ ఈ గ్రూపులుగా విభజించగా డీ గ్రూపులలోని 20 కులాలకు సుమారు 200 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వెనుకబడిన వర్గాల జీవితాలలో వెలుగు నిపేందుకు కుల వృత్తులను అభివృద్ధి పరచడానికి ఆదరణ పథకం ద్వారా ఆదుకోవడానికి రూ.1000 కోట్లు ఖర్చు చేయటానికి నిర్ణయించడం జరిగిందన్నారు. గత ఏడాది బీసీలకు తొలి విడతగా భారీగా రుణాలు మంజూరు చేశారన్నారు. 2025-26 లో కూడా ఎన్డీఏ ప్రభుత్వం బీసీలు, యాదవుల జీవితాల్లో వెలుగు నింపేందుకు గణనీయమైన నిధులు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరావు, అక్కయ్యపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు రాముడు, చీరాల నగర్ సోమయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రోడ్లు విస్తీర్ణం ప్రారంభించిన అధికారులు





**చిన్నగంజాం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
కొత్తపాలెం పంచాయతీలో పలు ప్రాంతంలోని రోడ్లు ఆక్రమణలకు గురైన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు స్థానికంగా ఉన్న ఇబ్బందులు తొలగించాలని ప్రజలు అర్జీ రూపంలో అందజేశారు. దీంతో అధికారులు చర్చలు తీసుకోవడం ప్రారంభించారు. దీనిలో భాగంగా కొత్తపాలెం పంచాయతీ మూలగాలని వారిపాలెంలో కూరగాయలు మార్కెట్ నుండి సచివాలయం వరకు ఉన్న రోడ్డును విస్తరణలో పనుల్లో భాగంగా మంగళవారం పనులు మొదలు పెట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి ఆక్రమణలు తొలగిస్తూ అటు ఇటు రెండు వైపులా ఒకటిన్నర అడుగులు ప్రకారం వాటిని తొలగించే పనులు మొదలు పెట్టారు. దీని కోసం ఆ మార్గంలో నివాస గృహంలో వారికి 15 రోజుల క్రితం నోటీసులు అందజేశారు. ఇందులో భాగంగా విస్తరణకు ఎంత వరకు చేయాలో మార్జిన్ గుర్తించి మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ప్రజలు నుంచి ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో మంగళవారం నుండి విస్తరణ పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈ రోజు కార్యదర్శి బాబురావు ఆధ్వర్యంలో విస్తరణ పనులు ప్రారంభించడం జరిగింది. దీంతో పాటు పంచాయతీ పరిధిలో పలు ప్రాంతాలు ఆక్రమణలకు గురైన ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో కూడా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి బహుకరించిన ఐరన్ బీరువా

**వేటపాలెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



ఐరన్ బీరువా బహుకరణ వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ నీలకంత పురం అంగన్‌వాడీ స్కూల్‌కు ఐరన్ బీరువాకు మంగళవారం బహుకరించారు. ఈ బీరువాను అనాథ వృద్ధాశరణాలయం వ్యవస్థాపకులు సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యమే దేశ సంపదని సూచించారు. చిన్న వయసులోని పిల్లలను తల్లుల వలే సంరక్షించే అంగన్‌వాడీ కేంద్రాలకు హితోచిక సహాయం అందించడం ఆనందంగా ఉందని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్ ఎస్.అంజునాదేవి, ఐరన్ బీరువా బహుకరించిన సత్రం మల్లేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పోలీసుల పర్యవేక్షణ కఠినం

### - కనిగిరిలో బీసీ షీట్ హోల్డర్ల ఇళ్లకు అధికారుల పర్యటన



**కనిగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

నేరాల నియంత్రణలో భాగంగా కనిగిరి పట్టణంలోని బీసీ షీట్ హోల్డర్ల ఇళ్లను జిల్లా డీఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, ఎస్సై మాధవరావుమంగళవారం సందర్శించారు. గతంలో రౌడీ షీట్,దొంగతనాల కేసుల్లో పాల్పడిన అనుమానితుల వద్దకు వెళ్లిన అధికారులు,వారి ప్రస్తుత జీవన విధానాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న జీవనోపాధి, కుటుంబ పరిస్థితులు తదితర అంశాలపై వివరాలు సేకరించి, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. ఇకపై నేరాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పౌరులుగా మారాలని హితవు పలికారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు తిరిగి అదే మార్గాన్ని ఎంచుకోకుండా, సమాజంలో మార్పుకు దోహదపడేలా చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని డీఎస్పీ తెలిపారు. సామాజిక శాంతి భద్రతను కాపాడటమే ఈ పర్యటనల వెనుక ఉద్దేశమని పేర్కొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

కనిగిరి టౌన్‌లో వైఎస్సార్సీపీ యువ నాయకుడు షేక్ ఖాజా మొహిద్దీన్ వివాహ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ కనిగిరి ఇన్‌ఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు పలువురు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రామనబోయిన శ్రీనువ్రశాంతి, అవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, కైరం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి రహీం, నర్సింగ్ నరసింహ, ఉల్లి శ్రీను, ఇండ్ల శ్రీకాంత్, నాగమణి, షకీలా, సుస్మిత, నర్సింగ్ లక్ష్మీయ్య, తోక బ్రహ్మయ్య, మోటు, పుట్ట నాగరాజు, చిన్న పుల్లయ్య, ముత్తుముల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ప్రయాణించవద్దు

### - ఆటోడ్రైవర్లకు పోలీసుల కౌన్సెలింగ్



**కనిగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

కనిగిరి - పొదిలి ప్రధాన రహదారిలో మితిమీరిన ప్రయాణికులతో ప్రయాణిస్తున్న ఆటోలను సంబంధించిన డ్రైవర్లను డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ పర్యవేక్షణలో హెచ్‌ఎంపాడు ఎస్సై మాధవరావు, పోలీసు సిబ్బంది కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, ప్రయాణికుల భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ మితిమీరిన ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. ప్రతి ఒక్కరి ప్రాణం విలువైంది. ఒక బాధ్యత రాహిత్య చర్య చాలా మంది ప్రమాదాల భారిన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు భద్రతా నిబంధనలు పాటించడమే మార్గంగా మార్గంగా పోలీసులు స్పష్టం చేశారు. డ్రైవర్లు నియమాలను పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం

### - ఎంఈఓ గిరిధర్ శర్మ



**రాచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

2025 మార్చి నెలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నా మని మండల ఎంఈఓ వి గిరిధర్ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు విద్యాశాఖ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు ఏప్రిల్ నెల 28 నుండి మే నెల 18 వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు మే నెల 19వ తేదీ నుండి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతాయని ఆ పరీక్షలకు విద్యార్థులను సిద్ధపరిచేందుకు ఈ ప్రత్యేక తరగతుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు వేసవి సెలవులు అయినందున తప్పిపోయిన విద్యార్థులు ఇళ్ల వద్ద ఆట్లల్లో తిరుగుతూ చదువుకోకుండా పరీక్ష సమయానికి హాజరై పరీక్షల్లో ఏమి రాయకుండా మరల తప్పిపోతే వారికి విద్యా సంవత్సరం వృథా అవుతుందని అలా కాకూడదని ప్రభుత్వం ఈ ప్రత్యేక తరగతుల కార్యక్రమం చేపట్టిందని అన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు విద్యార్థులందరూ ఈ తరగతులకు హాజరయ్యే విధంగా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత ప్రధానోపాధ్యాయులదేనని సబ్జెక్టు ఉపాధ్యాయులందరూ ప్రధానోపాధ్యాయుని ఆదేశాలు తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు సబ్జెక్టు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు కష్టపడి చదివి నూరు శాతం ఫలితాలను సాధించాలని ఆయన తెలిపారు రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తప్పిపోయిన విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు ప్రత్యేక తరగతుల కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి ఎల్ రామా నాయక్ సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి...!

### - జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రామాంజనేయులు



**రాచర్ల ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సంఘం ప్రకారం జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఎన్ రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తమ సమస్యల పరిష్కారం కొరకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల అసోసియేషన్ సంఘం గత శనివారం (26వ తేదీ) నుండి నిరవధిక సమ్మె చేపట్టిందని అసోసియేషన్ వారి పిలుపుమేరకు తాము కూడా గత సోమవారం సమ్మెకు సంఘీభావం తెలుపుతూ విధులను బహిష్కరిస్తున్నామని, అనుములవీడు ఆరోగ్య వైద్యాధికారులు డాక్టర్ కమలాదేవి డాక్టర్ ఖాదర్ భాషలకు వినతి పత్రాన్ని అందివ్వడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో భాగంగా గత ఆరు సంవత్సరాల నుండి తాము పనిచేస్తున్నామని కానీ తమకు క్రమకు తగ్గ ఫలితం లభించడం లేదని అన్నారు కేంద్ర ప్రభుత్వ పరిధిలో తమ పని చేస్తున్నామని నిబంధనల ప్రకారం తమను రెగ్యులర్ చేయాల్సి ఉండగా ఇంతవరకు ప్రభుత్వం స్పందించలేదని అన్నారు పనికి తగ్గ పారితోషకం 15000 ఇవ్వవలసి ఉండగా వివిధ కారణాలతో కోతలు విధించి 7500 మాత్రమే ఇస్తున్నారని అవి కూడా రెగ్యులర్ గా ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఆపివేసిన పిఎఫ్ ను తిరిగి పునరుద్ధరించాలని జాబ్ చార్టు ప్రకటించాలని వారు కోరారు గత పది నెలల నుండి జీతాలు కూడా తమకు సరిగా ఇవ్వడం లేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని అన్నారు తాము అద్దె భవనాల్లో విధులు నిర్వహిస్తున్నామని రూము అద్దె కరెంట్ బిల్లు మెయింటెనెన్స్ ఖర్చు వీటి విషయంలో కూడా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని తద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తమ దీనస్థితిని గుర్తించి తమ సమస్యలను పరిష్కరించాలని తమకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అనుములవీడు పీహెచ్సీ పరిధి సిహెచ్ఓలు బి ప్రీతి కె స్వరూప పి మాధవి ఆకవీడు పీహెచ్సీ పరిధి సిహెచ్ఓలు కె కోటేశ్వరరావు కె భారతి దేవి రాజేశ్వరి షారోన్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలకు నమూనా సేకరణ



**దర్శి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

దర్శి మండలంలో వెంకటాచలం పల్లి రైతుసేవ కేంద్రం నందు మండల వ్యవసాయాధికారి వి.బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నమూనాలను సేకరించే విదానంపైశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు తమ పొలంలో పోషక విలువలు తెలుసుకోవడం వలన వేసిన పంటకు ఏ పోషకాలు ఎంత మోతాదులో అవసరమో తెలుసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడకం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చని వ్యవసాయాధికారి తెలిపారు. ప్రతి రైతు గ్రామ రైతు సేవా కేంద్రంలో మట్టి నమూనా పరీక్షించు యాప్‌లో నమోదు చేసుకోవాలని తరువాత పొలంలోని నమూనా తీయు ప్రదేశాన్ని ఫొటో తీసుకోవాలని రైతుతో పాటు నమూనా తీయు ప్రదేశాన్ని ఫొటో తీసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. తరువాత మట్టి నమూనా తీసే క్రమంలో గతంలో ఆ పొలంలో వేసిన పంట గురించి రాబోయే కాలంలో వేసే పంట గురించి యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం మండలంలో 23 రైతు సేవ కేంద్రాల్లో 1280 మట్టి నమూనాలను సేకరించడానికి ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ప్రతి రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా తమ పొలంలోని మట్టి నమూనాలను సేకరించుట కొరకు సహకరించి మీ భూమి యొక్క పోషఖ విలువలు తెలుసుకోవాలని, మట్టి నమూనాలు ఆధారిత ఎరువులు వేయాలని, మట్టి నమూనాలు ద్వారా సరైన పంట తెలుసుకొని వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రూ.21వేల వేతనం ఇవ్వాలి

### - దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకు సీఐటీయు వినతి



**దర్శి, ఏప్రిల్ 29 ,ప్రభాతవార్త**

దర్శి నగర పంచాయతీలోని పారిశుధ్య కార్మికులకు రూ.21వేల వేతనం నెలకు ఇవ్వాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు అన్నారు. దర్శి మున్సిపల్ సర్వసభ్యసమావేశం జరుగుతున్న సమయంలో కార్మికులతో కలిసి దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకి వినతిపత్రం ఇచ్చారు. రంగారావు మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీల లో 21 వేలు ఇస్తుంటే దర్శిలో అలా కాకుండా గత 14 నెలల నుంచి రూ.15వేల రూపాయలే కొంత మంది కార్మికులకు ఇవ్వడం అన్యాయం అని తెలుపగా సమావేశంలో ఉన్న వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్, ఇతర కౌన్సిలర్లు మాట్లాడుతూ దర్శిలో గత 25 సంవత్సరాలుగా పనులు చేస్తున్న 12 మందికి కార్మికులకు వేతనం తగ్గించడం మంచిది కాదని ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి విధులు నిర్వహించడం జరుగుతుందని వారికి మనం అండగా ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మాట్లాడుతూ అందరిలాగా 21 వేలు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీలో ఇంటింటికి తిరిగి పన్నులు వసూళ్లు చేయడం, పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా చేయడం చేయాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ వై.మహేశ్వరరావుకు కార్మికులు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు యూనియన్ నాయకులు గొంగటి చిట్టిబాబు, ఇత్తడి కాంతారావు, గర్నిపూడి జైపాల్, గొంగటి నవీన్, గొంగటి శ్రీకాంత్, ఇత్తడి ప్రభాకర్, మున్నంగి మధు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో విద్యాబోధన

### - కనిగిరిలో ఉత్సాహంగా వేసవి శిక్షణ తరగతులు



**కనిగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

కనిగిరి గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత విజ్ఞాన తరగతుల రెండువ రోజు కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఆట పాటలతో విద్యను బోధించడం జరిగింది. కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ప్రసంగిస్తూ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నాలుగు వారాల పాటు జరిగే ఈ శిక్షణలో పలు అంశాలను ప్రాక్టికల్ విధానంలో నేర్పడం జరుగుతుందని చెప్పారు. విద్యను ఆసక్తికరంగా తీర్చిదిద్దేందుకు 'ఒక్కసారి ఇటు రావా ఆకాశాన చందమామ' అనే పాటను నేర్పించారు. ఆ తర్వాత పిల్లలు అదే పాట పాడుతూ చేసిన అభినయ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకుడు అహ్మద్ షరీఫ్, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంకర జయంతి సందర్భంగా వేద స్మార్త ప్రవర్తక విద్వత్ పరీక్షలు

## ఆది శంకరాచార్యుల చిత్రపటంతో శోభాయాత్ర



**ఒంగోలు కల్చరల్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త**

వేదం శివ స్వరూపమని వేదమే శివుడు శివుడే వేదంగా భావించివేదాన్ని పరిరక్షి ంచుకోవడం ద్వారా ఇటు పదితరాలు, అటు పది తరాల వంశస్తులు స్వర్గానికి వెళతారని శ్రీ వేదస్మార్త ప్రవర్తక విద్వత్ పరీక్షా పరిషత్ ప్రముఖ వేద పండితులు వేద వశిష్ట తెలిపారు. ఒంగోలుకేశవస్వామి పేటలోని లలితాశ్రమంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షులు గుడ్లదొన మురళికృష్ణ మాట్లాడుతూ (వైశాఖ మాసం) మే నెల రెండు,ముడు తేదీలో శుక్ర, శనివారాలలో వేద సభలను ప్రకాశం జిల్లా ఒంగోలు కేశవ స్వామి పేట శివాలయం ఎదురు శ్రీ లలితా జ్ఞానపీఠము (లలితాశ్రమం) లో ప్రముఖ వేద పండితులు వంగల కృష్ణమూర్తి అవధాని, పిన్నెల్లి చంద్రశేఖర్ అవధాని, వారి ఆధ్వర్యంలో వేద విద్యార్థులకు వేద పరీక్షల నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్వహిస్తున్నారులోని తెలిపారు. దీనిలో వేద పరిక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సెక్రెటరీ మహంకాళి వెంకట శేషయ్య మాట్లాడుతూ రెండు తేది జగద్గురువులు ఆదిశంకరాచార్యులు జయంతి సందర్భంగా కేశవ స్వామి పేటలోని లలితాశ్రమం నుండి వేద విద్యార్థులు వేద పండితులతో ఆదిశంకరుల చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు మహంకాళి శేషయ్య తెలిపారు.ఈ సమావేశంలో సలహాదారుల ఆలూరి రామారావు, పురోహితులు భారతుల శ్రీనివాస శాస్త్రి. సభ్యులు కాలభైరవ ఉపాసకులు మైనంపాటి సాయి కుమార్,ఓరుగంటి ప్రసాద్ తదితులు పాల్గొన్నారు,

## దర్శి సబ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్ఈ వెంకటేశ్వరరావు

**దర్శి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

దర్శి ఈఆర్వో ఆఫీసును, దర్శి సబ్ స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేసిన విద్యుత్ ఎస్ఈ కే.వెంకటేశ్వర రావు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ఆవరణలోని పనులను సబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బకాయిలను పనులు చేయాలని లోడ్ సమస్యలు లేకుండా చేయాలన్నారు. వ్యవసాయానికి 9గంటలు ఆటంకం లేని సప్లైఇవ్వాలని చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకాన్ని, వాలంటరీ అడిషనల్ లోడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్శి ఈఈ శ్రీనివాసులు, దర్శి టౌన్ ఏఈ అంకబాబు, దర్శి రూరల్ ఏఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పేదరికాన్ని జయించాడు... సివిల్స్‌లో సత్తా చాటాడు

### ఐపీఎస్‌కు సెలెక్ట్ అయిన ఉదయ్ కృష్ణరెడ్డికి

### సీఎం. చంద్రబాబు,మంత్రి లోకేష్ అభినందనలు




**సింగరాయకొండ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

చదువుకు పేదరికం అడ్డు కాదని.. సాధించాలనే లక్ష్యం, కష్టపడే తత్వం తపన ఉంటే విజయ తీరాలను అందుకోవచ్చని గ్రామీణ ప్రాంత విద్యార్థి ఎం.ఉదయ్ కృష్ణారెడ్డి నిరూపించి సివిల్స్ లో సత్తా చాటారు.ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామానికి చెందిన ఎం. ఉదయ్ కృష్ణ రెడ్డి 2024 యూపీఎస్సి సివిల్స్ ఫలితాలు లో 350 వ ర్యాంకు సాధించి ఐ.పి.ఎస్ కి సెలెక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం ఏపీ.సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కానిస్టేబుల్ నుండి ఐపీఎస్ అధికారిగా ఎదిగిన ఎం.ఉదయ కృష్ణారెడ్డిని ప్రశంసించారు.ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నుండి పోలీస్ కానిస్టేబుల్ నుండి ఐపీఎస్ అధికారి వరకు అతని ప్రయాణం ధైర్యసాహసాలు, త్యాగం మరియు అవిశ్రాంత సంకల్పం యొక్క శక్తివంతమైన కథ. నిజంగా స్ఫూర్తిదాయకమని లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.తెలంగాణ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ భగవత్ కూడా ఉదయ కృష్ణను అభినందించారు. ఉదయ్ కృష్ణ ప్రయాణం ఆదర్శప్రాయమని సీనియర్ పోలీసు అధికారి అభివర్ణించారు.ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఉల్లపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు.పేదరికంలో జన్మించి,చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ, ఉదయ కృష్ణ కృషి మరియు సంకల్పం ద్వారా జీవితంలో పైకి వచ్చాడు.అతను కూరగాయలు అమ్మే నాయనమ్మ రమణమ్మ దగ్గర పెరిగాడు.అతని మామ కోటి రెడ్డి మార్గదర్శకత్వంలో ఉన్నాడు.ఉదయ కృష్ణ 2013లో రాష్ట్ర పోలీసు దళంలో కానిస్టేబుల్‌గా చేరాడు. ఉన్నతాధికారి చేతిలో అవమానం ఎదుర్కొన్న తర్వాత, అతను ।శిలీలో చేరాలని ప్రతిజ్ఞ చేశాడు.ఆ యువకుడు 2018లో తన ఉద్యోగాన్ని వదిలి సివిల్ సర్వీసెస్‌కు సిద్ధం కావడానికి తన పూర్తి సమయాన్ని కేటాయించాడు. అతను మూడు ప్రయత్నాలలో విఫలమయ్యాడు కానీ వదులుకోలేదు. నాల్గవ ప్రయత్నంలో, అతను 780వ ర్యాంక్ సాధించి ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (IRMS)లో చేరాడు.అయితే, అతను దీనితో సంతృప్తి చెందలేదు మరియు తన లక్ష్యాన్ని సాధించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు. శిక్షణ పొందుతున్నప్పుడు, అతను మరోసారి UPSC పరీక్షకు హాజరయ్యాడు మరియు ఈసారి అతను ।శిలీ యూనిఫాం ధరించాలనే తన ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి 350వ ర్యాంకును సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు.

## బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - సీడీపీఓ సరోజిని, ఎంపీడీఓ బ్రహ్మయ్య




**పామూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

బాల్య వివాహాలు నిర్వహించిన అందుకు ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని సీడీపీఓ సరోజిని, ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య హెచ్చరించారు. మంగళవారం ఇనిమెర్ల గ్రామంలో స్వయం కృషి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో కిషోర బాలికలు అంగన్‌వాడీ కార్యకర్తలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పి.సరోజిని, ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం బాల్య వివాహాలపై కఠిన చట్టాలు తీసుకొచ్చాయని అందుకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు. అమ్మాయి కనీస వయసు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని లేనిచో కఠిన నిబంధన ఉందని దానిని అతిక్రమించి తెలిసి తెలియని వయసులో పిల్లలకి వివాహాలు జరిపి వారి జీవితాలు నాశనం చేయవద్దని కోరారు. చిన్న వయసులో బాల్య వివాహాలు జరపడం వల్ల ఆరోగ్య రీత్యా పుట్టే బిడ్డ ఎదుగుదలకు లేక ప్రాణాపాయ స్థితికి చేరుకుంటారని తెలిపారు. మండలంలో ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే పోలీసులకు గాని, ఐసీడీఎస్ వారికి గాని, స్వచ్ఛంద సంస్థలకు గాని, 1098 హెల్ప్‌లైన్‌కి తెలియజేయాలన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 2 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష, ఒక లక్ష రూపాయల వరకు జరిమాన విధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## టీడీపీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం



**పామూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

తూర్పుకోడిగుడ్లపాడులో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారపనేని కొండబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షుడిగా దారపనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా చెనికల ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు అడుసుమల్లి ప్రభాకర్‌రావు, ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, మోపాడు ప్రాజెక్టు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జ్ ఇర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు, కంబాలదిన్నె గ్రామ టీడీపీ కమిటీ అధ్యక్షుడు మన్నం రమణయ్య, స్థానిక టీడీపీ నాయకులు దేవరకొండ చెన్నకేశవులు, దండే వెంకటేశ్వర్లు, దారపనేని కామేశ్వరరావు, గడ్డం రాజేంద్ర, తిరివిధి వెంకటస్వామి, తిరువీధి కృష్ణమూర్తి, మానం వెంగళరావు, అద్దంకి ఫణికుమార్, తాతపూడి జాన్, తదితరులు హాజరయ్యారు.

## ఫొటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సమావేశం



**టంగుటూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన టంగుటూరులోని ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం ఫొటో గ్రాఫర్స్, యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల ఫొటోగ్రాఫర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు సీనియర్ వీడియో గ్రాఫర్ భాష మాట్లాడుతూ యూనియన్‌లోని సభ్యత్వంలు, ప్రమాద భీమా ఫొటో గ్రాఫర్ల పనితీరుపై ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. ముఖ్యంగా కాశ్మీర్‌లో జరిగిన టూరిస్టులను 29 మందిని హత్య చేసిన ఉగ్రవాదులు భారతీయులను చంపిన సంగతి తెలిసింది. వారి కుటుంబాలకు సంతాపంగా ఒక ఐదు నమిషాలు మౌనం పాటించి వారికి సంఘీభావం తెలిపారు. అంతే కాకుండా బార్డర్లో మన సైనికులు పోరాడుతున్నారని, వారి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఉగ్రవాదులను మట్టుపెట్టాలని ఈ సమావేశంలో తెలియజేశారు. ప్రతి ఒక్కరూ యూనియన్‌లో ఉన్నవారు సభ్యత్వ రుసుము బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు గ్రూపులు ఏర్పాటు చేసుకోవాలని సక్రమంగా ఆరు నెలలు ట్రాన్సాక్షన్ జరిగితే రుణాలు కూడా బ్యాంకుల ద్వారా పొందవచ్చని మదన్ తెలిపారు. ప్రెసిడెంట్ రమేష్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఫొటో గ్రాఫర్ గాయపడిన సంగతి తెలిసింది ఆయనకు ఆర్థిక సాయం అందించేలాగా ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. మిగతా రుణాన్ని కూడా త్వరలోనే ఇస్తామని ప్రెసిడెంట్ రమేష్ తెలియజేశాఉ. వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరు కావాలని ఐడీ కార్డులు కూడా తీసుకొని మెడలో వేసుకుని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పసుమర్తి దేవదాసు, అనీల్,కిరణం, సుధాకర్, లక్కంతోటి కోటేశ్వరరావు, ఫొటో గ్రాఫర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

30-4Pg5exHMNWJQE.qxd:30-4Pg5exHMNWJQE.qxd 01/01/01 5:40 AM Page 1



# కెనడా ఎన్నికల్లో లిబరల్స్‌కే విజయం

## మళ్లీ పిఎంగా మార్క్ కార్నీ

**టొరంటో, ఏప్రిల్ 29:** కెనడాలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో అధికార లిబరల్ పార్టీ విజయం దిశగా దూసుకెళ్తోంది. వరుసగా నాలుగోసారి అధికారం చేపట్టడం దాదాపు ఖాయంగానే కన్పిస్తోంది. దీంతో నూతన ప్రధానిగా మార్క్ కార్నీ మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం లిబరల్ పార్టీ 145 స్థానాల్లో గెలుపొందగా మరో 20 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇక, కన్జర్వేటివ్ పార్టీ 134 స్థానాలు దక్కించుకొని మరో 13 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. ఫ్రాంకోయిస్ బ్లాంకెట్ నేతృత్వంలోని బ్లాక్ క్యూబికాయిస్ పార్టీ 22 సీట్లలో గెలిచి, మరో స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఖలిస్థానీ అనుకూలుడైన జగ్మీత్‌సింగ్ ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆయన నేతృత్వంలోని న్యూ డెమొక్రటిక్ పార్టీ నాలుగు స్థానాలు గెలిచి మరో 3 చోట్ల ఆధిక్యంలో ఉంది. దీంతో ఆయన పార్టీ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయారు.

కెనడా పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో మొత్తం 343 స్థానాలున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 172 మంది సభ్యులు అవసరం. అయితే, లిబరల్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోయినప్పటికీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. దీంతో మిత్రపక్షాలతో కలిసి మార్క్ కార్నీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే కన్జర్వేటివ్ పార్టీ నేత పియరీ పొయిలివ్రా ఓటమిని అంగీకరించారు. అమెరికాతో సుంకాల యుద్ధం, కెనడా యుఎస్‌లో 51వ రాష్ట్రంగా చేరాలంటూ ట్రంప్ బెదిరింపుల వేళ ఈ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అటు భారత్‌తోనూ కెనడాకు దౌత్య విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో కొత్తప్రభుత్వం ఏర్పాటుపై సర్వత్రా




ఆసక్తి నెలకొంది. ఈ యేడాది జనవరిలో జస్టిన్ ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేయడంతో లిబరల్ పార్టీ సభ్యులు తదుపరి ప్రధానిగా మార్క్ కార్నీని ఎన్నుకున్నారు. ప్రధాని బాధ్యతలు చేపట్టిన కార్నీ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. కెనడా కాలమానం ప్రకారం ఏప్రిల్ 28న పోలింగ్ జరగగా, ఆ వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టారు. ప్రస్తుతం ఫలితాలు వెలువడుతున్నాయి.

# సమితిలో మరోసారి పాక్‌ను ఏకిపారేసిన భారత్



**న్యూయార్క్, ఏప్రిల్ 29:** అంతర్జాతీయ వేదికపై పాకిస్తాన్‌కు భారత్ గట్టి షాక్ ఇచ్చింది. సీమాంతర ఉగ్రవాదాన్ని (ప్రోత్స హిస్తూ) భారత్‌లో హింసకు పాల్పడుతున్న పాకిస్తాన్‌పై ఐక్యరాజ్యసమితిలో విరుచుకుపడింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నామని పాకిస్తాన్ మంత్రి బహిరంగంగా చెప్పారని ఎద్దేవా చేసింది. న్యూయార్క్‌లో ఉగ్రవాద అనుబంధ నెట్‌వర్క్ బాధితుల కార్యక్రమంలో ఐక్యరాజ్యసమితికి భారత డిప్యూటీ శాశ్వత ప్రతినిధిగా ఉన్న యోజన పటేల్ పాల్గొన్నారు. పహల్గాం దాడి విషయంలో ఆమె ప్రస్తావిస్తూ పాకిస్తాన్‌పై మండిపడ్డారు. 2008లో జరిగిన 26/11 ముంబయి దాడుల తర్వాత పహల్గాం ఉగ్రవాద దాడి అత్యధిక సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. ఈ సీమాంతర ఉగ్రవాదానికి కొన్ని దశాబ్దాలుగా మేం బాధితులుగా ఉన్నాం. ఉగ్ర చర్యలతో బాధితులపై, సమాజంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో మాకు తెలుసు. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నామని, ఉగ్ర సంస్థలకు నిధులు సమీకరిస్తున్నామని ఇటీవల పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా ఒప్పుకోవడం మొత్తం విన్నది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నామని వారు బహిరంగంగా పాకిస్తాన్ అంగీకరించింది. ఎవరూ ఆశ్చర్యపోలేదు. పాకిస్తాన్ ఎలాంటి మోసపూరిత దేశమో మరోసారి స్పష్టమైంది. ఆ దేశం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని ప్రోత్స హిస్తోంది. ఇకపై ప్రపంచం కళ్లు మూసుకుని కూర్చోదు. భారత్‌పై నిరాధార నిందలు వేయడానికి అంతర్జాతీయ వేదికలను పాక్ తరచూ దుర్వినియోగం చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించారు. ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ సమాజం ఎన్నటికీ అంగీకరించదని యోజన పటేల్ స్పష్టం చేశారు. మరోవైపు భారత్ పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించడం కోసం శాంతియుతంగా మాట్లాడుకోవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ అన్నారు. అందుకోసం ఎలాంటి మద్దతు ఇవ్వడానికైనా యుఎన్ సిద్ధంగా ఉందని సోమవారం గుటెరెస్ ప్రతినిధి కార్యాలయం తెలిపింది. భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన చెందుతున్నాం. రెండు ప్రభుత్వాలు సంయమనం పాటించి, ఉద్రిక్తతలను నివారించాలి. ఎలాంటి సమస్యలైనా నిర్మాణాత్మక చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని నేను నమ్ముతున్నా. ఇరు వైపులా ఉద్రిక్తత తగ్గించుకుని చర్చలను తిరిగి ప్రారంభించడానికి దోహదపడే చర్యలకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం అని గుటెరస్ తెలిపారు.

# పాక్‌కు వైమానిక దాడుల భయం.. రాడార్ వ్యవస్థల తరలింపు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 29:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. అలాగే తమపై భారత్ వైమానిక దాడులు చేయొచ్చని భయపడుతోన్న పాకిస్థాన్ ఆ దిశగా చర్యలు చేపడుతోంది. దాంతో నియంత్రణ రేఖ వెంబడి పాక్ బలగాలు అప్రమత్తమవుతున్నాయి. భారత్ వైమానిక దాడులను పసిగట్టడానికి సియాల్‌కోట్ ప్రాంతానికి పాకిస్థాన్ సైన్యం తన రాడార్ వ్యవస్థలను తరలిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ సరిహద్దుకు 58 కి.మీ. దూరంలో ఉన్న ఖోర్ కంటోన్మెంట్ వద్ద టిపిఎస్-77 రాడార్ సైట్‌ను ఏర్పాటు చేసింది. టిపిఎస్-77 మల్టీ-రోల్ (ఎంఆర్ఆర్) అనేది అత్యంత సామర్థ్యం గల రాడార్ వ్యవస్థ. ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులను గమనించేందుకు, ఎయిర్ ట్రాఫిక్ పర్యవేక్షణ కోసం ఉపయోగిస్తారు. గత వారం భారత్ రఫేల్ సహా ఫ్రంట్‌లైన్ ఫైటర్‌జెట్లు పెద్దఎత్తున సైనిక విన్యాసంలో పాల్గొన్నాయి. మరోవైపు మన నౌకాదళం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి విదితమే. దీనికి భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. దీంతో గుబులుగా ఉన్న ఆ దేశం పిఒకెలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయిస్తున్నట్లు తెలు స్తోంది. ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలిం చడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘావర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ ప్రతీకర దాడి చేపడుతుందని, త్వరలోనే ఇది జరిగేఅవకాశం ఉందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. 'ఇప్పుడు అది (ప్రతీకారదాడి) జరగనున్న విషయం కాబట్టి మా బలగాలను అప్రమత్తం చేశారు. దాడులు జరిగే పరిస్థితుల్లో కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆ మేరకు చర్యలు తీసుకున్నాం' అని మంత్రి ఖవాజా ఆసిఫ్ ఓ వార్తసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, తన అంచనాలకు దారితీసిన వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

# అయోధ్యలో 42 అడుగుల ఎత్తయిన ధ్వజస్తంభం

**అయోధ్య, ఏప్రిల్ 29:** అక్షయ తృతీయ 2025 నేపథ్యంలో అయోధ్య రామమందిరంపై జెండా పోల్ ను ప్రతిష్ఠించారు. ఆలయ శిఖరంపైన జెండా స్తంభాన్ని సాంప్రదాయల ప్రకారం కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ వెల్లడించారు. 42 అడుగుల పొడవైన ఈ స్తంభాన్ని హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ శుక్ల ద్వితీయ ముహూర్తంలో ఉదయం 8గంటలకు పెట్టినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఉదయం 6.30 గంటలకు ప్రారంభం కాగా, ఉదయం 8 గంటలకు పూర్తైనట్లు వివరించారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు.

**త్వరలోనే మండపాల నిర్మాణం పూర్తి:** మరోవైపు అయోధ్య రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఏడు మండపాల నిర్మాణం పూర్తి కానున్నట్లు చంపత్ రాయ్ చెప్పారు. రామ్ దర్బార్‌లోని విగ్రహాలు మే నెలలో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈశాన్య ప్రాంతంలో శివాలయం, నైరుతి మూలలో సూర్య దేవాలయం నిర్మిస్తున్నట్లు వివరించారు. 2025 అక్టోబర్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కాగా, ఇప్పటికే అయోధ్య రామాలయ మొదటి అంతస్తులో సీత, లక్ష్మణ, హనుమాన్, భరత, శతృఘ్న సమేతుడైన శ్రీరాముని పాలరాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్య అయోధ్య రామాలయంపై ధ్వజస్తంభం అయోధ్యలో రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల రాకపోకలను మరింత సులభతరం చేసేలా 80 మీటర్ల పొడవున్న ఓ సొరంగాన్ని సిద్ధం చేశారు అధికారులు. ప్రదక్షిణ చేసుకునే భక్తులు, ఆలయానికి వచ్చే వారి మధ్య రద్దీ తలెత్తకుండా ఆలయానికి తూర్పు భాగంలో నేల మట్టానికి దాదాపు 15 అడుగుల దిగువన 80 మీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఈ సొరంగం గుండా ఒకేసారి 1.5 లక్షల మంది భక్తులు ఆలయ ప్రదక్షిణ చేయడానికి వీలు కలుగుతుందని చెబుతున్నారు. దేశంలో ఆలయ ప్రదక్షిణ కోసం నిర్మించిన అతి పెద్ద సొరంగం ఇదేనని అంటున్నారు. ప్రదక్షిణ కోసం 800 మీటర్ల పొడవైన గోడను నిర్మించే ప్రాజెక్టులోనే సొరంగం ఓ భాగమని వివరించారు. అక్టోబరు నాటికి



సొరంగం పనులు కూడా 100 శాతం పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అత్యాచార నిందితుడికి జైలులోనే అదే యువతితో పెళ్లి

**గంజాం, ఏప్రిల్ 29:** వరుడు సూర్యకాంత్ బెహెరా ఒక విచారణ ఖైదీ. అతడు రేప్ కేసులో నిందితుడు. వధువు మరెవరో కాదు. ఈ విచారణ ఖైదీపై అత్యాచార ఆరోపణలు చేసిన బాధిత మహిళ. ఈ ఇద్దరూ ఒడిశాలోని గంజాం జిల్లా కొడాలా సబ్ జైలు ప్రాంగణంలో ఉన్న హనుమాన్ ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. హిందూ సంప్రదాయాలు, ఆచారాల ప్రకారం ఈ పెళ్లిఘట్టం జరిగింది. అదనపు జిల్లా జడ్జి నుంచి జైళ్లశాఖ డీజీకి ఆదేశాలు అందిన తర్వాతే ఈ వివాహాన్ని జైలు అధికారులు చేయించారు. పెళ్లి జరిగాక వరుడు జైలులోని తన సెల్‌లోకి తిరిగొచ్చాడు. వధువు తన అత్తవారింటికి వెళ్లి కొత్త జీవితాన్ని ప్రారంభించింది. కోర్టులో ఇంకా పెండింగ్ దశలోనే ఉన్న ఈ కేసుఆసక్తికరంగా మారింది. సూర్యకాంత్ బెహెరా ఒడిశాలోని పోలసర పోలీస్ స్టేషన్ పరిధిలోని గోచాబాది గ్రామస్తుడు. అతడు 2024 నవంబరు నుంచి కొడాలా సబ్ జైలులో విచారణ ఖైదీగా ఉంటున్నాడు. పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ 22 ఏళ్ల యువతి సూర్యకాంత్‌పై ఆరోపణలు చేసింది. దీనిపై ఆమె పొలసర పోలీసులకు ఫిర్యాదు ఇచ్చింది. దీంతో పోలీసులు సూర్యకాంత్‌పై కేసు నమోదు చేసి, 2024 నవంబర్‌లో అరెస్టు చేశారు. సామరస్యంగా వివాదాన్ని పరిష్కరించుకునేందుకు అప్పటి నుంచి నిందితుడు, ఫిర్యాదు చేసిన యువతి కుటుంబాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. కొన్ని



నెలల తర్వాత ఈ చర్చలు ఫలించి, వారు ఒక ఒప్పందానికి వచ్చారు. నిందితుడు సూర్యకాంత్, బాధిత యువతి పెళ్లికి అంగీకరించారని కోర్టులో పిటిషన్ వేశారు. దీనికి కోర్టు అనుమతి ఇవ్వడంతో కొడాలా సబ్ జైలులో ఇద్దరికి పెళ్లి జరిపించారు. ఈ కేసులో కోర్టు తుది తీర్పును వెలువరించే వరకు నిందితుడు సూర్యకాంత్ జైలులోనే ఉంటాడు. ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకున్న తర్వాత నిందితుడు, బాధితురాలి కుటుంబాలు కోర్టుకు తమ వాంగ్మూలాలను సమర్పించాయి. ఇటువంటి తీవ్రమైన సమస్యలకు కూడా ఒక పరిష్కారాన్ని కనుగొనొచ్చని ఈ కేసు నిరూపించిందని సీనియర్ న్యాయవాది ప్రఫుల్ల కుమార్ మిశ్రా అన్నారు. ఈ వివాహంపై కొడాలా సబ్ జైలు జైలర్ తరణిసేన్ దేహురీ కీలక వ్యాఖ్యలు చేశారు. అత్యాచార కేసు నిందితుడు సూర్యకాంత్‌కు, ఈ కేసులోని బాధితురాలితో పెళ్లి జరిగింది. ఇద్దరూ ఇష్టపూర్వకంగానే వివాహం చేసుకున్నారు. అత్యాచార కేసుల్లో ఈ విధంగా వివాహాల ద్వారా నేరాన్ని తప్పించుకునే యత్నం చేయడం సరికాదు అనేది నా అభిప్రాయం అని వ్యాఖ్యానించారు.

# ప్రధాని మోడీ, కేజ్రీవాల్‌లు మాపార్టీకి క్షమాపణలు చెప్పాలి

## కాంగ్రెస్ ప్రతినిధి జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:**కామన్వెల్త్ క్రీడల గురించి తమ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేసినందుకు ప్రధాన మంత్రి మోదీ, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. 2010 కామన్వెల్త్ క్రీడలకు సంబంధించిన కేసులో ఈడీ ముగింపు నివేదికను ఢిల్లీకోర్టు అంగీకరించింది. దీనిపై స్పందిస్తూ కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేశ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 2014కు ముందు ఆమ్ ఆద్మీపార్టీ, బీజేపీకలిసి 2జి, కామన్వెల్త్ గేమ్స్ వంటి కుంభకోణాలను సృష్టించి తమ పార్టీని అప్రతిష్టపాలు చేశాయని ఎక్స్‌వేదికగా జైరాం రమేశ్ అన్నారు. నిజాయితీపరులు, అంకితభావం కలిగిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్‌పై తప్పుడు ఆరోపణలుచేశారని జైరాంరమేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2జి కేసుకు సంబంధించిన నిజం ఇప్పటికే కోర్టులో బయటపడిందన్నారు. సోమవారం కామన్‌వెల్త్ క్రీడల కేసులో ఈడీ క్లోజర్ నివేదికను కోర్టు అంగీకరించిందని జైరాం రమేష్ పేర్కొన్నారు. కాబట్టి మోదీ, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ కాంగ్రెస్‌కు, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈడీ క్లోజర్ రిపోర్ట్‌పై స్పందిస్తూ 2జి, కామన్వెల్త్ గేమ్స్ వంటి కేసులు రాజకీయ వేధింపులని బీజేపీపై కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా అన్నారు. వారి స్వంత వైఫల్యాల నుంచి దృష్టిని మళ్లించడానికి ఇలాంటి విమర్శలు చేశారని పేర్కొన్నారు. కోర్టు నిర్ణయం కేవలం చట్టపరమైన విజయం మాత్రమే కాదని, అసత్యాలను ప్రచారంచేసే రాజకీయ నేరారోపణ అని అన్నారు. సీబీఐ, ఈడీ రెండు క్లోజర్‌రిపోర్ట్ ఇచ్చాయి. తమవిచారణల్లో ఆరోణలను నిరూపించలేక పోయాయి. ఇప్పుడు ప్రధానమంత్రి మోదీ, అరవింద్ కేజ్రీవాల్ దేశ ప్రజలకు క్షమాపణలు చెబుతారా అని పవన్ ఖేరా స్పందించారు.

# జిప్‌లైన్ రైడర్ సెల్ఫీవిడియోతో మరింత కీలక సమాచారం

## పహల్‌గాం దాడిపై ఎన్ఐఎ అధికారుల విస్తృత సోదాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 29:** పహల్‌గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఓ కొత్త వీడియో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ వీడియో పలు అనుమానాలకు తావిస్తోంది. అహ్మదాబాద్‌కు చెందిన ఓ పర్యాటకుడు జిప్‌లైన్‌పై రైడ్ చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అందులో ఉగ్రదాడికి సంబంధించిన దృశ్యాలు రికార్డయ్యాయి. జిప్‌లైన్‌పై ప్రయాణిస్తూ అతడు కేరింతలు కొడుతుండగా కింద ఉన్న పర్యాటకులు కేకలు వేస్తూ పరుగులు తీస్తున్న దృశ్యాలు అందులో నిక్షిప్తమయ్యాయి. అంతేకాదు తుపాకీ శబ్దాలు కూడా వినిపించాయి. ఈ రైడ్‌కు ముందు జిప్‌లైన్ ఆపరేటర్ వ్యవహార శైలిపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 'అల్లాహూ అక్బర్' అంటూ మూడు సార్లు జిప్‌లైన్ ఆపరేటర్ అనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో అతడిని విచారించేందుకు ఎన్ఐఏ సమన్లు జారిచేసినట్లు తెలుస్తోంది. మరోవైపు పెహల్‌గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరుల కోసం కశ్మీర్ లోయలో వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా కశ్మీర్ లోయను సైన్యం జల్లెడపడుతోంది. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి.

ఉగ్రవాదులు చైనా మెసేజింగ్ యాప్ లను వాడినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ యాప్‌ల సాయంతోనే ఉగ్రవాదులు భారత సరిహద్దుకు ఆవల ఉన్నవారితో సమాచారాన్ని పంచుకున్నాయని, ఆదేశాలు అందుకున్నాయని వివరించాయి. ఈ యాప్‌లను 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్ నిషేధించిందని పేర్కొన్నాయి.

# గాడాంధకారంలో ఐరోపాదేశాలు



**మాడ్రిడ్, ఏప్రిల్ 28 :** ఐరోపా దేశాలైన స్పెయిన్, పోర్చుగల్, ఫ్రాన్స్‌లలో అంధకారం అలుముకుంది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. ప్రజా రవాణా స్తంభించి భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. విమానాల రాకపోకలకు తీవ్ర జాప్యం ఏర్పడింది. రైలు సర్వీసులు సైతం నిలిచిపోయాయి. ఆసుపత్రుల్లో సర్జరీలు ఆగిపోయాయి. మెట్రో రైళ్లలో ప్రయాణికులు చిక్కుబడిపోగా, నిలిచిపోయిన లిఫ్టులలోనుంచి బయటపడలేక చాలామంది అందులోనే ఉండిపోయారు. పవర్ గ్రిడ్‌ను పునరుద్ధరించేందుకు విద్యుత్తు పంపిణీ సంస్థలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో స్పానిష్, పోర్చుగీస్ ప్రభుత్వాలు అత్యవసర క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాయి. స్పెయిన్‌కు ఈశాన్య సరిహద్దుల్లో ఉన్న ఫ్రాన్స్‌లోని కొంత భాగం కూడా తాత్కాలికంగా విద్యుత్తు సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఫ్రాన్స్‌లో కొంతభాగంతోపాటు పోర్చుగల్ వ్యాప్తంగా విద్యుత్తు సరఫరా స్తంభించినట్లు ఆ దేశ విద్యుత్తు సరఫరా సంస్థ ఆర్‌ఈఎన్ ధ్రువీకరించింది. ఐరోపాలో గంటలపాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం వెనుక సైబర్‌దాడి ఉండే అవకాశం లేకపోలేదని స్పెయిన్, పోర్చుగల్‌లోని పవర్ గ్రిడ్ అపరేటర్లు వెల్లడించాయి. స్పెయిన్, పోర్చుగల్‌లోని ప్రధాన నగరాలను కలిపే యూరప్‌లోని పవర్ గ్రిడ్‌పై సైబర్ దాడి జరిగి ఉండవచ్చని స్పానిష్ అధికారులు చెప్పారు. అయితే దీన్ని నిర్ధారించడానికి తమ వద్ద ఆధారాలు లేవని వారు తెలిపారు. ఈ తీవ్ర విద్యుత్తు సమస్యకు కారణాలు ఏమిటో ఎవరికీ అంతుబట్టడం లేదని, సైబర్ దాడి జరిగి ఉండవచ్చన్న వాదనను కూడా తోసిపారేయలేమని వారు చెప్పారు. విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ కోసం విద్యుత్తు కంపెనీలతో పని చేస్తున్నట్లు స్పానిష్ గ్రిడ్ ఆపరేటర్ రెడ్ ఎలెక్ట్రికా ప్రకటించింది. మాడ్రిడ్ అండర్‌గ్రౌండ్ వ్యవస్థను ఖాళీ చేయిస్తున్నట్లు స్పానిష్ రేడియో స్టేషన్లు తెలిపాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో మాడ్రిడ్ సిటీ సెంటర్ వద్ద భారీగాట్రాఫిక్ జామ్ అయినట్లు కేడర్ సెర్ రేడియో స్టేషన్ తెలిపింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడానికి కారణాలు ఏమిటో అధికారులు వివరించలేకపోతున్నారు. సైబర్ దాడి జరిగే అవకాశాన్ని కూడా వారు తోసివేయడం లేదు. మాడ్రిడ్ వీధులలో వందలాది మంది ఉద్యోగులు తమ ఆఫీసు భవనాల బయట నిలబడ్డారు. ముఖ్యమైన భవనాల వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మాడ్రిడ్‌లోని నాలుగు ఆకాశ హర్మ్యాలలో ఒకదాన్ని ఖాళీ చేయించినట్లు సాక్షులు తెలిపారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ఎక్కడికక్కడ ఆగిపోయిన మెట్రో కార్లు, ఎలివేటర్లలో వందలాది మంది ప్రజలు చిక్కుకుపోయినట్లు స్థానిక రేడియో తెలిపింది. దేశవ్యాప్తంగా ట్రాఫిక్ లైట్లు నిలిచిపోయినట్లు పోర్చుగీస్ పోలీసులు తెలిపారు. లిస్బన్, పోర్టోలో మెట్రోను మూసివేసినట్లు వారు చెప్పారు. రైళ్లు కూడా నిలిచిపోయినట్లు తెలిపారు. రైళ్లలోనే ప్రయాణికులు చిక్కుకుపోవడంతో సబ్‌వే స్తంభించిపోయినట్లు లిస్బన్‌కు చెందిన సబ్‌వే ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ మెట్రోపాలిటనో డేలిబ్బోవా తెలిపింది. బ్యాకప్ జనరేటర్లతో లిస్బన్ విమానాశ్రయం పనిచేస్తున్నదని పోర్చుగల్ టాప్ ఎయిర్ వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా విమానాల రాకపోకలలో తీవ్ర జాప్యం ఏర్పడినట్లు స్పెయిన్‌లో 46 విమానాశ్రయాలను నిర్వహిస్తున్న ఏఈఎన్‌ఏ వెల్లడించింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ఇంటర్‌నెట్, టెలిఫోన్ సర్వీసులకు కూడా అంతరాయం ఏర్పడింది. అత్యవసర సర్వీసులకు ఫిర్యాదు చేసేందుకు సైతం ప్రజలకు ఫోన్, నెట్ సౌకర్యం లేకుండాపోయింది. విద్యుత్తు లేకపోవడంతో అన్ని వ్యవస్థలూ స్తంభించిపోయాయని లిస్బన్‌లో నివసించే ఓ 23 ఏళ్ల అనువాద విద్యార్థిని తెలిపింది. ఏం జరుగుతోందో, ఎందుకు విద్యుత్తు నిలిచిపోయిందో తమకు ఏమీ తెలియడం లేదని ఆమె చెప్పింది. ట్రాఫిక్ లైట్లు పనిచేయకపోవడంతో రోడ్లన్నీ ట్రాఫిక్‌తో బీభత్సంగా ఉన్నాయని, పరిస్థితి భయానకంగా ఉందని ఆమె తెలిపింది. పోర్చుగల్‌లోని దవాఖానల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. విద్యుత్తు లేకపోవడంతో మిసెరికోర్డియా దవాఖానలో ముందు జాగ్రత్తగా ఆపరేషన్లను రద్దు చేశారు. ప్రయాణికుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆపరేషన్లను రద్దు చేసినట్లు పోర్చుగల్‌లోని 24 దవాఖానలను నిర్వహించే యూనియన్ ఆఫ్ పోర్చుగీస్ మిసెరికోర్డియాస్(యూఎంపీ) తెలిపింది. పోర్చుగల్, స్పెయిన్‌లోని అనేక మెట్రో స్టేషన్లను అధికారులు మూసివేశారు. సోల్ మెట్రో స్టేషన్‌తోసహా అనేక చోట్ల ఎలివేటర్లలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు అత్యవసర సర్వీసుల సిబ్బంది శ్రమిస్తున్నారు.

# క్రోమా షోరూంలో అగ్నిప్రమాదం



**ముంబై:** ముంబైలోని బాంద్రాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున బాంద్రా వెస్ట్‌లోని లింక్ స్క్వేర్ షాపింగ్ మాల్ బేస్‌మెంట్‌లో ఉన్న క్రోమా షోరూమ్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి షోరూమ్ మొత్తం వ్యాపించడంతో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. మంటలు క్రమంగా మాల్ మొత్తానికి విస్తరించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 12 ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసేందుకు రంగంలోకి దిగారు. ఉదయం 4.11 గంటలకు అగ్నిప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిందని ముంబై ఫైర్ బ్రిగేడ్ వెల్లడించింది. రెండు గంటల్లోనే మంటలు బిల్డింగ్ మొత్తానికి ప్రమాదకర స్థాయికి వ్యాపించాయన్నారు. జీప్లస్3గా ఉన్న షాపింగ్ మాల్ భవనంలో మొదటి మూడు అంతస్తుల్లో క్రోమా షోరూమ్ ఉన్నదని చెప్పారు. దీంతో మంటలు వేగంగా బిల్డింగ్ మొత్తానికి వ్యాపించాయని తెలిపారు. 12 మోటార్ పంపుల సాయంతో సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితోపాటు పోలీసులు సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని చెపారు.

## పహల్గాం ఉగ్రదాడి మృతులకుటుంబాలకు

# రూ.50 లక్షల పరిహారం

**ముంబయి, ఏప్రిల్ 29:** మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన ఆ రాష్ట్రపౌరులకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఆరుగురు మృతులకుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మంగళవారం వెల్లడించారు. దీంతోపాటు వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వనున్నట్లు వివరించారు. మంగళవారం మహారాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వీటికికూడా కేబినెట్ ఆమోదం. హడాస్‌పూర్ నుంచి యావత్‌మల్ మధ్య రాష్ట్ర రహదారిని ఆరువరుసలుగా విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. షిప్ యార్డ్, షిప్ రీసైక్లింగ్ అభివృద్ధి పనులకు ఓకే చెప్పింది.

# రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం: 22 మంది మృతి

**బీజింగ్, ఏప్రిల్ 29:** చైనాలో విషాదం చోటుచేసుకుంది. లియోనింగ్ ప్రావిన్స్‌లోని లియోయాంగ్ నగరంలో మంగళవారం ఒక రెస్టారెంట్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 22 మంది మృతిచెందారు. మధ్యాహ్నం 12.25 గంటలసమయంలో రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 22 మంది మృత్యువాతపడగా మరో ముగ్గురికి గాయాలైనట్లు అక్కడి మీడియా ప్రకటించింది. ఈ ప్రమాదానికి కారణాలుమాత్రం ఇంకా తెలియరాలేదు. ఈఘటనపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌స్పందించారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు చికిత్స అందించాలని ఆయన ఆదేశించారు. ఈనెలలోనే చైనాలో ఈప్రమాదం రెండో అతిపెద్ద అగ్నిప్రమాదం. ఈనెలలోనే 9న నార్త్‌చైనాలోని హెబీ ప్రావిన్స్‌లోని ఓనర్సింగ్‌హోమ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 20 మంది వృద్ధులు మృతిచెందారు. చెంగ్డూ నగరంలోని లాంగ్హువా కౌంటీలోని నర్సింగ్‌హోమ్‌లో మంటలు చెలరేగిన సమయంలో 39 మంది వృద్ధులు భవనంలో ఉండగా 20 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన అప్పట్లో విషాదాన్ని రేకెత్తించింది.



# ఎన్‌కౌంటర్‌లో హతమైన ఉగ్రవాదిఫోన్‌లో మూసా ఫొటో

**శ్రీనగర్, ఏప్రిల్ 29:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతలోభాగంగా గతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన ఒక ఉగ్రవాదినుంచి స్వాధీనంచేసుకున్న ఫోన్‌నుంచి పహల్గాం మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మూసా ఫోటో బయటపడింది. బైసరన్‌లోయ ఉగ్రదాడిలో పాల్గొన్న విదేశీ ఉగ్రవాదులు జమ్ముకాశ్మీర్‌లోకి చాలాకాలం క్రితమే ప్రవేశించినట్లు దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి. సుమారు ఏడాదిన్నర క్రితమే ఒక ఉగ్రబృందం సాంబా కథువాలమధ్య సరి హద్దు కంచెను కత్తిరించింది. ఈ బృందంలో పహల్గాం దాడిలో పాల్గొన్న అలిభాయ్ అలియాస్ తాలా, హసీమ్ ముసా అలియాస్ సులేమానీలు ఉన్నట్లు తేలింది. అప్పటి నుంచి వీరు పలుదాడుల్లో పాల్గొన్నారు. దీనితోనే చొరబాట్ల అంశం దర్యాప్తులో కీలకం అయింది. బిఎస్ఎఫ్ సీనియర్ అధికారిపై హోంశాఖ ఇందుకు సంబంధించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఆర్మీ, రాష్ట్రీయ రైఫిల్స్ బృందాలు అనంత్‌నాగ్‌లోని పర్వతశ్రేణుల్లో గాలింపును ముమ్మరంచేసాయి. సాంకేతిక ఆధారాలు, స్థానిక జాతుల సహకారంతో ఈవేట సాగుతోందని అధికారులు వెల్లడించారు.



30-4Pg6exHMNWJQE.qxd:30-4Pg6exHMNWJQE.qxd 01/01/01 5:42 AM Page 1



# సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి: మంత్రి సవిత

**విజయవాడ.ఏప్రిల్29,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్రమోడి పర్యటనను విజయవంతం చేద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో కూటమి నాయకులతో మంగళవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, అయితాబత్తుల ఆనందరావుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే రెండో తేదీన లక్ష కోట్ల రూపాయలతో చేపట్టనున్న అమరావతి రాజధాని పనులకు ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోడికి ఘన స్వాగత పలుకుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. మైలవరం నియోజక వర్గంలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ప్రధాని పర్యటనను విజయం చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఏపీ అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడి అండదండలు అందిస్తున్నారన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అమరావతి రాజధాని అని అన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారమందిస్తోందన్నారు. 2014 రాష్ట్ర విభజన తరవాత ఏపీ రాజధాని లేకుండా అయిపోయిందన్నారు. అమరావతి ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా 34 వేల ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారని, వారి త్యాగం మరువలేనిదని ధన్యవాదాలు తెలిపారు. ఆనాడు అమరావతి నిర్మాణానికి అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన జగన్... తరవాత పనులను అడ్డుకున్నారన్నారు. జగన్ అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడన్నారు. ఆయన అసమర్థ పాలనతో విసిగివేశారిన ప్రజలు...సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి జై కొట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడి సహకారంతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఏపీపై ప్రధాని నరేంద్రమోడి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఆయన సహకారంతో అమరావతి రాజధాని పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఈ నెల రెండో తేదీన అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి పీఎం నరేంద్రమోడి రాష్ట్రానికి వస్తున్నారన్నారు. ఆయనకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలకాలన్నారు. ఇందుకోసం మైలవరం నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో కూటమి నాయకులు, ప్రజలు తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోడి రాక ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పండగలాంటిదని ఎంపీ కేశినేని చిన్ని అన్నారు.



ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తోందన్నారు. పోలవరం, రాజధాని అమరావతి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, విశాఖ పరిశ్రమకు ఆర్థిక సాయం, రైల్వే జోన్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు పీఎం నరేంద్రమోడి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. అమరావతి అభివృద్ధి చెందితే, మైలవరం నియోజక వర్గానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఏపీకి ఎంతో మేలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీకి మైలవరం పెట్టనికోటన్నారు. నియోజక వర్గం నుంచి మోడి పర్యటనకు 25 వేల మంది తరలిరావడం ఖాయమని ఎంపీ తెలిపారు. రాజధాని అభివృద్ధితోనే మైలవరం కూడా ప్రగతిపథం దూసుకుపోతుందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# తూట్రాళ్లపల్లి వద్ద మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు

**అనంతపురం, ఏప్రిల్ 29 (ప్రభాత వార్తా బ్యూరో)** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి (వైసీపీ ), జేసీ ప్రభాకర్ రెడ్డి (టిడిపి) వర్గాల మధ్య మళ్ళీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. పెద్దవడుగూరు మండలం మండలం కండ్ల గూడూరు లో ఒక వైసీపీ నాయకుడు ఏర్పాటుచేసిన విందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళుతుండగా పోలీస్ అడ్డుకున్నారు. అదే ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి వస్తున్నాడని పోలీసులు చెబుతూ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అడ్డుకోవడం, డిన్నర్ కి వెళ్ళకుండా వెనక్కి పంపడం వివాదమైంది. పోలీసులతో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వాగ్వివాదానికి దిగి నిరసన చేయాల్సి వచ్చింది. ఈ సమయంలో అనంతపురం లో ఆర్డిటికీ మద్దతుగా అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఒక కార్యక్రమంలో పాల్గొని పెద్దవడుగూరు మండలానికి వచ్చాడు. జేసీ గూడ తిరుగు ప్రయాణంలో కండ్ల గూడూరు కు రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి . పెద్దవడుగురు మండలం దిమ్మగుడిలో జెసి వాహనాలు వెళ్లకుండా పోలీసులు కట్టెలు అడ్డంపెట్టినట్లు సమాచారం. తూట్రాళ్ల పల్లె వద్ద నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పోలీసులు వెనక్కి పంపడంలో ఆయన చివరకు ఎల్లనూరు మండలం మండలం తిమ్మంపల్లికి వెళ్లినట్లు తెలిసింది.. ఆ తర్వాత పెద్దవడూరు మండలం దిమ్మ గుడి నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పెద్దపప్పూరు మండలం మీదుగా తాడపత్రి పట్టణానికి వెళ్లినట్లు సమాచారం. తాడపత్రి నియోజకవర్గంలో గత రెండు వారాలుగా ప్రశాంతంగా ఉన్న వాతావరణం మళ్లీ తీవ్ర రూపం దాల్చింది. దీంతో వైసిపి ,టిడిపి వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం నియోజకవర్గంలోని యాడికి మండలంలో పర్యటించారు. నగరూరు గ్రామంలో వైసీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డి ఇంటిలో కొద్దిసేపు గడిపారు.

అక్కడ నుంచి వైసిపి నాయకుడు ఏర్పాటు చేసే విందుకు ఆ గ్రామస్తులు ఆహ్వానం మేరకు కండ్ల గూడూరు గ్రామానికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్తుండగా దారి మధ్యలో తూట్రాళ్లపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. కండ్ల గూడూరుకు వెళ్ళవద్దు

అని పోలీస్ అధికారులు హుకుం జారీ చేశారు. దీంతో ఆయన నిరసన వ్యక్తం చేస్తూ అక్కడే ఉన్న వంతెన మీద సుమారు ఎక్కువసేపు వైసిపి కార్యకర్తలతో కలిపి బైఠాయించారు.

# ఆర్డీటీకి అండగా మేమున్నాం..

## - ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



మాంఛో ఫెర్రర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తదితరులు

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగిపోయిన అంశం నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను కలిశారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఆర్డీటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మాంఛో ఫెర్రర్‌ను కలిసి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) రెన్యూవల్ కాకపోవడంపై చర్చించారు. గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలన్నింటిని తెలుసుకున్నారు. ఆర్డీటీలో ఇప్పటి వరకు నిధులు లేని కారణంగా ఆగుతున్న సేవా కార్యక్రమాలు గురించి ఆరా తీశారు. ఆర్డీటీ సంస్థ జిల్లాకు ఒక వరం లాంటిందని ఈ విషయంలో సంస్థకు మేము అండగా ఉంటామని మాంచోతో దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇప్పటికే జిల్లా ఎమ్మెల్యేలంతా చర్చించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుని కలుస్తున్నట్టు వివరించారు. మే 2న ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఆయన దృష్టికి ఆర్డీటీ అంశాన్ని తీసుకెళ్తామని దగ్గుపాటి అన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయి ఆ సంస్థ నిధులు యధావిధిగా వచ్చే వరకు తాము విశ్రమించమని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.ఎం. బాషా టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలి -బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని, మే 2న ప్రధాని నరేంద్రమోడి సభను విజయవంతం చేసేందుకు ప్రతి నియోజకవర్గం నుండి వేలాదిగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కూటమి కార్యకర్తలు, నేతలు తరలిరావాలని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మం త్రి సవిత పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్ఎల్ఎస్ కళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం స్థానిక ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఏర్పాటుచేసిన పార్టీ సమావేశానికి మంత్రి సవిత ముఖ్యఅతిధిగా విచ్చేశారు. జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే-మాదిగ కార్పొరేషన్ చైర్మన్, ఉండవల్లి శ్రీదేవి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అతిధులుగా పాల్గొన్నారు. గత ఐదేండ్లుగా ప్రజలు పడిన కష్టాలను గుర్తుచేసుకుని సిఎం చంద్రబాబునాయుడు కసిగా అమరావతి పునర్నిర్మాణ పనులు చేపడుతున్న సందర్భంలో నియోజకవర్గం నుండి టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు 20 వేల మందికి తగ్గకుండా హాజరుకావాలని విజ్ఞప్తిచేశారు. నేతలు నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్, ఉండవల్లి శ్రీదేవి కూడా ప్రసంగిస్తూ ప్రధాని సభను జయప్రదం చేయాలని ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌ను కృష్ణా జిల్లా కేంద్ర సహకార పరపతి బ్యాంక్ చైర్మన్‌గా సిఎం చంద్రబాబునాయుడు నియమించటం పట్ల కూటమి నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేస్తూ మంగళవారం ఆయన నివాసంలో కలుసుకుని ఘనంగా సన్మానించారు. అతి త్వరలో ఆప్కాబ్ చైర్మన్ స్థానాన్ని సిఎం చంద్రబాబు కల్పిస్తారని నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తంచేస్తూ రఘురామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నాయకులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజ, సాయిప్రసాదు, కట్టా వెంకటనరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, ఆచంట సునీత, కన్నెబోయిన రామలక్ష్మి, మేకా వెంకటేశ్వర్లు, వడ్లమూడి రాంబాబు, సీతారామయ్య, పలువురు బిజెపి, జనసేన నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బొబ్బిలి మున్సిపల్ ౖచెర్మన్ ఖాతా టీడీపీ వశం

**బొబ్బిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** నెలరోజులుగా బొబ్బిలి మున్సిపల్ ౖచెర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సొంతగూటి కౌన్సిలర్లే జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎక్స్ అఫీషియో సభ్యులు ఆర్‌విఎస్‌కే రంగారావుతో పాటు పదిమంది వైసిపి కౌన్సిలర్లు పదిమంది టిడిపి కౌన్సిలర్లు కలిసి ప్రొసైడిరగ్ ఆఫీసర్ ఆర్డీవో రామ్మోహన్ రావు అధ్యక్షతన చేతులెత్తే కార్యక్రమం నిర్వహించారు వీరందరినీ లిఖితపూర్వకంగా సంతకాలు తీసుకొని ఆర్డిఓ అవిశ్వాస తీర్మానం ప్రకటించారు. మాజీ ౖచెర్మన్‌తో కలిసి 9మంది వైసీపీ కౌన్సిలర్లు హాజరై ఆర్డీవో ప్రకటించిన వెంటనే వెనుతిరిగి వెళ్లిపోయారు. నెల రోజులుగా జరుగుతున్న ఉత్కంఠ ముగిసింది. చక్రం తిప్పిన బేబీ నాయన టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నిక ఎప్పుడు జరుగుతుందో గెజిట్ వచ్చిన తర్వాత తెలుస్తుందని ఆర్డిఓ తెలిపారు.

# పాక్‌కు అనుకూలరీతిలో మాట్లాడితే అక్కడికే వెళ్ళిపోండి : పవన్‌కళ్యాణ్

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** మత ప్రాతిపదికన 26 మందిని చంపిన పాకిస్థాన్‌కు అనుకూలరీతిలో మాట్లాడటం సరికాదని,అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్ళిపోవాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. మత ప్రాతిపదికన చంపడం సరికాదన్నారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మంగళగిరి సికె కన్వెన్షన్ హాలులో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉగ్రవాదం,హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్నారు. కాశ్మీర్,భారత్‌లో భాగమని,ఇలాంటి విషయాలపై ఓట్లు,సీట్లు కోసం మాట్లాడకూడదని చెప్పారు. కశ్మీర్ భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు కుటుంబానికి పార్టీ తరఫున రూ.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. సత్యం మాట్లాడాలంటే చాలా ధైర్యం కావాలని చెప్పారు. చనిపోయిన మధుసూదన్‌రావు ఎవరికి హాని చేశారని కుటుంబాన్ని తీసుకొని కశ్మీర్‌కు వెళ్తే చంపేశారని పవన్ అన్నారు. కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని అలానే ఉగ్రవాదులు గుర్తింపుకార్డు అడిగి కాల్చి చంపారు మధు భార్య చెప్పారని పవన్ తెలిపారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటేనని పవన్ తెలిపారు. ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలని అన్నారు. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలని మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని పవన్ కల్యాణ్ అన్నారు. కశ్మీర్‌లో జరిగితే ఆ ప్రకంపనలు మనకు తగిలాయని సరిహద్దు నియంత్రణ వద్ద విధులు చాలా కష్టమని అన్నారు. ఉగ్రవాదులను ఎలాంటి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని వివరించారు.



భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ఉగ్రవాదుల ఏరివేతలో ప్రతి ఒక్కరూ ఎన్డీయేకు మద్దతుగా నిలవాలి. దేశంలో సహనం ఎక్కువైంది అతి సహనం మంచిది కాదు. కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉండాలి. ఇప్పటికైనా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. తప్పు జరిగినప్పుడు తప్పు అని చెప్పాలి. ముస్లింలపై వివక్ష చూపిస్తే ఇంతమంది ఇక్కడ ఎలా ఉంటారు. శరణార్థులు దేశానికి అదనపు భారం.

# తిరుపతిలో భవనం నిర్మాణ కార్మికులు దుర్మరణం

**తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరం శివార్లలోని మంగళం తుడ క్వార్టర్స్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఐదంతస్థుల భవనంపై నండి జారిపడి ముగ్గురు కూలీలు దుర్మరణం చెందారు. మరో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఐదవఅంతస్థులో కర్రకు కట్టిన తాడు తెగిపోవడంతోనే ప్రమాదశాత్తు ఈ విషాదసంఘటన మంగళవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు....తిరుపతి మంగళం క్వార్టర్స్‌లో విశ్రాంత ఉపాధ్యాయుడు ఆండాళయ్య మూడంతస్థుల భవన నిర్మాణం కోసం తుడ అనుమతి పొందాడు. ఈ భవనం నిర్మాణం కోసం ఓ కాంట్రాక్టర్‌తో నిర్మాణ పనులు చేయిస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా ఐదంతస్థుల భవనం నిర్మాణం చేపట్టాడు. ప్రతిరోజులాగే మంగళవారం ఉదయం కూడా నెల్లూరుజిల్లా పెళ్ళకూరు మండలంకు చెందిన భవన కార్మికులు బడితోట శ్రీనివాస్(39), ఒంగోలుకు చెందిన శ్రీకాళహస్తిలో ఉంటున్న కె.శ్రీనివాసులు(37),కె.వసంత్(35)తో బాటు మరో ముగ్గురు కార్మికులు ఐప అంతస్థులో భవనం స్లాబ్ నిర్మిస్తున్నారు. ఈ పనులకోసం కర్రసాయంతో తాడును కట్టుకుని ఉన్నారు. పనులు చేస్తుండగా ఉన్నఫళంగా కర్రజారిపోవడంతో క్రిందపడ్డారు. ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ విషాద సంఘటనకు అక్రమనిర్మాణమే కారణంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ గుర్తించారు. దీనికి కారణమైన కార్యదర్శిని సస్పెన్షన్ చేశారు. ఈఒపిఆర్‌డికి నోటీసులు ఇచ్చారు. సమాచారంఅందుకున్న అదనపు ఎస్పీ రవిమనోహరచారి, తిరుచానూరు సిఐ సునీల్‌కుమార్,పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మృతదేహాలను తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు.

# జత్వానీ కేసులో ఐపీఎస్‌ల పిటిషన్ల విచారణ మే 1కి వాయిదా

## -హైకోర్టులో పీఎస్ఆర్ పిటీషన్

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటి కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు తమపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఐపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా,విశాల్‌గున్ని,అప్పటి ఏసిపి కె.హనుమంతరావు దర్యాప్తు అధికారి(ఐవో) ఎం.సత్యన్నారాయణ హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటీషన్లపై విచారణ మే 1వ తేదీకి వాయిదా పడింది. సీఐడి తరపున పీపీ లక్ష్మీనారాయణ సమయం కోరడంతో విచారణను వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ ఈ కేసులో నిందితునిగా ఉన్న ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును తాజాగా అరెస్ట్ చేసి రిమాండుకు పంపారన్నారు. పిటీషనర్లవిషయంలో తొందరపాటు చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. తదుపరి విచారణ వరకు స్టే విధించాలన్నారు. హైకోర్టుకు ఇటీవల ఏజీ ఇచ్చిన హామీకి భిన్నంగా సిఐడీ వ్యవహరిస్తోందన్నారు. దీనిని న్యాయమూర్తి స్పందిస్తూ,ఏజీ గతంలో ఇచ్చిన హామీ పిటీషనర్లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. హైకోర్టులో తదుపరి విచారణలోపు దర్యాప్తు నిమిత్తం పిటీషనర్లను విచారణకు పిలవబోమని, దర్యాప్తు పూర్తి చేసి అభియోగపత్రం దాఖలు చేయడానికి కొంత సమయంలో పడుతుందని మాత్రమే ఏజీ గతంలో కోర్టుకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని మే 1 వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంటూ విచారణను వాయిదా వేశారు. మరో వైపు తనపై ఇదే కేసును కొట్టేయాలని కోరుతూ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు హైకోర్టులో పిటీషన్ వేశారు.

# ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి సహకరించండి

## -కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై టి.జి భరత్ చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నోడ్స్ హైదరాబాద్ బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్ నోడ్, చెన్నై బెంగుళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నోడ్‌లకు రైల్ కనెక్టివిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతిపత్రం అందజేశారు ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వే స్టేషన్ నుండి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వే లైన్ అభివృద్ధి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కిలో మీటర్లు అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పాటు కృష్ణపట్నం రైల్వే స్టేషన్ నుండి ఓబులవారిపల్లె కృష్ణపట్నం సెక్షన్ నుండి కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 12 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్ మరియు కృష్ణపట్నం నోడ్‌లను ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులతో స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి అభివృద్ధి చెందితే 4 లక్షలకుపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయనని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులతో సహా సుమారు రూ. 55,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు.



# వివేకానంద హత్యకేసులో నిందితుల బెయిల్ పిటిషన్‌ను వాయిదా వేసిన సుప్రీం కోర్టు

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మంజూరైన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని అవినాశ్ రెడ్డి తరపు న్యాయవాదులు సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన ధర్మాసనం సానుకూలంగా స్పందించింది. కౌంటర్ దాఖలుకు సమయం ఇస్తూ, తదుపరి విచారణను జులై చివరి వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, అప్పటికి తన పదవీకాలం ముగియనున్నందున, ఈ కేసు విచారణను వేరొక ధర్మాసనానికి బదిలీ చేసే అవకాశం ఉందని జస్టిస్ ఖన్నా సూచనప్రాయంగా తెలిపారు. విచారణ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తాజా దర్యాప్తు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. సీబీఐ అధికారి రాంసింగ్‌తో పాటు వివేకా కుమార్తె సునీతారెడ్డి, ఆమె భర్తపై గతంలో నమోదైన కేసు పూర్తిగా కక్షసాధింపు చర్య అని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఇద్దరు పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ఎంపీ అవినాశ్ రెడ్డే ఈ కేసును బనాయించారని ఆరోపించింది. అవినాశ్ రెడ్డి బెయిల్‌పై బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్షులను ప్రభావితం చేయడం లేదా బెదిరించడం వంటివి చేస్తారనడానికి ఈ ఘటనే నిదర్శనమని ప్రభుత్వం తరపు న్యాయవాదితో పాటు, సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. అందువల్ల అవినాశ్ రెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం, విచారణను వాయిదా వేసింది.

# సిబిఐ వలలో రైల్వే డిఓఎం

## - సోలాపూర్,హైదరాబాద్,గుంతకల్లులలో సోదాలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 29,ప్రభాతవార్త** అవినీతి ఆరోపణలపై దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో డిఓఎంగా పనిచేస్తున్న ఓ అధికారిని మంగళవారం సిబిఐ అరెస్టు చేసింది. వివరాల్లోకి వెళితే : దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, చీఫ్ కంట్రోలర్‌ల నియామకాలకు సంబంధించి భారీఎత్తున లంచం డిమాండ్ చేసినట్లు సిబిఐకి ఫిర్యాదులు వెళ్లడంతో సదరు అధికారిపై నిఘా ఉంచినా సిబిఐ బృందం మంగళవారం సదరు అధికారి నుండి రూ.40వేలు నగదు, యుపిఐ రూపంలో మరో 1.25లక్ష లరూపాయలు కలిపి మొత్తం రూ.1.65లక్షలను సదరు అధికారి నలుగురు అభ్యర్థుల నుండి తన కుమారుడి బ్యాంకు ఖాతాలో బదలాయించినట్లు సిబిఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

ఇదిలా ఉండగా సదరు అధికారి కుమారుని బ్యాంకు ఖాతాలో రూ.31,62,500లు నగదు ట్రాన్‌సెక్షన్ జరిగినట్లు సిబిఐ గుర్తించింది. ఇందులో భాగంగా సోలాపూర్,హైదరాబాద్, గుంతకల్లులలో సోదాలు నిర్వహిస్తుంది. ఇందుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిబిఐ వివరించింది.

# ‘ద సిబిఎన్ వే ప్రిన్సిపిల్స్ ఆఫ్ విజనరీ లీడర్షిప్ ’పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు’




**విజయవాడ ఏప్రిల29,ప్రభాతవార్త ప్రతినిధి:** “ద సీబీఎన్ వే ప్రిన్సిపిల్స్ ఆఫ్ విజనరీ లీడర్షిప్ ”పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఇన్ఫోలోబ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పసలపూడి సత్యేంద్ర రచించిన ఈ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు సచివాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. చంద్రబాబు 75 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని ఆయన విద్యాభ్యాసం, రాజకీయ నేపథ్యం, చేపట్టిన ప్రాజెక్టులు, ఐటీ పాలసీ, ఈగవర్నెన్స్, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు, వృద్ధిరేటు పెరుగుదలకు తీసుకున్న చర్యలు, పీపీపీ విధానం, వ్యవసాయంలో సాంకేతికతను తెచ్చి రైతుల ఆదాయం పెంపుదల, బుడమేరు వరదల సమయంలో టెక్నాలజీ వినియోగించి బాధితులను ఆదుకున్న ఘటనలు, విజన్ 2020, విజన్ 2047 వంటి వాటి గురించి పుస్తకంలో సత్యేంద్ర వివరించారు. మొత్తం 3 విభాగాలుగా 15 అధ్యాయాల్లో పుస్తకాన్ని రచించారు. చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ కంపెనీల కారణంగా కాకినాడకు చెందినతాను హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం పొందినట్లు సత్యేంద్ర వివరించారు. అవకాశాలను అందిపుచ్చుకుని తాను మేనేజింగ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగినట్లు సత్యేంద్ర తెలిపారు.

# ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పూర్తి.

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోదీ హాజరయ్యే సభకు భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా వేదిక వద్దకు చేరుకునేలా 11 మార్గాలను సిద్ధం చేశామని మంత్రి నారాయణ తెలిపారు. 11 చోట్ల వాహనాల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రయాణానికి ఇబ్బంది లేకుండా రూట్‌మ్యాప్‌ను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అలాగే ట్రాఫిక్ జామ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారని వివరించారు. ప్రధాని మోదీ సభ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు ఆదివారం ఉండవల్లిలోని నివాసంలో అధికారులు, మంత్రుల ఉన్నత స్థాయి కమిటీతో సమీక్షించారు. సమావేశ వివరాలను మంత్రి నారాయణ వివరించారు షెడ్యూల్‌లో స్వల్పమార్పులు: ప్రధాని రాకకు సంబంధించి షెడ్యూల్‌లో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల ప్రజలూ తరలి రానున్నారని సుమారు 5 లక్షల మంది సభకు హాజరవుతారని తెలిపారు. అందుకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేయాలని, సభకు వచ్చే వారెవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను సీఎం ఆదేశించారని తెలిపారు. సభ జరిగే రోజు సాయంత్రం వాతావరణంలో స్వల్పంగా మార్పులు ఉండొచ్చనే సమాచారం ఉందని ఒకవేళ జల్లులు పడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా సీఎం చంద్రబాబు సూచనలు చేశారని మంత్రి వివరించారు. 2వ తేదీ మధ్యాహ్నం 3:25 గంటలకు సచివాలయం హెలిప్యాడ్ వద్దకు ప్రధాని చేరుకుంటారు.

## నేటితో ముగియనున్న టెట్ దరఖాస్తు గడువు

### ఇప్పటి వరకు 1,34,011 దరఖాస్తులు

జూన్ 15నుంచి 30 వరకు పరీక్షలు, జులై 22న ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) దరఖాస్తుల గడువు నేటి(బుధవారం- ఏప్రిల్30)తో ముగియనుంది. ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం వరకు 1,34,011 దరఖాస్తులు వచ్చినట్లు టెట్-2025 ఛైర్పర్సన్, పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 1,35,745 మంది ఫీజు చెల్లించగా వారిలో 1,34,011 మంది తమ దరఖాస్తులను అప్లోడ్ చేశారు. పేపర్-1కి 38,577 మంది ఫీజు చెల్లించగా వారిలో 38,068 మంది దరఖాస్తు చేశారు. పేపర్-2కి 83,459 మంది ఫీజు పే చేయగా అందులో 82,433 మంది దరఖాస్తు చేశారు. ఇక రెండు పేపర్లకి 13,709 మంది ఫీజు చెల్లిస్తే వారిలో 13,510 మంది దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేశారు. టెట్ నోటిఫికేషన్ను ఈ నెల 11న ప్రభుత్వం జారీ చేయగా 15 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. నేటితో గడువు ముగియనుంది. పేపర్-1, పేపర్-2కి రూ.750గా పరీక్ష ఫీజును నిర్ణయించారు. రెండు పేపర్లు రాయాలనుకునే వారు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 15నుంచి 30 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో పరీక్షలను నిర్వహించనున్నారు. ఎడిట్ ఆప్షన్ ఉన్నందున ఇప్పటి వరకు పేపర్-1లో 1256మంది, పేపర్-2లో 2305 మంది, రెండు పేపర్లకి 477 మంది కలిపి మొత్తంగా 4038 మంది తమ దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. జులై 22న ఫలితాలను విడుదల చేయనున్నట్లు నోటిఫికేషన్లో వెల్లడించారు.

## నేటితో ముగియనున్న ఎల్ఆర్ఎస్ గడువు

### సాంకేతిక సమస్యలతో ఆందోళన చెందుతున్న దరఖాస్తు దారులు

గడువు పెంచేది లేదని స్పష్టం చేసిన రెవెన్యూ మంత్రి

హైదరాబాద్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ముఖ్య విజ్ఞప్తి. బుధవారంతో ముగియనుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన గడువును కూడా పెంచబోమని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో ఈ ఒక్క రోజే గడువు మిగిలి ఉండటంతో ఇప్పటికీ ఉన్న అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా దరఖాస్తులు మాత్రం పరిష్కారం కావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీతో అవకాశం ఇవ్వగా స్థల యజమానులు మాత్రం ఆప్షన్ చేసినప్పుడు చిక్కులు కనిపిస్తున్నాయి. లేఅవుట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారులకు రూ.25వేల నుంచి రూ.లక్షల్లో ఫీజు అనేది వస్తుంది. ఈ మొత్తాన్ని చెల్లించేందుకు యజమాని ముందుకు వస్తుండగా ఆ అర్జీలకు రకరకాల కొర్రీలు చూపుతుండటంతో నానా అవస్థలు పడుతున్నారు. వాస్తవానికి ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు అన్ని పత్రాలతో వెబ్సైట్లో అప్లోడ్ చేసిన తర్వాత ఎల్1 అధికారికి వెళతాయి. ఇక్కడ పరిశీలన, పత్రాలు అప్లోడ్ చేసిన తర్వాత ఎల్2కు వెళ్తాయి. ఎల్2లో మళ్లీ ఏదైనా జరగాల్సి ఉండగా వీరు లాగిన్లో మళ్లీ ఎల్1లో పెండింగ్ అని చూపిస్తున్నాయి. అయితే అన్ని సవ్యంగా ఉన్న దర ఖాస్తులు ఫీజు చెల్లించిన వారిలో కొందరికి ఇజిఆర్ఎస్ పెండింగ్ సూచి స్తోంది. ఫీజు చెల్లించిన అనంతరం ఇరిగేషన్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అన్ని పత్రాలు తీసుకు వచ్చి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్పన్నీ పూర్తయితే మళ్లీ ఎల్1 పెండింగ్ వస్తోంది. ఫీజు కట్టిన దరఖాస్తులు వెబ్సైట్ లో అసలు కనిపించడం లేదు. అవి ఎక్కడ ఉన్నాయనే విషయం కూడా దరఖాస్తు దారులకి తెలియక పోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు.



## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ను ప్రారంభించిన శ్రీచైతన్య స్కూల్

హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: శ్రీచైతన్య స్కూల్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ను మంగళవారం శ్రీచైతన్య స్కూల్, గోరంట్ల, విజయవాడలో పెనమలూరు నియోజకవర్గ ఎంఎల్ఏ బోడే ప్రసాద్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ విజయవాడ జోన్ ఈజీఎం మురళీ కృష్ణ, నెల్లూరు జోన్ ఏజీఎం శ్రీకాంత్, రాజమండ్రి ఏజీఎం పార్థసారథి, కాకినాడ ఏజీఎంలు సురేశ్, చిన్మయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జోన్స్ నుండి 1392 మంది శ్రీచైతన్య విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడానికి వచ్చారు. వాలీబాల్, త్రోబాల్, షటిల్ బాడ్మింటన్, 100మీటర్ల పరుగు, షాట్పుట్ వంటి ఆటలలో పోటీలు 29, 30 తేదీలలో జరుగుతాయని తెలిపారు. దానికిముందు బ్రాంచి స్థాయిలో జరిగిన ప్రాథమిక స్థాయి క్రీడా పోటీలలో 298 బ్రాంచిలనుండి 221403 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరినుండి బ్రాంచికి 110 మంది విద్యార్థుల చొప్పున 32780 మందిని ఎంపిక చేసి వారికి జోనల్ స్థాయి పోటీలను నిర్వహించగా వారిలో 1392 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. శ్రీచైతన్య స్కూల్ నాణ్యమైన, మెరుగైన విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ తమ విద్యార్థులను వారికి ఇష్టమైన క్రీడాంశాలలో శిక్షణనిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, విద్యార్థుల, తల్లిదండ్రుల మన్ననలను పొందుతోంది. శ్రీచైతన్య స్కూల్ విజయవాడ జోన్ ఛార్జీలు, పిఆర్ఓ పర్సన్ రాజశేఖర్, జోనల్ అకడెమిక్ కోఆర్డినేటర్లు, జోనల్ పిజిటీలు, ప్రిన్సిపాల్స్, డీన్స్, వైస్ ప్రిన్సిపాల్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ ఈ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జలవిజ్ఞాన నిధి విద్యాసాగర్ రావు: కేటీఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్29: సాగునీటిరంగ నిపుణులు ఆర్ విద్యాసాగర్ రావు వర్ధంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న వివక్షను, జల దోపిడీని ప్రజలకు అర్థమయ్యే భాషలో సులువుగా వివరించిన మేధావి మన విద్యాసాగర్ రావు అని కొనియాడారు. తెలంగాణ జనహృదయాల్లో ఒక జలవిజ్ఞాన నిధిగా, నిత్య సాగునీరుగా నిలిచిపోయిన వారు సాగునీటి రంగంలో చేసిన కృషి అనితరసాధ్యం. కృష్ణా,గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటా కోసం వారి చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యాసాగర్ రావు మరణం తర్వాత కేసీఆర్ ప్రభుత్వం, ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా డిండి ఎత్తిపోతల పథకానికి ఆయన పేరు పెట్టింది. విద్యాసాగర్ రావు జన్మస్థలం జాజిరెడ్డిగూడెంలో ఆయన పేరు మీద ఒక సబ్మార్కెట్ యార్డును నిర్మించింది అని కేటీఆర్ గుర్తు చేశారు.

## ఎన్డిసిఎ నివేదికలో అవినీతి జాడే లేదు

### ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలే: హరీశ్రావు కౌంటర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్29: కాళేశ్వరంపై ఎన్డీసీఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి మాట్లాడినవన్నీ అబద్ధాలేనని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదని పేర్కొన్నారు.



రాష్ట్రమంతటా బిఆర్ఎస్ రజతోత్సవ సభ,కేసీఆర్ ప్రసంగంపైన చర్చ జరుగుతోందనే ఆక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తు న్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారిం దని వ్యాఖ్యానించారు. కాళేశ్వరంపైన ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్పై హరీశ్రావు స్పందిస్తూ పలువురు నేతలతో కలిసి తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కౌంటర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ నోట్స్ విడుదల చేశారు. ఉత్తమ్ ప్రసంగంలో సంగతి లేదు, సబ్జెక్ట్ లేదు, సారం లేదు. తీరా చూస్తే ఈ సారి కూడా ప్రెషర్ అయినట్లు లేదు అని పేర్కొన్నారు.

# త్వరలోనే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు

### అంబర్ పేటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసుకుంటామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి శ్రీ రమణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ఎంపిసి సెక్రెటరీ విశ్వనాథ్, ఎంపిసి సెక్రటరీ, ఎమ్మెల్యే విష్ణునాథ్ తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి వి.హనుమంతరావు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి అమలు చేస్తున్నామని వివరించారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రాజ కీయ, ఉపాధి ,విద్య అవకాశం కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణకు జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ చేస్తున్న ప్రయత్నంలో భాగస్వాములుకావాలన్నారు. హనుమంతరావు కోరిన విధంగా త్వరలోనే అంబర్ పేట్ లో గౌతు లచ్చన్న ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు మాట్లాడుతూ.. పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగిందని, గత ఐదు సంవత్సరాల పోరాట ఫలితంగా అంబర్ పేట్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు . ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బతుకమ్మ కుంటను భూ కబ్జాదారుల నుంచి కాపాడుకోవడంతో పాటు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఏఐసిసి సెక్రెటరీ



మంగళవారం రాత్రి శ్రీ రమణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో వివిహెచ్ తదితరులున్నారు

విశ్వనాథన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ , సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ ఎమ్మెల్యే కమలాకర్, ఇందిరా శోభన్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్,టిపిసిసి కార్యదర్శి సంభుల శ్రీకాంత్ గౌడ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ రామ్మోహన్, గడ్డం శ్రీధర్, కోటం అనిల్, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలంలో 1.31 కోట్ల ఎకరాల్లో పంటలు

### వానాకాలం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ

హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: తెలంగాణలో వానాకాలం సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 1.31 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు వానాకాలం సీజన్ లో పంటల సాగుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ఖరారు చేసింది. ఇందులో 66.80లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. ఆదే విధంగా రెండో ప్రధాన పంటగా 50లక్షల ఎకరాల్లో పత్తి సాగును చేపట్టాలని నిర్ణయించింది. ఇక మొక్కజొన్నలు 6 లక్షల ఎకరాల్లో, కంది పంట 5.10 లక్షల ఎకరాల్లో సాగవుతుందని లెక్కకట్టింది. వీటితో పాటు, మిర్చి 1.90 లక్షల ఎకరాలు, సోయా చిక్కుడు 9 లక్షల ఎకరాలు, పెసర్లు 65 వేల ఎకరాలు, మినుములు 28వేల ఎకరాల్లో సాగు చేయాలని నిర్ణయించింది. అలాగే వేరుశనగ 26 వేల ఎకరాలు, నువ్వులు 650 ఎకరాలు, పొద్దు తిరుగుడు 150 ఎకరాలు, కుసుమలు 3,600 ఎకరాల్లో సాగు కావచ్చని వ్యవసాయశాఖ గణాంకాలు వేస్తోంది. చిరు ధాన్యాల పంటలు కూడా తక్కువగా సాగు చేసే అవకాశం ఉందని భావిస్తోంది. జొన్నలు 39 వేల ఎకరాలు, రాగులు 1200 ఎకరాల్లో సాగు అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. గడిచిన యాసంగి సీజన్లో మొత్తం 78 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, వరి 59 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 9లక్షలు, వేరుశనగ 2.2 లక్షలు, శనగ 1.7 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. వరిలో సన్న రకాల సాగు పెరిగే అవకాశం ఉన్నందున విత్తనాలను అధిక మొత్తంలో ఉంటోంది. ఈ సాగుకు తగినట్లుగా 16.70 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 48 వేల క్వింటాళ్ల వెక్కజొన్న, 95 లక్షల పత్తి ప్యాకెట్లు, 1.35 లక్షల క్వింటాళ్ల సోయాచిక్కుడు విత్తనాలు అవసరమవుతాయని అంచనా వేసింది. అంతేకాకుండా పత్తికి సంబంధించి కూడా డిమాండ్ ఉన్న రకాలను అవసరం కంటే అధిక మొత్తంలో తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకోనుంది. ఇందులో భాగంగా 1.4 కోట్ల ప్రత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉంచనుంది. ఈ పంటలతో పాటు, పశువులకు మేతకు ఉపయోగపడే రకాలు 1.94 లక్షల క్వింటాళ్ల వచ్చిరొట్ట విత్తనాల సరఫరాకు ప్రతిపాదనలు చేసింది. ఈ విధంగా అన్ని పంటల విత్తనాలను ముందస్తుగానే రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోనుంది. కాగా ఈ సీజన్ నుంచి ఫసల్ బీమా అమలుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. బీమా మొత్తం ప్రీమియంలో రైతు వాటా 2 శాతం, యాసంగి పంటకాలంలో 1.5 శాతం, వాణిజ్య ఉద్యానపంటలకు 5 శాతం ప్రీమియం ఉంటుందని, మిగిలిన ప్రీమియంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం 50:50 భరించే విధంగా విధివిధానాలు ఖరారు చేస్తున్నారు.దిగుబడి ఆధారిత బీమా పథకం కింద వరి, మొక్కజొన్న, కంది, మినుము, సోయాబీన్, వేరుశనగ, శనగ, నువ్వులు మొదలైన పంటలు ఉంటాయి. వాతావరణ ఆధారిత బీమా పథకం కింద పత్తి, మిరప, మామిడి, ఆయిల్పామ్, టమాట,బత్తాయి పంటలకు బీమా వర్తింపచేసే విధంగా ప్లాన్చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## సిటీ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్కు పట్టుబడ్డ అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: హైదరాబాద్లో మరో అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా పట్టుబడింది. ఇందులో ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్లు కాగా మరో ఇద్దరు లోకల్ పెడ్లర్లు. వీరి వద్ద నుంచి కోటి 40 లక్షల రూపాయల విలువచేసే 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజాయి, 44 ఎల్ఎస్డీ బ్లాట్స్, 250 గ్రాముల మాజిక్ మష్రూమ్స్ ను కొంత నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) విశ్వ ప్రసాద్ మంగళ వారం మీడియాకు వెల్లడించారు. మధ్యప్రదేశ్లోని జబల్పూర్కు చెందిన హర్షవర్ధన్ శ్రీవాస్తవ అలియాస్ హర్ష్ (30) ఓ అంతరాష్ట్ర డ్రగ్ స్మగ్లర్. ఆన్లైన్లో డ్రైట్ మార్కెట్ సహా పలు రకాల వెబ్సైట్లలో హైడ్రోపోనిక్ గంజాయి (మట్టి అవసరం లేకుండా కేవలం కొబ్బరిపీచు, నీరు, రసాయనాల సహాయంతో పూల కుండీల లో సాగు చేస్తారు) సహా పలు రకాల డ్రగ్స్ను తక్కువ ధరకు కొని దానిని ఎక్కువ ధరకు దేశ వ్యాప్తంగా తనకు నమ్మకంగా వుండే వారికి అమ్ముతుంటాడు. ఇత ని సన్నిహితుడు చెన్నైకి చెందిన శ్రీనివాస రాహుల్ (30) కూడా అంతరాష్ట్ర డ్రగ్ స్మగ్లర్. ఇతను కూడా వెబ్సైట్ల ద్వారా ఆన్లైన్ లో డ్రగ్స్ కొంటూ తనకు పరి చయం వుండే



వివరాలను వెల్లడిస్తున్న నగర అదనపు పోలీసు కమిషనర్ విశ్వ ప్రసాద్. చిత్రంలో టాస్క్ఫోర్స్ డిసిపి సుధీంద్ర ఉన్నారు

వారికి ఎక్కువ ధరకు అమ్ముతుంటాడు. ఇతనిపై చెన్నైలో ఇదివరకు ఒక కేసు వుంది. కాగా వీరి వద్ద నుంచి డ్రగ్స్ కొనేవారిలో సికింద్రాబాద్కు చెందిన అభిషేక్ (26), ధవళ్ (29)లు వున్నారు. వీరంతా డ్రగ్స్ దందా కోసం నల్లకుంటకు వస్తున్నారనే సమాచారంతో నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ వర్గాల సమాచారం సేకరించి మం గళవారం ఉదయం నిఘా వుంచింది. నలుగురు నల్లకుంట వద్దకు రాగానే నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అధికారులు ఒక్కసారిగా దాడిచేసి పట్టుకున్నారు. వీరి వద్ద 1.380 కిలోల హైడ్రో పోనిక్ గంజాయి, 44 ఎల్ఎస్డీ బ్లాట్స్, 250 గ్రాముల మాజిక్ మష్రూమ్స్, వరి వద్ద 640 రూపాయల నగదును జప్తు చేశారు. పట్టుబడ్డ నలుగురిని తదుపరి విచారణ నిమిత్తం నల్లకుంట పోలీసులకు అప్పగించారు. కాగా నగరంలో డ్రగ్స్ గురించి ఎవరి వద్ద ఎలాంటి సమాచారం వున్నా వెంటనే పోలీసులకు చెప్పాలని నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) విశ్వ ప్రసాద్ కోరారు. డ్రగ్స్ పై యువ తలో కఠినంగా వుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో టాస్క్ఫోర్స్ డిసిపి సుధీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లిలో విషాదం

తల్లాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించిన సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో నలుగురు కూన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన నతో



మిట్టపల్లిలో విషాదం నెలకొంది. రాత్రి 7.30కు సంఘటన జరి గిన గ్రామంలో మంగళవారం ఉదయం వరకు తెలియకపోవడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా 108 వస్తేనే గుమ్మిగూడే పరిస్థితి ఉండగా నలుగురు పిల్లలు, ముగ్గురు పెద్దలకు తీవ్ర గాయాలైతే వారి ఆర్తనా దాలు గ్రామంలోని మిట్టపల్లి వాసులకు కూడా తెలియకపోవడంతో పలు అను మానాలు వ్యక్తమవు తున్నాయి. సంఘటన జరిగినప్పుడు వినోద్కుమార్ భార్య కిరణ కొట్టుకు వెళ్లడంతో ఆమె ప్రాణాలతో బయట పడినట్లుంది. ఒక్కసారి గ్యాస్ లీక్ కావడంతో మిట్టపల్లి సంఘటన పలువురిని కలిచివేసింది. **కన్నీరు పెట్టుకున్న ప్రధానోపాధ్యాయుడు:** వినోద్కుమార్కు ఇద్దరు కవల పిల్లలుకాగా. ఇద్దరు మిట్టపల్లి ప్రాథమిక పాఠశాలలోనే 1వ తరగతి చదువు తున్నారు. వినోద్కుమార్ పేదరికంలో ఉండగా పిల్లలు అప్పు డప్పుడు పాఠశాలలకు దుమ్మ కొడుతుండగా హెచ్ఎం రాయల నరేసింహారావు తన వాహనంలో పిల్లలను ఎక్కించుకుని పాఠశాలకు తీసుకువచ్చే పరిస్థితి ఉండగా సోమవారం రాత్రి జరిగిన సంఘటనతో పిల్లలు అనుపత్రిలో చికిత్సపొందుతు న్నారు. ఈ ఘటనా జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు యనమదివెంకటేశ్వర్లుతో కలిసి వెళ్లి కన్నీటి పర్యంతమయ్యారు.

## భూదాన్ భూముల వ్యవహారంపై ఇడి సంచలన ప్రకటన

## భూదాన్ భూముల్లో అక్రమాలు

హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన భూదాన్ భూముల వ్యవహారంలో సోమవారం నాడు నగరంలోని పలుచోట్ల నిర్వహించి చిన సోదాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మంగళవారం నాడు ప్రకటన విడుదల చేసింది. భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయని, ఇందుకోసం కొందరు నకిలీ పత్రాలు సృష్టించారని, రెవెన్యూ రికార్డులను మార్చారని ఈడీ పేర్కొంది. నిషేధిత జాబితా నుంచి పేర్లను తొలగించి డి.. నోటీసు చేయడంతో పాటు కొన్ని ప్రైవేటు పార్టీలకు ఈ భూములను విక్రయించారని ఈడీ వెల్లడించింది. భూదాన్ భూముల గోల్మాల్ వ్యవహారంలో పోలీసులు నమో దు చేసిన కేసుల ఆధారంగా తాము విచారణ చేశామని, ఇదే సమయంలో మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో గల భూ దాన్ భూములు అన్యాక్రాంతం అయినట్టు గుర్తించామని ఈడీ తెలిపింది. ఖాదర్ ఉన్నీసా అనే మహిళ పూర్వీకుల ఆస్తిగా చెప్పి రెవెన్యూ రికార్డులను ఇష్టానుసారంగా, మోసపూరితంగా మార్చే శారని ఈడీ తెలిపింది. దీంతో పాటు కొందరు దళారులతో కలిసి ఇక్కడి భూమిని వివిధ సంస్థల కు విక్రయించారని, దళారులు, మధ్యవర్తులుగా వున్న వారి నుంచి ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు కూడా భూమిని కొన్నారని ఈడీ పేర్కొంది. ఇక్కడి భూమిపై నిషేధం వున్నా దీనిపై నోటీస్ చేసి, మరీ విక్రయాలు జరిపారని ఈడీ తెలిపింది. ఖాదరున్నీసా, మహమ్మద్ మునవర్ ఖాన్, మహ మ్మద్, లతీఫ్ షర్ఫాన్, మహమ్మద్ అక్తర్ షర్ఫాన్, మహమ్మద్ షకూర్లు ప్రభుత్వ భూమిని మోసపూరితంగా అమ్ముకలు చేయడంతో పాటు కొందరి నుంచి కొ నుగోలు చేశారని, దీనికి సంబం ధించిన అన్ని పత్రాలను జప్తు చేశామని ఈడీ పేర్కొంది. దాదాపు 23 లక్షల రూపాయల నగదు, 12 వేల దిర్హామ్స్ (యుఏఈ)తో పాటు మహమ్మద్ ఫా హౌస్ లో వున్న 45 కార్లను జప్తు చేశామని ఈడీ తెలిపింది. ఈ కేసుకు సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతోందని ఈడీ వెల్లడించింది.

## నేడు కంచి కామకోటి పీఠం 71వ ఆచార్యులుగా గణేష శర్మ అభిషేక వేడుక

### శుభాభినందనలు తెలిపిన సిఎం రేవంత్రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్29: కంచి కామకోటి పీఠం 71వ ఆచార్యులుగా దుద్దు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ శర్మ అభిషేక వేడుక శుభ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి వారికి శుభాభినందనలు తెలియజేశారు.గణేశ శర్మ ఋగ్వేద పండితులుగా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవికి,తెలంగాణ ప్రాంతానికి ఎనలేని ధార్మిక సేవ చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఋగ్వేదం లోనే కాకుండా యజుర్వేదం, సామవేదం, షడంగాలు, దశోపనిషత్తుల్లో ఆయన పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారి కృపతో అపారమైన జ్ఞానార్జన చేశారని గుర్తు చేశారు. సనాతన ధర్మ గురుపరంపరకు, భక్తి తత్వానికి, జ్ఞాన మార్గానికి బాటలు వేసే ఈ వేడుక తెలంగాణ ప్రజలందరికీ మధుర జ్ఞాపకం కాబోతోందని అన్నారు. మంగళకరమైన అక్షయ తృతీయ రోజున (30 ఏప్రిల్) జరగనున్న ఈ అభిషేక వేడుక సందర్భంగా శ్రీ కంచి కామకోటి పీఠానికి తెలంగాణ ప్రజల తరఫున ముఖ్యమంత్రి ప్రణామాలు తెలియజేశారు. ఈ గురుపరంపర దర్శనం, జ్ఞానాన్ని, శాంతిని మానవాళికి ఎల్లప్పుడూ అందించాలని ఒక సందేశంలో ఆకాంక్షించారు.

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

## ఆసుపత్రి నుంచి శ్రీతేజ్ డిశ్చార్జ్

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 29 ప్రభాత వార్త: గత ఏడాది డిసెంబరులో హైదరాబాద్ లోని సంధ్య థియేటర్లో పుష్ప2 సినిమా ప్రీమియర్ షో సం దర్భంగా జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్, దాదాపు ఐదు నెలల సుదీర్ఘ చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి మంగళ వారం డిశ్చార్జ్ అయ్యాడు. సికింద్రాబాద్లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత నిలకడగా



శ్రీతేజ్తో తల్లిదండ్రులు(ఫైల్)

ఉండటంతో, వైద్యులు అతడిని డిశ్చార్జ్ చేసి, తదుపరి సంరక్షణ కోసం రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించాలని సూచించారు. పుష్ప2 చిత్రం ప్రచార కార్యక్రమంలో జరిగిన ఈ దురదృష్టకర సంఘటనలో శ్రీతేజ్ తల్లి రేవతి మరణించిన విషయం తెలిసిందే.శ్రీతేజ్ మొత్తంగా 4 నెలల 25 రోజుల పాటు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.

## రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాత వార్త: భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని, గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను ఆలోచించి చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూవివాదాల కారణంగా రైతుల ఆవేదన, ఆక్రోశం తహసీల్దార్ల పై దాడి చేసే వరకు వెళ్లిందని అన్నారు. ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదలాయించుకున్నారని తెలిపారు. 30 సంవత్సరాల కింద ఉన్న భూముల వివాదాలను ఇప్పుడు వెలికితీస్తే ఆ భూమి వచ్చాయని, దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సహకార సంఘం చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి, డీసీఓ రామానుజాచార్య, డీఏవో భాగ్యలక్ష్మి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐ వలలో రైల్వే డిఓఎం

### సోలాపూర్,హైదరాబాద్,గుంతకల్లులలో సోదాలు

గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 29,ప్రభాతవార్త: అవినీతి ఆరోపణలపై దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్లో డిఓఎంగా పనిచేస్తున్న ఓ అధికారిని మంగళవారం సిబిఐ అరెస్టు చేసింది. వివరాల్లోకి వెళితే : దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, చీఫ్ కంట్రోలర్ల నియామకాల సంబంధించి భారీఎత్తున లంచం డిమాండ్ చేసినట్లు సిబిఐకి ఫిర్యాదులు వెళ్లడంతో సదరు అధికారిపై నిఘా ఉంచిన సిబిఐ బృందం మంగళవారం సదరు అధికారి నుండి రూ.40వేల నగదు, యుపిఐ రూపంలో మరో 1.25లక్ష లరూపాయలు కలిపి మొత్తం రూ.1.65లక్షలను సదరు అధికారి నలుగురు అభ్యర్థుల నుండి తన కుమారుడి బ్యాంకు ఖాతాలో బదలాయించినట్లు సిబిఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉండగా సదరు అధికారి కుమారుని బ్యాంకు ఖాతాలో రూ.31,62,500లు నగదు ట్రాన్సెక్షన్ జరిగినట్లు సిబిఐ గుర్తించింది. ఇందులో భాగంగా సోలాపూర్,హైదరాబాద్, గుంతకల్లులలో సోదాలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిబిఐ వివరించింది.

## అత్యాధునిక నైపుణ్య శిక్షణ కోసం రాష్ట్రంలో ఆస్ట్రేలియా యూనివర్సిటీ

### సచివాలయంలో ఆస్ట్రేలియా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్29: రాష్ట్రంలో ప్రపంచ స్థాయి నైపుణ్య శిక్షణ అందించే యూనివర్సిటీ ఏర్పాటుకు ఆస్ట్రేలియా వాణిజ్య ప్రతినిధులు ముందుకు రావడం పట్ల ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. తాము నెలకొల్పుతున్న యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయానికి తోడు మరో ఉన్నత స్థాయి టెక్నాలజీ క్యాంపస్ అందుబాటులోకి వస్తే యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడతాయని ఆయన అన్నారు.మంగళవారం సచివాలయంలో తనను కలిసిన ఆస్ట్రేలియా ప్రతినిధులతో శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. కృత్రిమ మేధ (ఏఐ)వేగంగా విస్తరిస్తున్నందున గ్లోబల్ సామర్థ్య కేంద్రాల్లో పనిచేస్తున్న 3 లక్షలకు పైగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్లతో పాటు, చదువుల పూర్తి చేసుకునే విద్యార్థులకు నూతన నైపుణ్యాల శిక్షణ అవసరం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్య పరిశ్రమ అవసరాలకు మధ్య నైపుణ్య లేమికి సంబంధించిన అగాధం ఉంది. దీన్ని పూడ్చగలిగే అత్యాధునిక శిక్షణ కేంద్రాలు పెద్ద ఎత్తున్న రావాల్సిన అవసరం ఉంది. తమ యూనివర్సిటీ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు సృష్టిస్తామని ఆస్ట్రేలియా ప్రతినిధులు చెప్పారు. పూర్తి వివరాలతో, స్పష్టమైన ప్రతిపాదనతో వస్తే ప్రభుత్వపరంగా ఏం చేయగలుగుతామో ఒక అభిప్రాయానికి రాగలుతాం. యూనివర్సిటీకి అనుబంధంగా ఇన్క్యుబేషన్ కేంద్రాలు, పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన వాతావరణం సృష్టించడం రాష్ట్ర ప్రగతికి తోడ్పడుతుంది. శాటిలైట్ల నిర్మాణం, డ్రోన్ టెక్నాలజీ 3డీ డిజైనింగ్, బయో సైన్సెస్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ తదితర రంగాల్లో శిక్షణ అందించడానికి కరికులమ్ సిద్ధం చేసామని అంటున్నారు. మేం ఇప్పటికే టిహబ్లో 3డీ ప్రింట్ ట్రైనింగ్ సేవలు అందిస్తున్నాం. అంకుర సంస్థల ఏర్పాటుకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాం.వాటిని సందర్శించి అదనంగా ఏం చేయగలుగుతారో వెల్లడించాలని శ్రీధర్ బాబు సూచించారు. మంత్రిని కలిసిన ఆస్ట్రేలియా ప్రతినిధి బృందంలో సిడ్నీ బోర్న్, నీలిమా చౌదరి, హైదర్ షటిల్ వర్, సురేష్ షభర్, యాంథోనీ స్మోమన్, కొల్లా నాగ లోకేశ్ తదితరులు ఉన్నారు.


## రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ చైర్మన్గా జస్టిస్ శివ శంకర్రావు

### సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన జయేశ్రంజన్, నరసింహారెడ్డి, జస్టిస్ షమీమ్ అక్తర్



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్29: తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ (కంప్లైంట్స్ అథారిటీ) చైర్మన్గా జస్టిస్ శివ శంకర్రావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సిఎం రేవంత్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జస్టిస్ షమీమ్ అక్తర్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా, సిఎంలో ఇండస్ట్రీ, ఇన్వెస్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,సీఈవో(స్పెడ్ కార్యక్రమం)గా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, సిఎంలో అదనపు సీఎస్గా నియమితులైన ఐఏ నరసింహారెడ్డి సిఎం రేవంత్రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిశారు. సిఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# వన్డేలో ఒక్క సెంచరీ చేయని హీరోలు


మిస్బా ఉల్ హక్


మైఖేల్ వాఘన్


దినేష్ కార్తీక్


ఇయాన్ బోథమ్

## కెరీర్‌లో కలగా 100 పరుగులు

## ఈ జాబితాలో దిగ్గజ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని ఏ క్రికెటర్ అయినా వన్డే ఇంటర్నేషనల్ కెరీర్‌లో సెంచరీ సాధించాలని కోరుకుంటారు. వరల్డ్ క్రికెట్‌లో సెంచరీలు సాధించడం కూడా ఒక అరుదైన విజయం. ముఖ్యంగా వన్డే ఫార్మాట్‌లో సెంచరీ చేయాలని ప్రతీ క్రికెటర్ కోరుకుంటుంటాడు. క్రికెట్‌లోని మూడు ఫార్మాట్‌లలోనూ తన సెంచరీతోపాటు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాలనేది ప్రతి బ్యాట్స్‌మన్ కల. ముఖ్యంగా వన్డే ఫార్మాట్ చాలా మంది క్రికెటర్లకు ఇష్టమైనదిగా మారుతుంది. కానీ, కొందరు దిగ్గజ క్రికెటర్లు వారి వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయకుండానే రిటైర్మెంట్ చేశారు. ఈ లిస్ట్‌లో ఓ టీమిండియా ప్లేయర్ కూడా ఉన్నాడు. ఇలా క్రికెట్ చరిత్రలో తమ మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయని నలుగురు దిగ్గజ క్రికెటర్లు ఉన్నారు. ఈ జాబితాలో ఉన్న క్రికెటర్ల దిగ్గజాలు కావడం విశేషం. పాకిస్తాన్ మాజీ కెప్టెన్ మిస్బాఉల్‌హక్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా సాధించలేదు. పాకిస్తాన్ తరపున 162 వన్డేలు ఆడిన మిస్బాఉల్‌హక్ 43.40 సగటుతో 5122 పరుగులు చేశాడు. మిస్బా ఉల్ హక్ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో 42 అర్ధ సెంచరీలు సాధించాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో సెంచరీ చేయకుండానే అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అలాగే ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాఘన్ 86 వన్డేలు ఆడాడు. అందులో అతను 27.15 సగటుతో 1982 పరుగులు చేశాడు. వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో మైఖేల్ వాఘన్ అత్యుత్తమ స్కోరు 90 పరుగులు. మైఖేల్ వాఘన్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా లేకుండానే రిటైర్మెంట్ చేశాడు.

ఇక భారత మాజీ వికెట్ కీపర్‌బ్యాట్స్‌మన్ దినేష్ కార్తీక్ 94 వన్డే మ్యాచ్‌లు ఆడి 30.21 సగటుతో 1752 పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో దినేష్ కార్తీక్ అత్యుత్తమ స్కోరు 79 పరుగులు. దినేష్ కార్తీక్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేదని తెలిస్తే అభిమానులు ఆశ్చర్యపోతారు. కాగా ఇంగ్లీష్ క్రికెటర్ ఇయాన్ బోథమ్ పేరు ప్రపంచంలోని గొప్ప ఆల్ రౌండర్లలో ఒకటిగా పేరుగాంచింది. ఇయాన్ బోథమ్ 116 వన్డే మ్యాచ్‌లు ఆడి 23.22 సగటుతో 2113 పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఇయాన్ బోథమ్ అత్యుత్తమ స్కోరు 79 పరుగులు. ఇయాన్ బోథమ్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు.



### దక్షిణాసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో..

# పసిడితో మెరిసిన భారత్

## ఖాతాలో 13 స్వర్ణాలు, 3 రజతాలు

**న్యూఢిల్లీ:** దక్షిణాసియా యూత్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం అద్భుతమైన పతకాల సేకరణలో 13 స్వర్ణాలు మరియు మూడు రజతాలను గెలుచుకుంది. ఈ సంవత్సరం యూత్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లకు అర్హత పోటీలో వివిధ విభాగాలలో భారత బృందం పోటీలో ఆధిపత్యం చెలాయించింది. ఖాట్మాండ్‌లో జరిగిన పోటీల్లో భారత జట్లు అండర్19 బాలికలు, అండర్15 బాలురు మరియు అండర్15 బాలికల విభాగాలలో మూడు స్వర్ణ పతకాలను సాధించాయి. అలాగే అండర్ 19, అండర్ 15 డబుల్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లతో సహా మొత్తం ఆరు స్వర్ణాలను క్లీన్ స్వీప్ చేశాయి. అదనంగా, అండర్ 19 బాలురు, బాలికల సింగిల్స్ ఈవెంట్‌లలో భారత్ నాలుగు స్వర్ణ ఎ సాధించింది. అయితే, ఆతిథ్య నేపాల్ అండర్19 బాలుర విభాగంలో నాల్గవ స్వర్ణాన్ని గెలుచుకుంది. ఐదు జట్లు పాల్గొన్న లీగ్ దశలో పాకిస్తాన్ చేతిలో ఒకే ఒక్క ఓటమి పాలైనప్పటికీ, నేపాల్ ఏడు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది, మూడు విజయాలు సాధించి, శ్రీలంక మరియు బంగ్లాదేశ్‌లను వెనక్కి నెట్టి వరుసగా రెండవ మరియు మూడవ స్థానాల్లో నిలిచింది. గత సంవత్సరం యూత్ ఏషియన్ యూత్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించిన భారతదేశం, పోటీలో తన జట్టును నిలబెట్టాల్సిన అవసరం లేదు. ఇక టీమ్ ఈవెంట్లలో, ప్రీత వర్తికర్, అనన్య చందే, హార్దీ పటేల్ మరియు దియాబ్రహ్మాచారి నేపాల్‌ను 31 తేడాతోఓడించి అండర్-19 బాలికల స్వర్ణాన్ని గెలుచు కున్నారు. అండర్15 బాలికల విభాగంలో ప్రతీ పాల్, ఆరుషి నంది, అద్వికా అరవాల్, తన్మయి సాహా శ్రీలంకను 30 తేడాతో ఓడించి విజయం సాధించారు. అండర్19 బాలుర సింగిల్స్ ఫైనల్‌లో, కుశాల్ చోప్డా తన సహచర భారత ఆటగాడు ఆర్ బాలమురుగన్‌ను 31 తేడాతో ఓడించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు, భారతీయులు మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. అండర్19 బాలికల సింగిల్స్‌లో అనన్యచందే 31 తేడాతో ప్రీత వర్తికర్‌ను ఓడించి స్వర్ణం సాధించింది, ప్రీత రజతాన్ని మిగిల్చింది.

### ఏషియన్ బాక్సింగ్ టోర్నీలో.. భారత్ ఖాతాలో

# దేవాంశ్ పసిడి పతకం

**న్యూఢిల్లీ:** జోర్డాన్ వేదికగా జరుగుతున్న ఏషియన్ జూనియర్ బాక్సింగ్ టోర్నీలో భారత బాక్సర్ల జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. భారతదేశం ఇప్పటివరకు 43 పతకాలు సాధించింది, అండర్ 15 మరియు అండర్ 17 విభాగాలలో 21 మంది బాక్సర్లు స్వర్ణం కోసం పోరాడనున్నారు. అండర్ 17లో ఆరుగురు మహిళలు, ఏడుగురు పురుషులు ఫైనల్స్‌కు దూసుకెళ్లి కనీసం రజత పతకం ఖాయం చేశారు. దీంతో అండర్ 15, 17 కేటగిరీల్లో భారత్‌కు ఇప్పటి వరకు 21 పతకాలు ఖరారయ్యాయి. మహిళల అండర్17 సెమీస్‌లో ఖుషి చాంద్, అహనశర్మ, జన్నత్, సిమ్రన్‌జీత్‌కౌర్, హర్సిక, అన్షిక ప్రత్యర్థులపై విజయాలతో తుదిపోరులో నిలిచారు. మరోవైపు పురుషుల విభాగంలో దేవాంశ్ వియత్నాం బాక్సర్‌పై గెలిచి పసిడి పోరుకు అర్హత సాధించాడు. జూనియర్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత్ తన బలమైన ప్రదర్శనను కొనసాగించింది, ఆరుగురు మహిళలు సహా మరో ఏడుగురు బాక్సర్లు ఇక్కడ జరిగే అండర్ 17 ఫైనల్స్‌కు తమ స్థానాన్ని పదిలపరచుకున్నారు. కాగా జోర్డాన్‌లో జరిగిన తొలి రౌండ్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన అక్మరల్ అమంతైవాపై నాకౌట్ విజయంతో ఫైనల్‌లోకి దూసుకెళ్లిన అహానా శర్మ (50 కిలోలు) నేతృత్వంలోని అండర్17 మహిళా బాక్సర్లు మొత్తం మీద ఆధిపత్య ప్రదర్శన ఇచ్చారు. ఖుషీ చంద్ (44-46 కిలోలు) ఉక్రెయిన్‌కు చెందిన ఒలెక్సాండ్రా చెరెవాటాను 32 తేడాతో ఓడించగా, జన్నత్ (54 కిలోలు) సిమ్రంజీత్ కౌర్ (60 కిలోలు), హర్సిక (63 కిలోలు), అన్షిక (80+ కిలోలు) కూడా కమాండింగ్ విజయాలు నమోదు చేసి ఫైనల్ బౌట్‌లకు చేరారు.

# థాయిలాండ్‌పై విజయం

## ఆసియా కప్‌కు భారత్ మహిళల బేస్‌బాల్ జట్టు అర్హత



**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌కు భారత్ మహిళల బేస్‌బాల్ టీమ్ అర్హత సాధించింది. బ్యాంకాక్‌లో జరిగిన క్వాలిఫయర్స్ సూపర్ రౌండ్ దశలో థాయిలాండ్‌ను 65 తేడాతో ఓడించి భారత మహిళల బేస్ బాల్ జట్టు ఆసియా కప్ 2025కి అర్హత సాధించినట్లు నిర్ధారించింది. ఆసియా నిర్వహించిన మహిళల ఆసియా బేస్ బాల్ కప్ అనేది ఆసియా బేస్ బాల్ ఛాంపియన్‌షిప్ కంటే తక్కువ స్థాయిలో జరిగే రెండవ స్థాయి పోటీగా గుర్తింపు పొందింది. ఇది రెండు జట్లు ఆసియా బేస్ బాల్ ఛాంపియన్‌షిప్‌లోకి నేరుగా ప్రవేశించగల క్వాలిఫైయర్‌గా కూడా పనిచేస్తుండటంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది. ఆసియా బేస్ బాల్ కప్ 2025 క్వాలిఫయర్స్‌లో వెస్ట్రన్ డివిజన్‌లో భాగంగా, భారతదేశం ప్రారంభ రౌండ్‌లోని గ్రూప్ ఏలో పాకిస్తాన్, శ్రీలంక మరియు ఇరాన్‌లతో జతకట్టింది. భారత మహిళల బేస్ బాల్ జట్టు పాకిస్తాన్‌పై 21 తేడాతో విజయం సాధించడంతో సహా తన మూడు పూల్ మ్యాచ్‌లను గెలుచుకుని సూపర్ రౌండ్‌కు చేరుకుంది. ప్రారంభ రౌండ్‌లోని రెండు పూల్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సూపర్ రౌండ్‌కు చేరుకున్నాయి. ఇండోనేషియా మొదటి స్థానంలో నిలిచింది మరియు ఆసియా కప్‌లో భారతదేశంతో చేరనుంది. ఈరోజు బంగారు పతకం కోసం జరిగే మ్యాచ్‌లో భారతదేశం ఇండోనేషియాతో తలపడనుంది, కాంస్య పతకం కోసం థాయిలాండ్ పాకిస్తాన్‌తో తలపడనుంది. ఆసియా బేస్ బాల్ కప్‌లో భారత్ వరుసగా నాలుగోసారి పాల్గొంటుంది, 2017 ఎడిషన్ టోర్నమెంట్‌లో ఐదవ స్థానంలో నిలిచి వారి అత్యుత్తమ ప్రదర్శన ఇది.

### మహిళల ముక్కోణపు వన్డేలో..

# టీమిండియా విక్టరీ

## 15 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

**న్యూఢిల్లీ:** శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్-2025లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ ట్రై సిరీస్‌లో భాగంగా మంగళవారం భారత్ దక్షిణాఫ్రికాతో తలపడింది. ఈ పోరులో 15 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 277 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా అమ్మాయిలు 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఓదశలో సునాయాసంగా గెలిచే కన్పించిన దక్షిణాఫ్రికాను భారత్ స్పిన్నర్ స్నేహా రాణా దెబ్బతీసింది. 48వ ఓవర్‌లో 3 కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్ స్వరూపాన్నే స్నేహ మార్చేసింది. ఓవరాల్‌గా తన 10 ఓవర్ల కోటాలో 43 పరుగులిచ్చి 5 వికెట్లు సాధించింది. దక్షిణాఫ్రికా 11 పరుగుల వ్యవధిలో 5 వికెట్లు కోల్పోయింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో టాజ్మిన్ బ్రిట్స్ 109 పరుగులతో వీరోచిత శతకం చేసి చెలరేగింది. ఆమెతో లారా వోల్వార్ట్ 43 పరుగులు, అన్నేరీ డెర్క్సెన్ 30 పరుగులతో రాణించినప్పటికీ వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో ప్రొటీస్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా భారీ స్కోర్ నమోదు చేసింది. భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రతిక రావల్ 78 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించింది. ఇక కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 41 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 41 పరుగులు, స్మృతి మంధన 36 పరుగులు, హర్లీన్ డియోల్ 29 పరుగులు, రిచా ఘోష్ 24 పరుగులతో ఓ మోస్తరు స్కోర్లు చేసి రాణించడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో దీప్తి శర్మ 9 పరుగులకే సింగిల్ డిజిట్ స్కోర్‌కు ఔట్ కాగా, కశ్వీ గౌతమ్ 5 పరుగులతో అజేయంగా నిలిచింది.



# పసిడి నిల్వల్లో యుఎస్ టాప్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** ముఖ్యంగా అమెరికా, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, చైనా వంటి దేశాలు భారీగా బంగారం నిల్వలను సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మన దేశంలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) కూడా ఇదే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. వీలైనంత ఎక్కువ బంగారం కొనుగోలు చేసేందుకు పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో మన దేశంలో అసలు బంగారం నిల్వలు ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎంత బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటోంది? అందుకు గల ప్రధాన కారణాలు ఏమిటి? తెలుసుకుందాం.. ప్రపంచ దేశాలన్నీ వీలైనంత ఎక్కువ బంగారం నిల్వలు ఉండేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ప్రస్తుతం మన దేశంలో 879 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఈ జాబితాలో అమెరికా నంబర్ వన్ స్థానం లో ఉంది. దాని వద్ద 8,133.46 టన్నులు ఉంది. ఆ తర్వాత స్థానంలో జర్మనీ 3,351.53 టన్నులు, ఇటలీ వద్ద 2,452.84 టన్నులు, ఫ్రాన్స్ 2,436.94 టన్నులు, చైనా 2,264.32 టన్నులు, స్విట్జర్లాండ్ 1,039.94 టన్నులు ఉన్నాయి. ఈ జాబితాలో భారత్ స్థానం ఏడు కాగా.. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జపాన్ 845.97 టన్నులతో ఎనిమిదో స్థానంలో ఉంది. మన ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం కిలోలలో చూస్తే 8,79,000గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ ధరల ప్రకారం దీని విలువ వేల కోట్ల డాలర్లు ఉంటుంది. మన కరెన్సీలో చూస్తే గ్రాముకు రూ.10వేల చొప్పున లెక్కిస్తే సుమారు రూ. 8.79 లక్షల కోట్లు అవుతుంది. మన దేశ విదేశీ మారక నిల్వలో బంగారం వాటా 11.7శాతంగా ఉంది. ప్రపంచ మార్కెట్ పై ద్రవ్యోల్బణ భయాలు, వాణిజ్య యుద్ధాల ఆందోళనలు, ఆర్థిక మాంద్యం ముప్పు వంటి ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అంతేకాక అత్యంత విశ్వసనీయ రిజర్వ్ కరెన్సీగా ఉన్న అమెరికన్ డాలర్ తన ప్రాధాన్యతను కోల్పోతోంది.



ఈ క్రమంలో బంగారం అనేది ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా పరిగణిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం సమయంలో ఇది విలువను కాపాడుతుంది. అందుకే అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై దృష్టి పెట్టాయి. ఆర్బీఐ కూడా ఈ విషయంలో చురుకుగానే వ్యవహరిస్తోంది. 2024లో 72.6 టన్నులు, 2025 జనవరి, ఫిబ్రవరి నెలల్లో మరో 2.8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది.

# ఆటో విడిభాగాలకు టారిఫ్‌ల సెగ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** టారిఫ్‌ల వల్ల ఎగుమతులు మందగించే అవకాశం ఉన్ననేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం ఆటోవిడిభాగాల తయారీ సంస్థల ఆదాయాలు సుమారు రూ.4,500 కోట్ల మేర క్షీణించవచ్చని ఇక్రా వెల్లడించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.3 లక్షల కోట్లుగా పరిశ్రమ ఆదాయం నమోదైందని, ఒకవేళ టారిఫ్‌ల వివాదం వల్ల అమెరికాకు ఎగుమతులు మధ్యస్త-గరిష్ట సింగిల్ డిజిట్ స్థాయిలో క్షీణించిన పక్షంలో 2025-25లో ఆదాయ వృద్ధి 6-8శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంది. గతంలో ఇది 8-10 శాతంగా ఉండొచ్చని ఇక్రా అంచనా వేసింది. భారీ టారిఫ్‌ల వల్ల సరఫరా వ్యవస్థపై అదనంగా రూ.9వేల కోట్ల భారం పడుతుందని, దీన్ని అమెరికా విని యోగదారులు, అక్కడి దిగుమతి దారులు, భారతీయ ఎగుమతిదారులు భరించాల్సి వస్తుందని వివరించింది. సరఫరాదారు ప్రాధాన్యత, పోటీ, సాంకేతిక ప్రాధాన్యత అంశాలను బట్టి వారు ఎంత మేర భారాన్ని బదలాయించగలరనేది ఆధారపడి ఉంటుందని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షంషేర్ దివాన్ తెలిపారు. ఒకవేళ అదనపు టారిఫ్ వ్యయాల్లో 30-50 శాతానికి భారతీయ ఆటో విడిభాగాల ఎగుమతిదారులు భరించే పక్షంలో సుమారు రూ.2,700 -4,500 కోట్ల భారం మోయాల్సి వస్తుందని వివరించారు. ఇది పరిశ్రమ నిర్వహణ లాభాల్లో 3-5శాతమని, ఆటో విడిభాగాల ఎగుమతిదార్ల నిర్వహణ లాభాల్లో 10-15 శాతం అని పేర్కొన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ మొత్తం ఆదాయాల్లో అమెరికా వాటా సుమారు 8శాతంగా నమోదైంది. 2020-24 మధ్య ఆలంలో అమెరికాకు ఆటో విడిభాగాల ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 15శాతం స్థాయిలో పెరిగాయి. ఇంజిన్లు, ఎలక్ట్రికల్ కాంపోనెంట్లు లాంటి కీలకమైన ఆటోమొబైల్ విడిభాగాలపై మే 3 నుంచి అమ ల్లోకి వచ్చేలా అమెరికా 25శాతం టారిఫ్‌లు ప్రకటించిన విషయం విదితమే. భారత్ ఎగుమతి చేసే విడిభాగాల్లో దాదాపు 65శాతం కాంపొనెంట్లు 25శాతం టారిఫ్‌ల కేటగిరీలోకి వస్తాయి.



# రికార్డు స్థాయిలో పెరిగిన జాబ్ అప్లికేషన్లు

**ముంబై, ఏప్రిల్ 29:** ఈ యేడాది తొలి త్రైమాసి కంలో రికార్డు స్థాయిలో జాబ్ అప్లికేషన్లు వచ్చాయని ప్రముఖ ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ తన నివేదికలో తెలిపింది. వాటిలో అత్యధికం మహిళల నుంచి రావడం విశేషం. అంతేకాకుండా అనువైన పని, అవకాశాల ఆధారంగా టైర్2, టైర్3 నగరాల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు ఇండియా ఎట్‌వర్క్-క్యూ1 2025 పేరుతో విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. దీని ప్రకారం ఈ యేడాది జనవరి-మార్చి రికార్డు స్థాయిలో 1.81 కోట్ల జాబ్ అప్లికేషన్లు వచ్చాయి. ఇది గతేడాది కంటే 30శాతం అధికం. దేశంలో పెరుగుతున్న ఆర్థిక వృద్ధి, వివిధ రంగాల్లో డిజిటల్ హైరింగ్ బూమ్‌ను ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయి. మొత్తం దరఖాస్తుల్లో అత్యధికంగా 62 లక్షలు మహిళలమే. గతేడాది కంటే 23 శాతం ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాల కోసం దరఖాసునత చేసుకున్నారు. జమ్షెడ్‌పూర్, ఇండోర్ లాంటి టైర్2, టైర్3 పట్టణాల నుంచి ఎక్కువ అప్లికేషన్లు వచ్చాయి. బిపిఒ, ఫైనాన్స్, హెచ్‌ఆర్ వంటి రంగాల్లో ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కనిపిస్తున్నాయి. మహిళల తర్వాత అత్యధికంగా 66 లక్షల అప్లికేషన్లు ఫ్రెషర్ల నుంచి వచ్చాయని, గతేడాది కంటే 46శాతం పెరిగాయని నివేదిక వివరించింది. ఎల్ఐసి, పేటిఎం, ఢిలివరి, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన కంపెనీలు లక్షకుపైగా ఓపెనింగ్స్ ప్రకటించడం, మెట్రోలను దాటి చిన్న పట్టణాల్లోనూ రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించడం వంటి అంశాలు నియామకాలు పెరిగేందుకు దోహదపడ్డాయని కూడా తెలిపింది.




## వాణిజ్యం


# స్వల్ప లాభాలకే సూచీలు పరిమితం

**ముంబై, ఏప్రిల్ 29:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా స్వల్ప శ్రేణిలోనే కదలాడాయి. ఎంపిక చేసిన షేర్లలో మినహా పెద్దగా మార్కెట్‌లో కొనుగోళ్ల కళ కనిపించలేదు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు షేర్లలో అమ్మకాలు నమోదు కాగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఆసియా మార్కెట్లూ మిశ్రమంగానే కదలాడాయి. సెన్సెక్స్ ఉదయం 80,396.92 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,218.37) ఓ మోస్తరు లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,122.02 80,661.31 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 70.01 పాయింట్ల లాభంతో 80,288.38 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 7.45 పాయింట్లు లాభపడి 24,335.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.25గా ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ (2.20) షేరు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసింది. దీంతో పాటు టెక్ మహీంద్రా, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల స్థాయి వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు ధర 3,322 డాలర్ల వద్ద ట్రేడయింది.



# ఇన్ఫోసిస్‌లో ట్రైనీల తొలగింపు!

**ముంబై, ఏప్రిల్ 29:** ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో ట్రైనీలతొలగింపుల పర్వం కొనసాగుతోంది. తుది ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్‌లో విఫలమైన కారణంగా మరో 195 మందిని ఆ సంస్థ పక్కన పెట్టింది. ఈ ఏడాది ట్రైనీలను తొలగింపు చేపట్టడం వరుసగా ఇది నాలుగోసారి. పరీక్షలో ఫెయిల్ అయిన ట్రైనీలకు ఇమెయిల్ ద్వారా ఇన్ఫోసిస్ సమాచారం ఇచ్చినట్లు కథనాలు పేర్కొంటున్నాయి. తొలగించిన ట్రైనీలకు ఇన్ఫోసిస్ ఉచితంగా శిక్షణఅందిస్తోంది. ఎన్ఐఐటీ, అప్‌గ్రాడ్ ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు 800 మందిని ట్రైనీలను ఇన్ఫోసిస్ తొలగిం చింది. అందులో 250 మంది ఈ సదుపా యాన్ని వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. మరో 150 మంది ఇన్ఫోసిస్ అందిస్తున్న ఔట్ ప్లేస్‌మెంట్ సేవల కోసం రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిసింది. ఇన్ఫోసిస్ తొలుత ఫిబ్రవరి నెలలో 300 మంది ట్రైనీలను తొలగించింది. మార్చిలో 30 35 మందిని, ఏప్రిల్‌లో 240 మందిని తొలగించింది. తాజాగా ఇది నాలుగోసారి. తొలగించిన ట్రైనీలకు ఒక నెల ఎక్స్‌గ్రేషియాతో పాటు రిలీవింగ్ లెటర్‌ను కూడా ఇస్తోంది. ప్రస్తుతం తొలగించిన ట్రైనీలు 2022లో ఇన్ఫోసిస్ నియమించుకుంది. వీరిని 2024 అక్టోబర్‌లో ఆన్‌బోర్డ్ చేసుకున్నట్లు పేర్కొంది.




# బజాజ్ చేతక్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్

**ముంబై, ఏప్రిల్ 29:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో తన చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ల శ్రేణిని మరింత విస్తరించింది. 35 సిరీస్‌లో 3503 పేరిట కొత్త చేతక్‌ను తాజాగా లాంచ్ చేసింది. దీని ధరను రూ.1.10 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించింది. చేతక్ 35 సిరీస్‌లో అందుబాటు ధరలో తీసుకొచ్చిన మోడల్ ఇదే కావడం గమనార్హం.బజాజ్ సంస్థ చేతక్ 35 సిరీస్‌లో కొన్ని నెలల క్రితం 3501 (టాప్ మోడల్) ధరను రూ.1.30 లక్షలుగా నిర్ణయించింది. చేతక్ 3502 మోడల్ ధరను రూ.1.22 లక్షలుగా పేర్కొంది. అప్పట్లో 3501ను కూడా తీసుకొస్తామని ప్రకటించింది. తాజాగా అందుబాటు ధరలో దీన్ని తీసుకొచ్చింది. ఇది టీవీఎస్ ఐక్యూబ్ 3.4, ఓలా ఎస్1ఎక్స్, ఏథర్ రిజ్తా ఎస్ వంటి మోడళ్లకు పోటీగా నిలనుంది. ఫోన్2 ప్రో వచ్చేసింది.. ఈసారి బాక్స్‌లో ఏదీ మిస్ చేయలేదు! 35 సిరీస్‌లో ఉన్న ఇతర మోడళ్లలానే చేతక్ 3503లోనూ అదే డిజైన్‌ను కొనసాగించారు. ఇందులో 3.5కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంది. సింగిల్ ఛార్జ్‌తో 151 కిలో మీటర్లు ప్రయాణించొచ్చు. 35 లీటర్ సీట్ స్టోరేజీ కెపాసిటీఇచ్చారు. దీని టాప్‌స్పీడ్ గంటకు 63 కిలోమీటర్లు. హిల్‌హోల్డ్ అసిస్ట్, కలర్ ఎల్‌సీడీ క్లస్టర్, బ్లూటూత్ కనెక్టివిటీ, మ్యూజిక్ కంట్రోల్, కాల్ మేనేజ్‌మెంట్, రైడ్ మోడ్స్ (ఎకో, స్పోర్ట్స్), ఎల్ఈడీ హెడ్‌లైట్స్ వంటివి ఉన్నాయి. మెటల్ బాడీతో వస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps